Vol. I
No. 3

22nd March, 1962.
(Thursday).
1st Chaitra, 1884 S. E.

ANDHRA PRADESH

LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

PART II — Proceedings other than Questions and Answers.

CONTENTS

	Pages.
Condolence Motion *re* : Demise of Sri R. Narasimha Reddy-Aodpted.	47
Announcement *re* : Address by the Governor.	49
Motion on Address by the Governor.	50
Announcement *re* : Panel of Chairmen.	65
Motion on Address by the Governor.	65
Calling attention to matters of urgent public importance : *re* : Water-supply to second crop under K. C. Canal.	85
Presentation of the Budget for 1962-63 (Vote on Account)	86
Calling attention to matters of urgent public importance : *re* : Water - supply to second crop under K. C. Canal.	94
Motion on Address by the Governor.	94
Business of the House.	125
Appendix	126

Note:— * at the commencement of the speech denotes confirmation not received in time from the Member.

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH
AT GOVERNMENT TELUGU PRESS, AMEERPET, HYDERABAD-16.

THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

PART II — Proceedings other than Questions and Answers.

OFFICIAL REPORT.

Third Day of the Fi'st Session of the Andhra Pradesh Legislative Assembly.

Thursday, the 22nd March, 1962.

The House met at Half Past Eight of the Clock.

(MR. CHAIRMAN IN THE CHAIR)

(No Questions—Part I not published)

CONDOLENCE MOTION

Re: demise of Sri R. Narasimha Reddy

Mr. Speaker : Before we take up the regular business of today, I would request the hon. Chief Minister to move the condolence motion on the demise of late Sri R. Narasimha Reddy who was a member of the previous Assembly.

The Chief Minister (*Sri N. Sanjiva Reddy*) : Mr. Speaker, Sir, I beg to move :

"That this House places on record its deep sense of sorow at the demise of Sri R. Narasimha Reddy, former member of the Andhra Pradesh Legislative Assembly, and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

Mr. Speaker: Motion moved.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి:—అధ్యక్షా, యువకుడు, ఉత్సాహవంతుడు జిల్లా పరిషత్ కార్యక్రమాలలో అసెంబ్లీ కార్యక్రమాలలో చక్కగా పాల్గొని ప్రజల అభిమానాన్ని పొందిన శ్రీ నరసింహారెడ్డి తలవని తలంపుగా ఒక ప్రమాదానికి గురై, ప్రాణాలు కోల్పోవటం చాలా విషాదకరమైన విషయము. వారి మరణానికి యీ శాసనసభా సభ్యులలోగాని, మెదక్ జిల్లా ప్రజలలోగాని

విచారించనివారు ఉండరు. వారు చిన్న కుటుంబంనుండివచ్చి, ఎంతో కాలంగా కాంగ్రెస్ సేవచేస్తూ, ప్రజల అభిమానంపై ఆధారపడి, ప్రజల అభిమానంపొంది, జిల్లాలో ఉన్నత స్థానాలు అందుకోవటమేగాక, గత శాసనసభకు-గత ఐదేళ్లలో-ఒక పర్యాయముకాదు, రెండు పర్యాయాలు పెద్ద మెజారిటీతో ఎన్నుకోబడి వచ్చారు. మొదటి పర్యాయము వారు పెద్ద మెజారిటీతో ఎన్నుకోబడినపుడు ఏదో టెక్నికల్ కారణాలవల్ల వారి ఎన్నిక రద్దుచేయబడింది. రెండవతూరి-బై ఎలక్షన్స్‌లో మొదటి పర్యాయముకంటె కూడ హెచ్చు మెజారిటీ సంపాదించి నెగ్గినారు. ఈ పర్యాయముకూడ వారి గుణగణాలను, సేవను గుర్తించి కాంగ్రెస్ అభ్యర్థిగా నిర్ణయించటం జరిగింది. కాని దురదృష్టవశాత్తు జీపు ప్రమాదానికి గురై, తక్షణమే ప్రాణాలు కోల్పోవటం జరిగింది. వారు పోవటం వారి కుటుంబానికే కాదు నష్టం. వారి మరణం వారి జిల్లాకే కాక, మొత్తం ఆంధ్రప్రదేశ్‌కే నష్టం కలిగించిందని నేను భావిస్తున్నాను. వారి అడుగుజాడల్లో మిగిలిన ఆ జిల్లా కాంగ్రెస్ కార్యకర్తలు, శాసనసభ్యులు ప్రజాసేవచేసి ప్రజామన్ననలను పొందుతారని ఆశిస్తున్నాను. వారి స్థానంలో వారి భార్యను ఎన్నుకొని అక్కడి ప్రజలు నరసింహారెడ్డిగారిపై తమకు ఉన్న భక్తి విశ్వాసాలను కనపర్చటం కొంత సంతోషించతగ్గ విషయము. ఆమెగారు బయటకు పోకపోయినప్పటికీ, ప్రజలను ఓట్లు అడగకపోయినప్పటికీ, ప్రజలు ఆమెను ఎన్నుకొన్నారంటే—నరసింహారెడ్డిగారియొక్క మంచితనంవల్లనే—వారిని ఎన్నుకొన్నారని చెప్పవలసి ఉన్నది. అలాంటి యువకుడు, ఉత్సాహవంతుడు చనిపోయినందుకు మా విచారాన్ని తెలియపరుస్తూ వారి కుటుంబానికి యీ సందేశాన్ని అందజేయ వలసిందిగా ప్రార్థిస్తున్నాను.

*శ్రీ పి. సుందరయ్య (గన్నవరం):—అధ్యక్షా, శ్రీ నరసింహారెడ్డిగారి ఆకస్మిక మరణానికి మా పార్టీ తరఫున విచారాన్ని తెలియజేస్తున్నాను. ఆ మెదక్ జిల్లాలోనే మా కార్యకర్త కేవల్‌కృష్ణ ఒక సంవత్సరంనాడు ఇదేరకంగా లారీ ప్రమాదంలో చనిపోయినపుడు, వారు అక్కడ కాంగ్రెస్ నాయకులుగా ఉన్నప్పటికీ ఎంతో సానుభూతితో వచ్చి, తమ విచారాన్ని ప్రకటించి, ఒక ముఖ్యమైన కార్యకర్త చనిపోయినందుకు తమ సంతాపాన్ని తెలియజేస్తూ, అతని స్మారకచిహ్నానికి ఏదో కొంత ప్రయత్నం చేశారు. ఒక సంవత్సరం తర్వాత, వారే ఒక జీపు ప్రమాదంలో మరణించటం సంతాపకరమైన విషయము. ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు, వారు చేసిన మంచితనాన్ని ప్రజలు గుర్తించి వారి భార్యను ఎన్నుకొని పంపించారు. మెదక్ ప్రజల ప్రత్యేకత దాంట్లోనే ఉంది. కేవల్‌కృష్ణ చేసిన త్యాగానికి ఆయన భార్యను కూడా అత్యధిక సంఖ్యలో ఎన్నుకొని పంపించటం జరిగింది. అదేరీతి కాంగ్రెస్ నాయకులుగా, జిల్లా పరిషత్ అధ్యక్షులుగా ఉండి ప్రజలకు చేసిన సేవను దృష్టిలో పెట్టుకొని, అక్కడి ప్రజలు – నరసింహారెడ్డిగారు చనిపోయినప్పటికీ – వారి భార్యను ఎన్నుకొని పంపించారు. ఆవిధంగా అక్కడి ప్రజలు మనకు ఆనందాన్ని, సంతోషాన్ని కలుగజేశారు. వారి భార్యకూడా భర్తవలెనే తప్పకుండా యీ శాసనసభా వేదికను ప్రజలకు సహాయం చేయడానికి వినియోగించుకుని ప్రజాసేవా చేస్తారని

ఆశిస్తున్నాను. వారి ఆకస్మిక మరణమునకు మరొక్కసారి మా సానుభూతిని తెలియజేస్తూ సభానాయకులు ప్రవేశపెట్టిన తీర్మానమును బలపరుస్తున్నాము.

*శ్రీ వి. రాజగోపాల్ నాయుడు (తవునంపల్లి):—అధ్యక్షా, శ్రీ నరసింహారెడ్డిగారి ఆకస్మిక మరణము చాలా విచారకరమైన విషయము. వారిని మొట్టమొదట నేను మెదక్‌లో కలుసుకున్నాను. ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా వారు చాలా ఉత్సాహవంతులైన యువకులు. శ్రీ సుందరయ్యగారు చెప్పినట్లుగా వారు పార్టీలతో నిమిత్తం లేకుండా అందరితో కలసిమెలసి ప్రజాసేవచేస్తూ వుండేవారు. వారు ప్రజల ఆదరణను పొందినవారు. అలాంటివారు ప్రతినిధులుగా వుండి ఆ ప్రాంతీయ ప్రజలకేగాక, మొత్తం రాష్ట్రమునకే చాలా మేలు జరుగుతుంది. వారి ఆకస్మిక మరణము మెదక్ జిల్లాకు తీరని లోటు. సభానాయకులు చెప్పినట్లుగా ఆ లోటును తీర్చడానికి వారి సతీమణి ఆ నియోజక వర్గపు ప్రతినిధిగా రావడము సంతోషించదగిన విషయము. వారు కూడా హెచ్చుగా ప్రజాసేవ చేస్తారని ఆశిస్తున్నాను. వారి కుటుంబమునకు నేను సానుభూతి తెలియజేస్తున్నాను. వారి ఆత్మకు శాంతికలుగుగాకయని దేవుణ్ణి ప్రార్థిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:—శ్రీ నరసింహారెడ్డి గారితో నాకు ఎక్కువ పరిచయం లేదు. కాని, వారి జీవిత చరిత్ర చూస్తే వారు వివిధహోదాలలో, శాసన సభలోనైతేనేమి, జిల్లా పరిషత్తు చైర్మన్‌గా నైతేనేమి, కాంగ్రెసు పార్టీలో నైతేనేమి ఎంతో ప్రజాసేవ చేస్తూ వచ్చినట్లు తెలుస్తుంది. ఎన్నికల ప్రచారములోవారు జీపులో ప్రయాణిస్తూ వారు ఆకస్మికముగా మరణించడము చాలా విచారకరమైన విషయము. వారు జీవించి వుంటే బహుశా వారి భవిష్యత్తు చాలా ఉజ్వలముగా వుండేదేమో. ఇది మెదక్ జిల్లా ప్రజలకేగాక ఆంధ్రప్రదేశానికే నష్టం కలిగించిన విషయమని నేను భావిస్తున్నాను. సభా నాయకులు, ప్రతిపక్ష నాయకులు వెలిబుచ్చిన అభిప్రాయములతో నేను ఏకీభవిస్తూ వారి ఆత్మశాంతికిగాను సభను ఒక నిమిషము సేపులేచి నిలబడవలసినదిగా కోరుతున్నాను.

Mr. Speaker : The question is:

"That this House places on record its deep sense of sorrow at the demise of Sri R. Narasimha Reddy, former member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family"

The motion was a dopted *nem con*, all members standing.

ANNOUNCEMENT
Re: *Address by the Governor.*

Mr. Speaker:—I have to acquaint the House that on the afternoon of 20th March, 1962, the Governor was pleased to make a speech to the hon. members of this House of which I had for greater accuracy obtained a copy and placed it on the Table of the House. The amendments to the Motion of Thanks to the Governor's Address will be

received by the Secretary upto 5 p.m. on 22-3-1962. The amendments given notice of will be taken up on the 24th March, 1962.

MOTION ON ADDRESS BY THE GOVERNOR.

Mr. Speaker:—Hon. Sri Bhattam Sriramamurthy has given notice of moving a Motion of Thanks to Governor's Address. I call upon hon. Sri Bhattam Sriramamurthy to move the Motion.

**Sri B. Sriramamurthy* (*Vijianagaram*):—I beg to move :

"That an Address be presented to the Governor as follows:—

'That the Members of the Andhra Pradesh Legislative Assembly assembled in this Session are deeply grateful to the Governor for the Address which he has been pleased to deliver to both the Houses of the Legislature assembled together on the 20th March, 1962".

Mr Speaker:—Motion moved.

శ్రీ బి. శ్రీరామమూర్తి:—అధ్యక్షా, గవర్నరుగారు తమ ప్రసంగములో ప్రప్రథమముగా ఎన్నికై వచ్చిన శాసనసభ్యులను ఆహ్వానించారు. ఇది ఎన్నికల అనంతరం ఏర్పడిన ప్రథమ శాసనసభా సమావేశం. దీనిలో అనేకమంది నూతన సభ్యులు వున్నారు. వివిధ పక్షాలలో ఉత్సాహవంతులు, సమర్థులు అయిన యువకులనేకమంది వున్నారు. ఎన్నికల తరువాత వారు మొట్టమొదటి సారిగా యీనాడు శాసనసభా ప్రాంగణములో ప్రవేశించినారు. వారికి కాంగ్రెసుపార్టీ తరఫున అభినందనలు అందజేస్తున్నాను. వారు ఏ పార్టీకి, ఏ పక్షానికి చెందినప్పటికి ప్రజాభిష్టానికి అనుగుణ్యముగా వారిక్కడికి ఎన్నుకొనబడి ప్రతినిధులుగా వచ్చినారు. ఇది చాలా సంతోషించదగిన విషయము. ఈ మధ్యనె మనం ఎన్నికల కార్యక్రమమును సమాప్తము చేసుకున్నాము. ఇది చాలా బ్రహ్మాండమైన కార్యక్రమము; బృహత్తరమైన కార్యక్రమము. విశాలమైన ప్రాతిపదికపై నిర్వహింపబడే ప్రజా కార్యక్రమము. ఈ కార్యక్రమము సమాప్తమైనది. ఎన్నికల ఫలితాలను ఆయా పార్టీలు తమ దృక్పథముతో పరిశీలించడము, విమర్శించడము జరుగుతుంది. ఏదిఏమైనప్పటికి, ఇందులో నిర్వివాదమైన అంశాలు కొన్ని వున్నాయి. వాటిని పరిశీలించడం అవసరం. లక్షలాది ప్రజానీకం ఎంతో ఉత్సాహముతో ఎన్నికలలో పాల్గొన్నారు. ఎంతో రాజకీయ చైతన్యమును ప్రదర్శించినారు. తమ అభిప్రాయమును ప్రకటించినారు. సర్వస్వాతంత్ర్యముతో, తమ అభిప్రాయానుగుణ్యంగా తమ అభ్యర్థులను గెలిపించుకున్నారు. ఇంతేకాదు. దీనిలో ఇంకొక విషయము కూడా వున్నది. ఎన్నికలు ఎంతో ప్రశాంతమైన వాతావరణములో, కడు సమర్థనీయముగా నిర్వహింపబడినవి. చాల తక్కువకాలములో, ఎక్కువ సమర్థతతో నిష్పాక్షికముగా ప్రభుత్వోద్యోగులు యీ ఎన్నికల కార్యక్రమమును నిర్వహించినారు. అందుకు యావన్మంది ప్రజలు, శాసనసభ్యులు, ప్రభుత్వముకూడ వారిని ఎంతోఅభినందించవలసి వుంది. ప్రజాస్వామ్యమును బలపరస్తూ యథేచ్ఛగా తమ అభిప్రాయమును ప్రకటించిన ప్రజలను కూడా యీ సమయములో అభినందించ వలసియున్నది. ఈ సందర్భములో యింకొక ముఖ్యవిషయము కూడా విశద

మవుతున్నది. అది, మతతత్వాన్ని ప్రచారంచేసే పార్టీలకు ఆంధ్రరాష్ట్రంలో స్థానంలేదనే విషయం. ఇది చాలా చక్కగా స్పష్టం చేయబడింది. మతోన్మాదాన్ని, ఉద్రేకాన్ని సమూలంగా నాశనం చేయాలనేవిధంగా ప్రజలు తీర్పు నిచ్చారు. ఇత్తెహాదు ముసల్మీన్ పార్టీగాని, జనసంఘంగాని ఏదయినప్పటికి, మత తత్వాన్ని ప్రచారంచేసే పార్టీ నామరూపాలు లేకుండా పోవాలని ప్రజలు తమ నిర్ణయంగా ప్రకటించారు. అంతేకాదు. ఈ ఎన్నికల ఫలితాలను పరిశీలిస్తే మరొక ముఖ్యవిషయము కూడా తెలుస్తుంది. కాంగ్రెసు పార్టీపట్ల ప్రజలు సంపూర్ణమైన విశ్వాసమును ప్రకటించారు. కాంగ్రెసు పార్టీ సిద్ధాంతాలు, కార్యక్రమాలు, ఆదర్శాలు, ప్రజలయొక్క విశ్వాసమును చూరగొన్నవనే విషయం మరొకమారు స్పష్టమైంది. ప్రజలు కాంగ్రెసు పార్టీని మరొకమారు పదవిలోనికి ఎన్నుకున్నారు.

ఇంతేకాదు, ఒక **stable government, strong government** ఏర్పాటు చేయగలిగిన పరిస్థితి కేవలం కాంగ్రెసు పార్టీకి మాత్రమే ఉన్నదని ప్రజలు స్పష్టంగా తెలియ పరచడం జరిగింది. ఈ విధంగా ఫలితాలను పరిశీలించే టపుడు మరొక ముఖ్యమైన విషయం స్పష్టంగా గోచరిస్తుంది, ప్రజాస్వామ్య విధానంలో విశ్వాసం కలిగి ప్రజాస్వామిక ప్రభుత్వాన్ని నెలకొల్పాలని కోరుతున్న ప్రజలు ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మ అయిన ప్రతి పక్షం తాలూకు బలం గురించికూడా కొంత ఆలోచించలేక పోలేదు, ప్రతి పక్షం అనేది బలవత్తరంగా ఉండాలి, గతమారు ఎన్నికలలో ప్రతి పక్షాలకు శాసన సభలో వచ్చిన బలాన్ని చూస్తే చాలా తక్కువగా ఉండేది, ప్రతి పక్షం బలంగా ఉండాలనే ప్రజాస్వామిక సూత్రాన్ని నమ్మిన ప్రజలు ప్రతి పక్షాలకు మరికొన్ని హెచ్చు అవకాశాలు కల్పించడం జరిగింది, ఒక ప్రక్క కాంగ్రెసు పార్టీపై విశ్వాసం, మరొక ప్రక్క ప్రజాస్వామ్యంపైన నమ్మిక కలిగి ప్రతి పక్షానికి ఎక్కువ అవకాశాలుండాలనుకొన్న ప్రజలు తమ అభిప్రాయాన్ని స్పష్టంగా తెలియపరిచారు. ఎన్నికలలో మరొక ముఖ్యమైన విషయం బైటపడింది. రైటిస్టు పార్టీలకు ఆంధ్ర రాష్ట్రంలో స్థానం లేదనే విషయం వారు స్పష్టంగా తెలియపరచారు. ఆ విషయం విస్పష్టంగా ప్రకటించ బడ్డది, రైటిస్టు పార్టీలను గురించి చెప్పేటపుడు మొదట ప్రజాపార్టీని గురించి చెప్పవలసి ఉంటుంది, ప్రజాపార్టీ అనేది రైటిస్టుపార్టీ అవుతుందో, లెఫ్టిస్టుపార్టీ అవుతుందో తెలియదు, కాని దానికి రైటున కాని లెఫ్టునకాని ముందుకాని వెనుకకాని ఎవరూ లేరనే మాట నిజం, ఏమైనప్పటికి ఆ పార్టీని గురించి ఆలోచిస్తే అది ఒక ఏకపద మహాకావ్యం వంటిదని తెలిసిపోతుంది ఎన్నికలలో అఖండమైన విజయం పొందిన ఆ పార్టీ ఏకైక నాయకులు తెన్నేటి విశ్వనాథంగారు, పదే పదే పత్రికలలో ప్రకటనలు చేసే ఒకే నాయకులు వారు, బహుశా వారు ఒక పార్టీతో సమానమేమో, ఏమైనప్పటికి ఆ పార్టీని గురించి ఎంత తక్కువ చెప్పుకుంటే అంత మంచిది, మరొక విషయం-రైటిస్టు పార్టీలను గురించి ఆలోచించేటప్పుడు సామాన్యంగా సంకుచితమైన స్వార్థ ధనిక భూస్వామ్య తత్వాన్ని ప్రదర్శించే పార్టీలకు ఆంధ్ర రాష్ట్రంలో స్థానంలేదని ప్రజలు తీర్పు చెప్పారు. ఆ కారణంగానే స్వతంత్రపార్టీ పూర్తిగా దెబ్బతిన్నది, చావుదెబ్బ

తిన్నది; తిన్న దెబ్బనుంచి తేరుకోవడంకూడా కష్టమైన పరిస్థితి ఏర్పడింది. ఈ పార్టీకి మకుటంలేని మహాపతిగా పేరు పొందిన రంగాగారు ఎన్నికల రంగంలో పరాజయం పొంది వెన్నుచూపే పరిస్థితి ఏర్పడింది. నూటికి తక్కువ కాకుండా ఆంధ్ర రాష్ట్రంలో స్థానాలు సంపాదిస్తామని చెప్పిన రంగాగారు, వారిపార్టీ చాల హీనమైన జాలికొలిపే పరిస్థితిలో పడింది. అంతేకాకుండా, కాంగ్రెసు పార్టీని తప్పించి ఏపార్టీ అయినా ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని నెలకొల్పు తామంటే ప్రజలు వారిని బలపరుస్తారా అనే అనుమానం కలుగుతోంది, గత ఎన్నికలలోకూడా యిదే రకంగా జరిగింది, కాంగ్రెసు ప్రభుత్వానికి ప్రత్యామ్నా యంగా ప్రభుత్వం ఏర్పరుస్తామని కమ్యూనిస్టు పార్టీ గత ఎన్నికలలో చెప్పిన సందర్భంలోకూడా యిదేరకమైన పరిస్థితి ఏర్పడింది, ఏమైతేనా ఈ మారు హెచ్చు వాస్తవికతను ప్రదర్శించి యదార్థాన్ని అంగీకరించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామనే ప్రకటన లేకుండా పోటీచేసిన కమ్యూనిస్టుపార్టీ యదార్థ వాదాన్ని ప్రజలు ప్రశంసించి ప్రతి పక్షంగా వారిని ఉంచడం జరిగింది. అప్పుడప్పుడు పత్రికలలో చూస్తూనే వచ్చే వారము పెద్దలు, విజ్ఞులు, రాజకీయ శాస్త్రజ్ఞులు, మేధావులు, ప్రకటనలు చేస్తూ ప్రచారం చేస్తూండేవారు. ప్రతిపక్షానికి ప్రత్యేకమైన స్థానం కల్పించాలని ఆ పూచీ కాంగ్రెసు పార్టీ తీసుకుంటే బాగుంటుందని అంటూండము మనకు తెలుసు. ఈ పూచీని ఏ ఒక పార్టీ వారు తీసుకోవలసిన అవసరం లేకుండా ప్రజలే దానిని గమనించారు, అందుచేతనే కమ్యూనిస్టుపార్టీకి యిది వరకు కంటే మించిన బలం చేకూర్చారు ఇది కేవలం ప్రతి పక్షం కావాలనే కోరికతోనేనా, కాంగ్రెసు పార్టీ చేసిన తప్పులు లేవా, దోషాలు లేవా అంటే బహుశా అవికూడా ఉండి ఉంటాయి, అవి లేవని చెప్పడం కష్టం, తప్పులు లేకుండా ఏ పార్టీకూడా ఇన్ని సంవత్సరాలు అధికారంలో వుండి యింతటి కార్యక్రమాన్ని నిర్వహించడం సాధ్యంగాదు. కాగ్రెసు చేసిన తప్పులు ఒప్పులు ఏమివున్నా, వాటివల్ల ఎవరికి ప్రయోజనంవున్నా లేకపోయినా, కమ్యూనిస్టు పార్టీకి మాత్రం లాభం కలిగింది. వారికి కొన్ని సీట్లు అదనంగా రావడం జరిగింది. ఏమైనప్పటికి దానిని పార్టీ తాలూకు సిద్ధాంతంపట్ల వున్న ఆమోదంగా తీసుకుంటే మాత్రం అంగీకరించడం కష్టం ఏమైనప్పటికి దీనిని ideological గా explain చేయాలని ఆలోచనచేస్తే ఇంకొక పరిస్థితినికూడా మనం గుర్తుంచుకోవాలి, 51 మంది ఇండిపెండెంటు సభ్యులుకూడా ఎన్నికైనారు. ఏ సిద్ధాంతాన్ని ఏ కార్యక్రమాన్ని చూచి వారిని ప్రజలు గెలిపించారని ఆలోచిస్తే ఎట్టి సిద్ధాంతమూ కన్పించదు, కాగ్రెసు వ్యతిరేకత మాత్రమే వారిని గెలిపించడానికి కారణమైనది. ఏమైనా ఆదర్శరీత్యా, శాస్త్రీయంగా, తాత్వికంగా ఈ పరిస్థితిని పరిశీలించాలంటే స్థానికంగాను, రాష్ట్రీయంగాను ప్రాంతీయంగాను, మాత్రమే ఆలోచించకుండా దేశం మొత్తంమీద పరిణామాలను, ఎన్నికల అనంతరం వస్తున్న new trends ను ప్రత్యేకంగా పరికించాలి. ఆరకంగా చూచినపుడు, ఇతర రాష్ట్రాలలో అనేక చోట్ల కమ్యూనిస్టుపార్టీకి అసలు నామ రూపాలే లేవు. ఉన్నచోటకూడా చాలా తక్కువ బలమే ఉంది. శాసనసభల్లో ఈ

పార్టీ సాధించిన స్థానాలను తీసుకుంటే స్వతంత్ర పార్టీకంటే మించిన స్థానాలు లేవనికూడా తేలిపోయింది. ఏమైనప్పటికి దేశం మొత్తంపై శాసన సభలకు వారు సంపాదించుకున్న స్థానాలు 166 మాత్రమే. ఈ ఒకే ఒక శాసనసభలో కాంగ్రెసు పార్టీకి 176 స్థానాలు రావడం జరిగింది. అందుచేత ప్రత్యేకించి మొగ్గు ఈ వైపు ఉందని చెప్పడం కష్టం. అంతేకాక ఈ రాష్ట్రంలోనే తూర్పు గోదావరి వంటి కొన్ని జిల్లాలలో ఆ పార్టీ దెబ్బ తినడం జరిగింది. అందుచేతనే కమ్యూనిస్టుపార్టీవారు ఎన్నికల అనంతరం తీర్మానం చేస్తూ—

" It has made some reverses and the Secretariat cannot overlook this".

అని అన్నారు. ఇది వారి తీర్మానంలోని భాగం. గత శాసన సభలో ఉన్న 35 స్థానాల్లో 11 స్థానాలను వారు వదలుకోవడం జరిగింది. కాంగ్రెసుపార్టీ 72 స్థానాలను వదలుకోవడం జరిగింది. వదలుకున్న స్థానాల శాతం తీసుకుంటే రమారమి ఒకే రకంగాఉంది. ఉన్న స్థానాలను కోల్పోవడం ఒకే రకంగా జరుగుతున్నపుడు క్రొత్తగా పెరిగిన బలాన్ని ఏదో ఆదర్శ కారణం అని చెప్పడానికి తగిన అవకాశం లేదు; అందుకు బలవత్తరమైన కారణాలు ఏమీ లేవు. ఏమైనప్పటికి ఈ రకమైన వివాదం, విమర్శ పెంచు కుంటూపోతే ప్రయోజనం ఏమిలేదు. కోడిగ్రుడ్డుకు వెంట్రుకలు పీకే పద్ధతి తప్ప ప్రయోజనం లేదు. నిజానికి వారూ గెలిచారు; శాసనసభా ప్రాంగణంలో ప్రవేశించారు. ఇది యదార్థమైన విషయం, ఎవరు గెలిచినా అందరిమీద ఒకపూచీ, ఒక బాధ్యత, ఒక భారం ఉంది. మనం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి అందరూ నడుం కట్టాలి; అందరూ పూనుకోవాలి, ఇదివరకు వున్న శాసన సభపైకంటె ఈ సభపై ప్రత్యేకించి ఎక్కువ పూచీ, బాధ్యత వుందని మనవి చేస్తున్నాను. 1947 లోను, 1952 లోను, 1957 లోను ఎన్నికైన శాసన సభలకంటె ఈ మారు ఎన్నికైన శాసన సభపై హెచ్చు బాధ్యత, భారంఉంది. 1947 సం॥లో స్వాతంత్ర్యం వచ్చింది. ఈ శాసన సభాకాలం 1967 వరకు ఉంటుంది. 20 సంవత్సరాలకాలం పాటు, ఒకతరం కాలంపాటు, మనం కార్యకలాపాలను చేసుకున్నవారం అవుతాము. ఈ ఇరవై సంవత్సరాలలోను మనం చేసిన పనితో ప్రజలను సంతృప్తి పరచకపోయినట్లయితే ప్రజలకు ప్రణాళికలమీద ప్రజాస్వామ్యంమీద విశ్వాసం సడలిపోయే పరిస్థితి రావచ్చును. ఇపుడున్న trends చూస్తే economic aspectమీద చాలావరకు concentrateచేస్తున్నట్లు తెలుస్తుంది. Standard of living పెరగాలని నూతనమైన ఆర్థిక వ్యవస్థ నిర్మాణం కావాలని ప్రజలు కోరడం, దానికోసం పని చేయడం, అటువంటి సమాజాన్ని ఊహించడం జరుగుతోంది. అందుకు కావలసిన substantial results సాధించడానికి పూనుకోవాలి; నడుం కట్టాలి. అందుకు కావలసిన కార్యక్రమం అందరు ఏకముఖంగా చేయగలగాలి. అపొజిషన్‌లో ఉన్నాము కాబట్టి ఏమీ చేయలేము అనికాని, ప్రభుత్వంలో వున్నాం కాబట్టి మా ఇబ్బందులు గమనించాలని గాని సాకులు చెబితే, నినాదాలు ఇస్తే, ప్రయోజనం తక్కువ, ఈ సందర్భంలో ఇంకొక విషయం మనవి చేయవలసి ఉంది. ఏ పార్టీ ఏ స్థితిలో వున్నా వున్న పరిస్థితి ఇది.

అందరూ అంగీకరించగలిగిన కొన్ని సిద్ధాంతాలు రాజకీయ ఆదర్శాలు మన ముందున్నాయి. ఉదాహరణకు, మనకు ప్రజా స్వామ్యం కావాలి. ఈ విషయంలో అందరము ఏకీకృతమైన అభిప్రాయంలో ఉన్నాం. ప్రజా స్వామ్యం, సోషలిజము, అధికార వికేంద్రీకరణ, planned progress కావాలి, ఆ రకమైన కార్యక్రమం విషయంలో అన్నిపార్టీలకు ఏకీకృత మైన అభిప్రాయం ఉంది. అందుచేత వివరాల అంశాలలో ఏమైనా తేడాలున్నా వాటిని కాస్త ప్రక్కకు నెట్టి తగినటువంటి కార్యక్రమాన్ని నిర్వహించడానికి పూనుకోవాలని అందుకోసం ప్రయత్నం చేయాలని మాత్రం మనవి చేస్తున్నాను. గవర్నరు ప్రసంగంలో చూస్తే ప్రభుత్వం కార్యక్రమాన్ని యింతవరకు నిర్వహించిందని సూచించడం రాబోయే సంవత్సరంలో నిర్వహించవలసిన కార్యక్రమం సూచించడం జరిగింది. ఇందులో ముఖ్యంగా జరుగుతున్న అభివృద్ధి, జరగవలసిన అభివృద్ధి, యింతవరకు చేసిన చట్టాలు తీసుకున్న చర్యలు నిర్వహించవలసిన కార్యక్రమాలు, సాధించిన ఫలితాలు సమగ్రంగా సూక్ష్మంగా తెలియపరచడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత మూడు ప్రాంతాలను ఏకీకృతం చేసి వారియొక్క ఐక్యతను సాధించడానికి యీ ప్రభుత్వం అపూర్వమైన కృషి చేసినది. అందరము ఒకే రాష్ట్రీయులం అనే అభిప్రాయం అన్ని ప్రాంతాల వారికి కలుగడానికి సంపూర్ణ అవకాశం యిచ్చింది. గవర్నరు ప్రసంగంలో ఉన్న అభిప్రాయాలు వరుసగా చూస్తే తెలుగు భాషగురించి ప్రత్యేకించి ఉగ్గడించడం జరిగింది. ప్రాంతీయ భాషలో పరిపాలనా నిర్వహణ జరగాలని ప్రజలు చాలకాలంగా కోరుతున్న విషయం అందరికి తెలిసినవే. ఈ రకమైన కోరిక అన్ని పక్షాలవారు ప్రతినిత్యం తెలుపుతూనే ఉన్నారు. దీనిని ప్రభుత్వం ఒక విధానంగా తీసుకుని అమలు చేయాలని నిర్ణయంచేసి తాలూకా స్థాయిలో extend చేయాలని ఉద్దేశ్యపడుతున్నామనే విషయాన్ని ప్రకటన చేయడం జరిగింది. ఒక ప్రక్క పంచాయతీరాజ్, రెండవప్రక్క మాతృభాషలో పరిపాలనా నిర్వహణ జరిగిన తరువాత democratise చేయడానికి administrative machinery లో చాలావరకు అవకాశం కలుగుతుంది. ఇది అత్యవసరమైన విషయం ఇటువంటి నిర్ణయం తీసుకొన్న ప్రభుత్వాన్ని శ్లాఘించవలసిన అవసరంఉంది. ఇందులో వున్న ఇబ్బందులు ఉంటాయి. ఉన్నప్పటికీ పట్టుదలతో ప్రభుత్వం యీ కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పడం చాల ప్రశంసించవలసినవిషయం. పరిపాలనా సంస్కరణ గురించికూడా వారు తెలియపరచడం జరిగింది. పరిపాలనాసంస్కరణకు ప్రత్యేకించి ఒక కమిటీ ఏర్పాటు చేశారు. వారి అభిప్రాయాలు, సిఫార్సులు ఒక రిపోర్టు రూపంలో పొందు పరచబడినవి. కొన్ని అమలు పరచడం జరిగింది. కొన్ని అమలు చేయవలసిఉంది. ఏమయినప్పటికీ దీనిపట్ల ప్రభుత్వం ప్రత్యేకించి శ్రద్ధ తీసుకుంటామని, యీ కార్యక్రమం నిర్వహిస్తామని తెలియపరచడం జరిగింది. సోషలిస్టు సమాజ నిర్మాణం మన లక్ష్యంగా తీసుకున్న తరువాత, దీనికి అనుగుణమైన మనస్తత్వం అటు అధికారులలోను ఇటు ప్రజలలోను కలిగిన తరువాత తగిన రూల్సు ప్రవేశ పెట్టకపోతే దీనివల్ల ప్రతి బంధకాలు వస్తాయి. కాలానుగుణంగా మనం యీ రకమైన మార్పు తీసుకురావలసిన అవసరముంది. దీనికోసం ప్రభుత్వం పూనుకొని కార్యక్రమం నిర్వహించినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియ

పరచవలసి ఉన్నది. అంతేకాదు ఒక Evaluation Committee ఏర్పాటు చేశామని చెప్పారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రాజెక్టుల యొక్క ఫలితాలు ఏ విధముగా ఉన్నాయో తెలుసుకొనడానికి కమిటి ఉపయోగపడుతుందని తెలుసును. ప్రభుత్వం పనిచేస్తున్న డబ్బు దుర్వినియోగం అవుతున్నదేమోనని అనుమాన పడడానికి ఆస్కారం లేదు. దానిని చూడడానికి ప్రత్యేకమైన కమిటీ ఉంది. ఆ కమిటి యొక్క పని అది అని చూపించడానికి వీలుంది. ఇది చాల సంతోషకరమైన విషయం. ఈ సందర్భంలో ఇంకొకటి చెప్పారు. చాలకాలంనుంచి అందరిని బాధిస్తున్న సమస్యకూడా, నదీ జలాల సమస్య. దానిపట్ల గవర్నరు ప్రసంగంలో సూచన ప్రాయంగా తెలియపరచబడినది. ప్రభుత్వంయొక్క దృక్పథం పదే పదే చెప్పవలసిన అవసరంలేదు. ప్రభుత్వ దృక్పథం ఏకగ్రీవంగా క్రిందటి శాసన సభలు ఆమోదించడం జరిగింది. ఇది ఆంధ్రుల భవిష్యత్తుకు సంబంధించిన సమస్య, ఆంధ్ర ప్రజానీకం ప్రతినిత్యం ఎదురు చూస్తున్న, యీ నదీజలాల సమస్య పరిష్కారం కావాలి. మనకు పరిశ్రమలు లేవు. పారిశ్రామిక అభివృద్ధి లేదు. లేని పరిశ్రమలు రాకపోవడం, అటుంచి ఉన్ననీరు పోతుంటే వ్యవసాయకంగా దెబ్బ తినటం జరుగుతుంది. పారిశ్రామికంగా అభివృద్ధి లేకపోతే వెనుకబడతాం అనే భయం ప్రజలలో ఉంది. అందుచేత ఆ భయాన్ని పోగొట్టుకోవాలి. అది ఏ విధముగా పరిష్కారం అవుతుందో అదికూడా చెప్పడం చాల అవసరం. మనం బిగుసుకు కూర్చుని మా బాగాలో మేమున్నాం, రండి చూద్దాం ఏమవుతుందో అనే ధోరణిలో ఎంత కాలం వెళ్లడమో అదికూడా నాకు అనుమానంగాఉంది. వెళ్లవచ్చు, తప్పులేదు. ఆరకంగా వెళ్లడం సబబే. మనం ఆ విధంగా కూర్చుని మనం పట్టిన కుందేటికి మూడే కాళ్లనే పట్టుదలతో ఉంటే మనకు రావలసిన ప్రాజెక్టులు ఏమవుతాయి? పోచంపాడు ఏమవుతుంది. శ్రీశైలం ప్రాజెక్టు ఏమవుతుంది నాగార్జునసాగర్ మరొక దశ ఏమవుతుంది. ఈరకంగా అభివృద్ధి కుంటుపడితే ఏ రకమైన భవిష్యత్తు ఆంధ్రరాష్ట్రానికి ఉంటుందో ఆలోచించాలి. ముఖ్యంగా సంజీవరెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరువాత ఒక విషయం తెలియపరచాగు. అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరగాలనడమే కాదు, త్వరగా అమలు జరగాలి మరు క్షణం కార్యక్రమానికి పూనుకోవాలన్నారు. ఇది చాల ముఖ్యమైన విషయం. నీరు ఇంకొక రాష్ట్రానికి అందజేయడానికి అవకాశం ఉందంటే తప్పులేదుకాని అటువంటి అవకాశం లేదనుకొన్నప్పుడు యివ్వడం చాలాకష్టం. ఎంతవరకు అవకాశం ఉంది ఎంతవరకు లేదు అనేది మనంకాదు నిర్ణయంచేసేది. అక్కడ ఉన్న ఇంజనీర్లు నిర్ణయం చేయాలి. ఆ రాష్ట్రంలో ఉన్న ఇంజనీర్లు మిగిలింది నీరు అంటే ఇక్కడ ఉన్న ఇంజనీర్లు లేదంటే ఏరకమైన నిర్ణయం తీసుకోగలుగుతాం? ఏమైనా దూరదృష్టి కావాలి. పూనికతో పని చేయగలిగిన నాయకత్వం కావాలి. అక్కడ కేంద్రంలో యితర రాష్ట్రాలలో పలుకుబడి కలిగిన పటిష్టమైన నాయకత్వం ఉంటే యీ సమస్య పరిష్కారం అవుతుంది. మెతక తనం పనికిరాదు. మొండి పట్టు పనికిరాదు. ఈ రెండింటికి మధ్య ఇంకోమార్గం లేదు అనుకుంటే ఏమీలేదు. ఈ విషయంలో ఒక అగ్రిమెంటు జరిగి తీరాలని అనుకుంటాను. ఈ సమస్య పరిష్కారం అయితీరాలి. దీనికి మార్గం ఏమిటి అన్ని హక్కులను పోగొట్టుకోవాలని చెప్పానని దీనిలో అభిప్రాయం లేదు. ఉన్నటువంటి హక్కులను వినియోగించు

కుంటూ వున్న అవకాశాలను వినియోగించుకుంటూ ముఖ్యమంత్రిగా వచ్చినవారు నాయకులుగా వున్న పేరు, పలుకుబడిని వుపయోగించుకుంటూ యీ సమస్యను వారు చాకచక్యముగా సమర్థవంతముగా పరిష్కారిస్తారనే నమ్మకమును మాత్రం యీ సందర్భంలో మనవి చేస్తున్నాను. అంతేకాదు, పొరుగున వున్న చైనా కొన్ని వేల చదరపు మైళ్లను ఆక్రమిస్తే మనం వేచివున్నాం, చూస్తూవున్నాం సంప్రదింపుల ద్వారా పరిష్కరించాలని పూనుకొన్నాం. మనదేశంలో వున్న పార్టీలను కూడా సంప్రదించండి, యుద్ధం పనికిరాదు అని యీ రకమైన సలహాలను యిస్తున్న పరిస్థితి వుంది. తప్పులేదు. దానిమీద చర్యతీసుకోడానికి సిద్ధమే. సంప్రదింపులలో తప్పులేదు. జాతీయమైన సమస్యను పరిష్కరించడానికి అది ఒక మార్గంగా తీసుకోగలం అని అన్ని పక్షాలు అంగీకరించిన పద్ధతి National integration కావాలని అందరూ కోరుకున్నదే. అన్ని రాష్ట్రాలకు సమన్వయ సంబంధము నిత్యము కావాలని కోరుకుంటున్నాము. అటువంటప్పుడు పొరుగు రాష్ట్రాల వారిని శత్రువుల క్రింద తీసుకుని వారిని ఎంత తీవ్రంగా విమర్శిస్తే అంత మన రాష్ట్రహక్కులను సంరక్షించినట్లు అవుతుంది అనుకుంటే అది కూడా సరియైన దృక్పథం కాదని నా అభిప్రాయము.

అందు చేత వీటన్నింటిని సమన్వయ పరచుకొని ఈ కార్యక్రమాన్ని కొంచెము ముందుకు తీసుకొని వెళ్లె పరిస్థితిని సానుకూలంచేయగలరనే విశ్వాసాన్ని ఇంకొకమారు మనవి చేస్తున్నాను. నేను ఈ రకముగా చేసిన పనులను, సాధించిన కార్యాలను మననము చేసుకొంటూపోతే ప్రయోజనము లేదు. మనము ఎదుర్కోవలసిన సమస్యలున్నవి. పరిష్కరించవలసిన పరిస్థితి కొంతవున్నది. దాన్ని గురించి కొంత మననము, ఆలోచన చేసుకొంటే మంచిదని నేను అనుకొంటాను. ఉదాహరణకు జనబాహుళ్యము పెరుగుతోంది. ఇది ఒక తీవ్రమైన సమస్య అయింది. ఈ సమస్యా పరిష్కారము చేయడానికి ఈ నాటి నుంచి పూనుకోకపోతే 10, 15 సంవత్సరాల అనంతరము భయంకరమైన పరిస్థితి దేశంలో ఏర్పడుతుంది అనే అనుమానం నాకు వున్నది. ఈ పరిస్థితితోపాటు నిరుద్యోగ సమస్య, ఆహార సమస్య వున్నది. ఈ మూడింటిని కలిపి చూసినపుడు మనం ఎదుర్కొనబోయే పరిస్థితిని కొంత ఊహించడానికి సావకాశం కలుగుతుంది. మొదటి ప్రణాళికా కాలములో జన బాహుళ్యం పెరుగుదల నూటికి 1.5 వంతులు వుందని అంచనా వేయబడింది. రెండవ ప్రణాళిక కాలములో 2 వంతులు పెరుగుదల కనపడినది. 3 సంవత్సరాల నుంచి 10 సంవత్సరాల లోపు వున్న పిల్లలను లెక్కలోకి తీసుకొనడం కష్టమయినదనికూడ వారు ప్రకటించడం జరిగింది. ఈ రకముగా జనబాహుళ్యం పెరుగుతూ పోతే ప్రతి అంగుళం సాగు చేసినా పని చేసే చేతులకన్న పోషించవలసిన నోళ్లు హెచ్చుగా వుంటాయని Registrar-General of Census చెప్పడం జరిగింది. నిరుద్యోగాన్ని ఈ సమస్యతో కలిపి చూసినపుడు రాబోయే 15 సంవత్సరాలలో వృత్తి ఉపాధులు చూపించవలసిన వారంతా ఈ నాడు పుట్టివున్నారు. దేశములో death-rate ను తగ్గించడానికి వీలుంటుందేగాని birth-rate ను తగ్గించడం సులువైన పనికాదు. చాల కష్టసాధ్యము. ఏమైనప్పటికి దీనికి పూనుకోవాలి. Birth control

measures విరివిగా ప్రచారము చేయాలి. ఇక ధరలు చాల విపరీతముగా పెరుగుతున్నవి. ప్రజల జీవన ప్రమాణం పెంచేదానికి ప్రణాళిక ప్రయత్నం చేస్తోంది. ఇది ప్రణాళిక తాలూకు లక్ష్యము. ఇలా ధరలు పెరుగుతూ పోతే ప్రణాళిక లక్ష్యము దెబ్బతింటుంది కదా. కనుక దీనిని గురించి ఆలోచన చేయాలి. ధరల స్థిరీకరణకు ప్రభుత్వము ప్రత్యేకముగా కృషిచేసి సత్వర నిర్ణయాలు తీసుకోనక పోతే క్లిష్ట పరిస్థితి ఏర్పడే అవకాశమువుంటుంది. Programmes of development ఏమి వున్నప్పటికి వాటి తాలూకు ప్రయోజనం ప్రజలు పొందేదానికి సావకాశం వుండాలంటే ధరలు స్థిరముగా వున్నపుడే సాధ్యమవుతుంది. కొన్ని అభివృద్ధి పనులు జరుగుతున్నవి. నూరు కోట్ల రూపాయల విలువగల ప్రాజెక్టులు నిర్మాణం జరిగితే ఆ ఫలితం ప్రజలకు అందుబాటు అయ్యేదానికి 10, 15 సంవత్సరాలు పట్ట వచ్చు. కాని ఆ పనిలో నిమగ్నమైవున్న మనిషికి ప్రయోజనం వుంటుంది. కాని ప్రజలు వేచివుండడము కష్టము. ఈలోగా ధరలు stabilise కావడానికి ప్రయత్నము చేయకపోతే ప్రజల సహకారం చాల వరకు కుంటుపడుతుంది. ప్రణాళికా విజయానికి ప్రజల సహకారం ఎంతయినా అవసరం. ధరలు అంటే ఆహార దినుసుల ధరలని నా అభిప్రాయం. ఎందుకంటె సామాన్యమైన ప్రజానీకము తమ ఆదాయములో నూటికి 80 వంతులు ఆహార దినుసులకు ఖర్చు చేయడం జరుగుతోంది. అందుచేత జీవిత విధానము మీద ధరల పెరుగుదల చాలవరకు తమ ప్రాబల్యాన్ని చూపించడము జరుగుతోంది. ఈ సందర్భములో ఒక సూచన వినయ పూర్వకముగా మనవి చేస్తున్నాను. సామాన్యముగా రైతుపంట పండించిన కాలములో, మార్చ్పల కాలములో తన చేతులలో పంటవున్నపుడు తక్కువ ధర వుంటుంది. కొంత కాలం పోయిన తరువాత అంటే సరుకు ధనికుని చేతిలోకిగాని వ్యాపారస్థుని చేతిలోకిగాని పడిన తరువాత ధరలు పెరుగుతాయి. దీని వల్ల రైతులకు లాభము లేకపోతుంది. సామాన్యమైన consumers కు లాభం లేదు. మధ్య దళారీల లాభాలను పోగొట్టాలని కాదు. ధరల స్థిరీకరణవల్ల అటు పండించే రైతుకు, ఇటు అనుభవించే సామాన్య ప్రజలకు కావలసిన సహుపాయము కలుగుతుంది. కేవలం ధరల గుటించే కాదు, నేను చెప్పిన విషయము. ధరలు పెరుగుతున్న మాట నిజమే; అయితే ధరలు పెరుగుతున్నవి కాబట్టి ఉద్యోగస్థుల జీతాలు పెంచమంటారు. ద్వానితో ఈ డిమాండు కూడ పెరుగుతుంది. అటు ధరలు పెరిగాయని జీతాలు, జీతాలు పెరిగాయని ధరలు పెరుగుతూ పోతూవుంటే ఈ Spiral ను cut చేయడానికి మార్గము ఏమిటి? ఇది ప్రజాస్వామిక దేశము. Totalitarian దేశములో ప్రణాళికా కాలములో increased wages కావాలని demands, strikes పనికి రావని ఒక చట్టము ప్రభుత్వము pass చేయడానికి కావలసిన పరిస్థితులు ఏర్పడుతాయి. మనది ప్రజాస్వామిక దేశము కాబట్టి అలాంటిది లేదు. ధరలు stabilise చేయడానికి కావలసిన ప్రయత్నము ఇతోధికముగా చేసిన తరువాత trade unions ను కానివ్వండి, ఇతర సంస్థలవారితో సంప్రతింపులు చేసి, వారితో మాట్లాడి further demands లేకుండా ఒక agreement కు రావడానికి వీలుంటుంది. అటువంటి ప్రయత్నముచేస్తే బాగుంటుంది. ఇక పారిశ్రామికముగా అభివృద్ధి కావాలి. Agricultural prosperity, industrial

progress ఈ రెండూ దేశానికి అవసరం. జీవిత ప్రమాణం పెరగడానికి కేవలం వ్యవసాయానికి సదుపాయాలు కల్గించడం వల్ల నే కాదు. భారీపరిశ్రమలు కావాలి. నాల్గవ ప్లానులో Atomic Plant దక్షిణాదిన ఏర్పాటు చేస్తాము అని రేడియోలో ఈ మధ్య ఒక ప్రకటన చేయడం జరిగినది. ఏమి అవుతుందో ఏమో! ఇది కూడమనకు కావాలని ప్రయత్నము చేయాలంటే మన కోరికల సంఖ్య పెరుగుతుంది. అది ఏమి అవుతుందో చూడవలసి వుంటుంది. ఏమైన తక్షణం కల్గిన ప్రయోజనం గవర్నరుగారి ప్రసంగంలో వుంది. Heavy Electrical Plant మన రాష్ట్రములో ఏర్పాటు చేయడానికి అనుకూలమైన నిర్ణయం వచ్చినదని ఒక ప్రకటన చేయడము జరిగింది. ఇది చాల సంతోషించవలసిన విషయము. పారిశ్రామికంగా అభివృద్ధి సాధించడానికి ప్రభుత్వము శ్రద్ధతో పూనుకొన్న విషయాన్ని చాలవరకు శ్లాఘించవలసి వుంటుంది. దానికి ప్రభుత్వము కొన్ని కార్పొరేషన్సు ఏర్పాటు చేసినది. ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు కార్పొరేషను, ఆంధ్రప్రదేశ్ స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్, మైనింగ్ కార్పొరేషన్, ఖాది అండ్ విలేజి ఇండస్ట్రీస్ బోర్డు, లెదరుబోర్డు ఇవన్నీ ఏర్పాటుచేశారు. ఇది కేవలం ప్రైవేటు పారిశ్రామిక వేత్తల ద్వారానే అభివృద్ధి వస్తుందని అంటే, నాకు దానిమీదవున్న నమ్మకము చాల తక్కువ. Mixed economy అనే సూత్రాన్ని మనం అంగీకరించాము. ప్రైవేటు పారిశ్రామిక వేత్తలు కొన్ని కార్యక్రమాలు తీసుకొని నిర్వహిస్తే మంచిదే. సంతోషమే. వారికి అవకాశము, ప్రోత్సాహము కలుగజేయవలసినదే. దానితోపాటు Public sector యొక్క role కూడ పెరగవలసిన పరిస్థితి ఎంతయినా వుంది. ప్రైవేటు సెక్టారు ద్వారా అభివృద్ధి తక్కువ కాలములో వస్తుందని వాదనచేసేవారు కొందరున్నారు. దానితో మనం అంగీకరించడము కష్టము. ఇంగ్లండు దేశము తీసుకొంటే అక్కడ అభివృద్ధి సాధించేదానికి 100 సంవత్సరాలు పట్టింది. అమెరికా తీసుకొంటే వారికి 50 సంవత్సరాలు పట్టింది. అమెరికా పరిస్థితి ప్రత్యేకము. జన బాహుళ్యము తక్కువ. అపారమైన వనరులున్నవి. అన్ని వున్నప్పటికి Private sector ద్వారా అభివృద్ధి సాధించేదానికి 50 సంవత్సరాలు పట్టింది. Private sector తోపాటు Public sector కూడ పెరగాలి. Private sector వల్లకొన్ని సమస్యలుత్పన్న మవుతాయి. వాటిని గురించి ఆలోచన చేయాలి. Private sector మన అవసరాలను తీర్చలేదనికాదు. కొన్ని పరిస్థితులను కొన్ని సమస్యలను వారు నిర్లక్ష్యము చేయడం జరుగుతుంది. Industrialisation వల్ల urbanisation వల్ల కొన్ని సమస్యలుత్పన్నమవుతాయి. problems of health, housing, sanitation, unemployment మొదలైన ఆర్థిక సామాజిక సమస్య లుంటే private sector పరిష్కరించగలిగే పరిస్థితి వుండదు. ఇంగ్లండువంటి దేశాలలో 19వ శతాబ్దములో ప్రైవేటు పారిశ్రామిక వేత్తలద్వారా అభివృద్ధి కొరకు ప్రయత్నము చేస్తున్నప్పుడు వారికి adult franchise లేదు. ప్రజలలో అసంతృప్తివున్నా ఈరకమైన సామాజిక సమస్యలు నెరవేరక పోయినప్పటికి వారు భరించవలసినదేకాని ఈనాడు మన దేశములో adult franchise వుంది. ప్రజల తాలూకు అభిప్రాయం తెలియపరిచే అవకాశం వుంది. అభివృద్ధి సత్వరముగా సాధించడానికి public sector పాత్రను ఇతోధికముగా అధికం చేయవలసిన

అవసరం వుంది. Public sector పెరిగితే స్వతంత్రము సున్న, నిర్లిప్తం అవుతుందని ఒక రాజకీయ అభిప్రాయము విరివిగా ప్రచారములో వుంది. అదికూడ నా దృష్టిలో లేకపోలేదు. అది చాలవరకు ప్రచారం మాత్రమే. అంతకు మించిన విలువ ఇవ్వవలసిన అవసరము లేదు. ఈ అభిప్రాయము ఒకరిదని కాదు. ప్రజలు ఎన్నికలలో ఇచ్చిన తీర్పువల్ల ఇది ఖాయమని మనము తెలుసుకోడానికి అవకాశం వుంది. Private sector మీద అభివృద్ధికోసం ఆధారపడిన దేశము చూడండి. మొత్తము business activity లో private sector కు public sector కు వున్న ratio తీసుకొన్నట్లయితే ఇది ఏమీ ఎక్కువయిన విషయము కాదు. Private sector వల్ల initiative పోతుందనే పరిస్థితి మన దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం లేదనేది స్పష్టము. ప్రభుత్వము industrial policy ని 1948 లో నిర్ణయంచేసి ప్రకటించడంజరిగింది. అందుచేత ఈ నిర్ణయం ప్రకారం పబ్లిక్ సెక్టార్ తాలూకూ రోల్ పెంచడానికి ప్రయత్నం చేయాలి. ఈ మధ్య జరిగిన ఎన్నికలఫలితాలను దృష్టిలో పెట్టుకొని ఒక విషయం మనవిచేయవలసి వుంది. అవి లాండ్‌కు సంబంధించినవి. అది ఒక రాజకీయ పక్షం చేస్తున్న ప్రచారానికి సంబంధించింది. కో-ఆపరేటివ్ ఫార్మింగ్ పనికిరాదనేది స్వతంత్రపార్టీ యొక్క అభిప్రాయం. ఆ అభిప్రాయాన్ని మార్చుకోవలసినవసరం ఈనాటికైనావుందని మనవిచేస్తున్నాను. లాండ్ సీలింగ్ కావాలని కోరుతున్నప్పుడు ఇంతకుమించి వుండటానికి వీలులేదనేది దానిలో వున్న సూత్రము. అప్పుడు అంతకంటె తక్కువ వున్నవారికి ఏమి చేయాలి అనేది పాజిటివ్ యాస్పెక్ట్ అవుతుంది. దానిని గురించి ఆలోచించవలసిన అవసరం వున్నది. ఎకనమిక్ సూత్రం ప్రకారం ఆలోచించాలి కాని రాజకీయంగా ఆలోచిస్తే ప్రయోజనంలేదు. అందువల్ల రైతాంగం యొక్క స్వాతంత్ర్యం పోతుందని చెబితే లాభం లేదు. ఈనాడు గ్రామంలో వున్న పేద రైతాంగానికి స్వాతంత్ర్యం ఎక్కడ వున్నది? ప్రతిదినం మనీ లెండర్ పాదాల దగ్గర, ధనవంతుని పాదాలదగ్గర పడివుండే పరిస్థితి వుంది. అక్కడ స్వాతంత్ర్యం పోయిందని అనుకొంటే ప్రయోజనం లేదు. ఆర్థిక స్వాతంత్ర్యం రావటానికి గల అవకాశాలు కోపరేటివ్ ఫార్మింగ్ ద్వారానే సాధ్యమవుతుంది. పండించే పంట మధ్యవర్తుల పాలుకాకుండా అనుభవించటానికి అవకాశం వుంటుంది. కనుక దీనిని చిన్నరైతులు వ్యతిరేకించరు. ధనికులు, పెద్దలు, పారిశ్రామికవేత్తలు దీనిని వ్యతిరేకిస్తారు. కనుక అటువంటి అభిప్రాయం వారు మార్చుకోవటం మంచిదని మనవిచేస్తున్నాను. గవర్నరుగారి ప్రసంగం సూక్ష్మంగానూ క్లుప్తంగానూ వుంది. అన్నివిషయాలు స్థూలంగా తెలియచెప్పటం జరిగింది. అభివృద్ధి కార్యకలాపాలను గురించి చాల స్పష్టంగా తెలియచేయటం జరిగింది. అన్ని రంగాలలో అనుకున్న అభివృద్ధిని సాధించి, ఆ కార్యక్రమాలను సమీక్షిస్తూ వున్న గవర్నరుగారి ప్రసంగానికి ఈ ప్రవేశపెట్టిన తీర్మాన రూపంలో నా అభినందనలు మరొకసారి అందచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

*శ్రీ టి. రంగారెడ్డి (ఆర్మూర్):—అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగమునకు అభినందనలు తెలియచేసే ఈ తీర్మానమును బలపరుస్తూ కొన్ని విషయములు మనవిచేయదలచుకున్నాను. మనం నవయుగంలో ప్రవేశిస్తున్నాము. ఇది విప్లవాత్మకమైన నవయుగం. భూమినుండి ఆకాశం వైపుకు, చంద్రమండలం వైపుకు, సూర్యమండలం వైపుకు తీసుకువెడుతున్న యుగం. ఈలాంటి యుగంలో మనమందరం కూడ మన భారతదేశాన్ని ముందుకు తీసుకువెళ్లాలి. దీనికి కొత్తగా ఎన్నుకోబడిన సభ్యులందరు సహకరిస్తారని, ఈ తీర్మానాన్ని బలపరుస్తారని విశ్వసిస్తున్నాను. పెద్ద పెద్ద విప్లవాత్మకమైన మార్పులు తెస్తున్న ప్రదేశాలలో బర్మా కానీయండి, పాకిస్థాన్ కానీయండి, ప్రజాస్వామ్యం ఏవిధంగా దుర్గతిపాలవుతున్నాదో చూస్తే మన భారతదేశం ఎటువంటి పంథాల్లో నడుస్తూ ప్రజాస్వామ్యాన్ని వృద్ధిచేసుకొంటున్నదా అని ప్రపంచంలోని వారంతామనవైపు చూస్తున్నారు. మన ప్రజలందరు ప్రజాస్వామ్యంలో పటుత్వం వుందని, ప్రజాస్వామ్యంలో బలం వుందని రుజువు చేసుకొన్నారు. భారతదేశంలో వున్న ప్రజలందరూ ఏకాభిప్రాయానికి రాకపోయినా మొత్తంమీద కాంగ్రెసు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పాలసీలను అమోదించారు. మొన్ననే మనం ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరుపుకున్నాము. అందులో కొంతమందికి అన్యాయాలు జరిగాయని చెప్పడానికి అవకాశాలు వుండవచ్చు. అయినా ఇంత బ్రహ్మాండమైన దేశంలో ఇంత శాంతియుతంగా, ఇంత పెద్దఎత్తున ఇంత ప్రజాస్వామికంగా ఎన్నికలు జరిపేదేశం మరొకటి వున్నట్లు నాకు కనుపించదు. ఈ దేశంలోని ప్రభుత్వం నిష్పాక్షికంగా, న్యాయంగా ప్రవర్తించటం వల్లనే ఈనాడు ప్రతిపక్ష సభ్యుల సంఖ్య పెరగటానికి అవకాశం ఏర్పడింది. ఎన్నికలలో అన్యాయాలు జరగకుండా, ఏ వర్గానికి అపకారం జరుగకుండా చూస్తున్నామని రుజువు అయినది. ఇతర దేశాలలో అయితే, మరో నియంతృత్వ దేశంలో అయితే ప్రతిపక్షములు నిలబడటానికే అవకాశం వుండేది కాదు. ఇతర ప్రాంతాలలో ఎన్నికలు జరుగుతున్నప్పటికీ అక్కడ ప్రభుత్వానికి వ్యతిరేకంగా వుండేవారికి పోటీచేసే అవకాశం కూడా వుండటంలేదు. మన ప్రభుత్వం న్యాయంగా పోవటంవల్ల అందరికీ కూడా వాక్ స్వాతంత్ర్యం ఇంకా ఇతర స్వాతంత్ర్యాలు వచ్చాయి. అందువల్లనే ప్రభుత్వమును కేవలం విమర్శించుటయే కాక వ్యతిరేకించే అవకాశాలు కూడా వచ్చాయి. అలాంటి అవకాశం కలుగచేసిన ఈ ప్రభుత్వాన్ని అందరు అభినందించవలసిందే. మనం ఇకముందు మనదేశాన్ని సైనికుల చేతుల్లోకి, నియంతృత విధానాల్లోకి పోనీయకుండా మనమందరం ఐకమత్యంగా పనిచేసి ఈ ప్రజాస్వామ్యాన్ని వర్ధిల్లచేయాలి. ఆవిధంగా చేయడానికి మనమందరం కృషిచేయాలి. అప్పుడే మన ప్రజలకు క్షేమం చేకూరుతుంది. ఈ భారతదేశంలో మనందరకూ కలుగుతున్న అవకాశాలకు ఇచ్చుటగల ప్రభుత్వం యొక్క అనుగ్రహమే కారణం కనుక మనం ఈ ప్రభుత్వమునకు అభినందనలు తెలయజేస్తూ కృతజ్ఞతకూడ తెలువలసివుందని మనవిచేస్తున్నాను. ఈ ఎన్నికలలో మతానికి కూడ స్థానం లభించింది. అయినా మతం అనేది దేశం యొక్క మంచితనానికి ఉపయోగపడాలి కాని దేశంలో అభిప్రాయభేదాలకు, విద్వేషాలకు, అలజడులకు అవకాశం ఏర్పడేవిధంగా మతసంస్థలు పనిచేయకూడదు. ఆవిధంగా కాక కేవలం మత

ప్రచారంపైన, సంకుచిత ధోరణిపైన వ్యవహరించే వారిని గెలిపించకుండా చేసిన ప్రజలను కూడ మనం అభినందించవలసివుంది.

మొట్టమొదట ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రమే పరిపాలనా వికేంద్రీకరణను అమలుపరచే శాసనమును తీసుకువచ్చింది. ప్రపంచంలో మరే దేశం కూడా తన అధికారాలను ప్రజలకు పంచిపెట్టదు. సామాన్యంగా కేంద్రీకృతం చేసుకొంటూ వుంటాయి. అధికారాలన్నీ తన వశం చేసుకోవాలనుకొంటుంది. కాని మన ప్రభుత్వం తన అధికారాలను గ్రామస్థాయి వరకూ తీసుకువెళ్లి జిల్లా పరిషత్తులకు, పంచాయతీ సమితులకూ, గ్రామ పంచాయతీలకు ఇస్తున్నది. ఆ విధంగా అధికార వికేంద్రీకరణ జరిపి ప్రజానీకానికి చేయూత నిచ్చి మనం కొత్త పరీక్షలు చేస్తున్నాము. వాటికి మనం ప్రోత్సాహం ఇచ్చి ముందుకు తీసుకువెళ్లటానికి ప్రయత్నిస్తేనే చిన్న చిన్న పల్లెటూర్లలో యథార్థమైన స్వాతంత్ర్యం ఏర్పడుతుంది. కాని ఏ అభివృద్ధిని సాధించాలన్నా పన్నులు వేయవలసివుంటుంది. ఇతర దేశాలలోనివారు తమ అభివృద్ధికోసం ఎంతో శ్రమపడి, ఎంతో కష్టపడి ఎన్నో పన్నులు భరించుకొని దేశాన్ని ముందుకు తీసుకుపోవటానికి కృషిచేస్తున్నారు. రష్యాలో కాని, చైనాలో కాని పంచవర్ష ప్రణాళికలు అమలు జరపేటప్పుడు ఉపవాసాలు వుండి, రాత్రింబవళ్లు శ్రమపడి అభివృద్ధిని సాధించారు. ఆ విధంగా భారతదేశంలో అభివృద్ధిని సాధించాలంటే యిక్కడ కూడ అధికంగా పన్నులు వేసుకోవాలి. కొంతమంది ప్రభుత్వము అదనంగా పన్నులు వేస్తున్నది, ఇది అన్యాయమని, అంటున్నారు. ఇది అభివృద్ధి నిరోధకమైనమాట-మనం ముందు అభివృద్ధి కాకూడదన్నమాట. ఆ విధంగాఅయితే అభివృద్ధిని సాధించడానికివీలులేదు. ఏపన్నులైతే సక్రమంగా వేయబోతున్నదో వాటిని సక్రమంగా వినియోగించడానికి మన ప్రభుత్వము దానిపైన effective control ఉంచడానికి మార్గాలు సూచించి, ప్రభుత్వము చేయుచున్న కార్యకలాపాలు విజయవంతముగా చేయడానికి మన మందరము తోడ్పడాలి, కాని పన్నులు వేయకూడదు, ఇది అక్రమము, అన్యాయము అనిచెప్పడం మాత్రం బాగుండదు-దేశాభ్యుదయం కొరకు దేశభావి సంపద, ఉన్నతి కొరకు మన మందరము కలిసి కొన్ని కష్టాలు భరించి, అప్పులైన సరే చేసి, మనము మంచి మార్గాలలో పోయే దానికి ప్రయత్నించవలసి యుంటుది. తరువాత ప్రభుత్వము $17\frac{1}{2}$ కోట్లు అదనంగా పన్నులు వేయవలసి యుంటుందని గవర్నరుగారు చెప్పారు. దానిమీద చాలా మంది మిత్రులు ఏకాభిప్రాయానికి రాకపోవచ్చును. ఈ అదనపు పన్నులు వేయడం తప్పు అన వచ్చును. కాని యథార్థంగా వారు అనేది సత్యదూరము- వాళ్లు హృదయ పూర్వకముగా దేశాభ్యుదయానికి ఏకీభవిస్తారు. దేశము ముందుకు పోవాలంటే డబ్బు కావాలి. డబ్బు ఎక్కడనుంచి వస్తుంది, ప్రజలైన ఇవ్వాలి, లేకపోతె అప్పులైన తీసుకోవాలి, అప్పులు తీసుకోవడం అంత శ్రేయస్కరము కాదు. కాబట్టి శ్రమ యనక మనమంతా కలిసి రైతులకు నచ్చచెప్పి, మనం ముందుకు పోవాలంటె ఇప్పుడు యదార్థంగా కొన్ని పన్నులు అదనంగా భరించాలి. అప్పుడే ఈ పెద్ద పెద్ద కార్యక్రమాల పంచవర్ష ప్రణాళికలు అన్నీకూడా పూర్తిచేయ

గలుగుతాము. లేని పక్షమున మనము ఎన్నో కష్టాలు ఎదుర్కొనవలసి యుంటుంది. అయితే ఈ విధంగా ఒక ప్రక్కన పన్నులు వేయడం అన్యాయమని చెప్పడం, పన్నులు వేయనందువల్ల అభివృద్ధి కాకపోతె ఈ ప్రభుత్వము అభివృద్ధి నిరోధక మైన పనులు చేస్తున్నారు, దేశాన్ని ముందుకు తీసుకుపోవడం లేదని చెప్పుతూ చాలా అన్యాయం; కాబట్టి అన్ని పక్షాలవారు కూడా అదనపు పన్నులు వేసే టప్పుడు ప్రభుత్వానికి సహకరిస్తారని, ప్రజలకు నచ్చ చెపుతారని నేను విశ్వ సిస్తున్నాను. ఇతర దేశాలలో అవసరము వచ్చినప్పుడు, వారు పన్నులు వేసుకొంటారు. ఆ పన్నులు అభివృద్ధి చేసుకొనే దానికొరకు ఉపయోగించు కొంటారు. ధనాన్ని మనము ప్రోగుచేసుకొనేటప్పుడు practical గ ఎన్నో చిక్కులు వస్తాయి; ఆ ధనాన్ని, సముచితముగా వినియోగించే దానికి మనమంతా కంకణము కట్టుకొని ముందుకు పోవాలి; మన దేశములో, సామాన్యముగా నూటికి 80 మంది రైతులే వున్నారు; ప్రధాన వృత్తి వ్యవసాయమే కాబట్టి వ్యవసాయోత్పత్తిని ఎంత పెంచుకొంటె అంత లాభము. రెండవ పంచవర్ష ప్రణాళికకు పూర్వం మనం వ్యవసాయ పదార్థాల ఉత్పత్తిలో 32 per cent పెంచుకొన్నాము; మళ్లీ ఆహార ధాన్యాల ఉత్పత్తిలో 32 per cent అభివృద్ధిని సాధించ గలిగాము. కాని ఎంత అభివృద్ధిని సాధించగలిగినా దిన దినానికి అభివృద్ధి చెందుతున్న జనాభాకు తగినంత ఆహార ధాన్యాలు, వ్యవసాయ పంటలు తెచ్చుకోవడంలేదు. 250 కోట్లు విలువగల 60 లక్షల టన్నుల ఆహారధాన్యాలను మనము బయట దేశంనుంచి దిగుమతి చేసుకొన్నాను. రెండవ పంచవర్ష ప్రణాళికలో 660 కోట్ల వ్యయంతో 160 లక్షల టన్నుల ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవలసి వచ్చింది. అంతేగాక మరి 200 కోట్ల విలువగల ముడి ప్రత్తిని కూడా మనం దిగుమతి చేసుకొన్నాము. జనుము కూడా 30 కోట్ల విలువగల జనుమును మనము దిగుమతి చేసుకోవలసి వచ్చింది. ఈ విధముగా మన డబ్బు కోటానుకోట్లు బయట దేశాలకు పోతున్నది. దానివల్ల మన దేశానికి పేదరికము పెరిగిపోతుంది. ఈ విధంగా ఎన్ని సంవత్సరాలవరకు మన ఆదాయాన్ని ఇతర దేశాలపాలు చేయవలెనో ఈ విషయము చాలా తీవ్రంగా మనం ఆలోచించవలసి యుంటుంది. బయట దేశాలకు పోతున్న ఈ ధన ప్రవాహాన్ని ఎదుర్కోవాలంటె, మనమంతా సమిష్టిగా ప్రయత్నంచేసి ఆహార ధాన్యాల కొరతను లేకుండా పూర్తిచేయాలి. ఫోర్డ్ ఫౌండేషన్ వాళ్లు, కొంతమంది నిపుణులు అందరు భారత ప్రభుత్వానికి కొన్ని సూచనలు సమర్పించారు. ఆహారాభివృద్ధికి, లేక వ్యవసాయ పంటల అభివృద్ధికి మనము గట్టిచర్య తీసుకోక పోయినట్లయితే, చాలా క్లిష్టతరమైన పరిస్థితులు ముందు ఏర్పడ బోతున్నాయని వారు ఖచ్చితంగా చెప్పారు. భారతదేశము ఇటువంటి పరిస్థితిని ఎదుర్కొనవలెనంటె మన ధాన్యాగారము మరీ సంవృద్ధిగా ఉండాలి. ప్రత్యేకంగా ఆంధ్రదేశము భారతదేశము యొక్క ధాన్యా గారమని పేరు ప్రతిష్ట గలదు. ఇది భారతదేశానికంతా సరిపోయేటంతటి పెద్ద ధాన్యాగారమని మనము రుజువు చేసుకొంటున్నాము. వ్యవసాయ ఉత్పత్తులలో, వరిపంట చూచినట్లయితే, ఎకరాకు 12 వేల పౌన్లు వరకు పండిస్తున్నాము. అదే విధంగా పొగాకు, ఆముదాలు ఇతర పంటలన్నీకూడా భారతదేశములో ఏ

ప్రాంతములోకూడా పండించేదానికంటె అధికంగా పండిస్తున్నాము. పండ్ల విషయములోకూడా మనము చాలా ముందుగానే ఉన్నాము. ఈ ఆహారకొరతను తీర్చడానికి, ఎక్కువగా పంటలు పండించడానికి మన ఆంధ్రదేశము చాలా నిదర్శనంగా ఉన్నది. పంటల విషయంలో, ప్రత్యేకంగా ఫ్రాన్సు, ఆస్ట్రేలియా, అమెరికా, ఇంకా కొన్ని ఇతర దేశాలలో, అక్కడ ఎన్నికలు వచ్చినప్పుడు, ముఖ్యంగా ఫ్రాన్సులో Election crop No. 1, Election crop No. 2, Election Crop No. 3, అని వాళ్లుదానికి ఒక priority, ఇచ్చి ఆ పంటకు ఎంత విలువ ఉన్నదో దానిని ఏ విధముగా మనము అభివృద్ధి పరచగలుగుతామో, అక్కడి ప్రభుత్వానికి, అక్కడి ప్రజలు, అక్కడి వోటర్లు సూచిస్తారు. ఆ సూచనల ప్రకారంగా ఆ ప్రభుత్వము తమ పాలసీలను నిర్ణయించు కొంటుంది. ఆ విధంగానే మనముకూడా చేయకపోతే, మన దేశములో అభివృద్ధి కుంటుపడి పోతుంది, కాబట్టి మనమంతా కూడా వ్యవసాయాన్ని అభివృద్ధి పరచడానికి ఎన్నో విధాల ప్రయత్నం చేయవలసి యున్నది. ఇక్కడ మనకు ఒకటి ఉన్నది. మన రైతుకు విశ్వాసములేదు; తన పంటలకు సరియైనధర లభిస్తుందనే నమ్మకములేదు. దానికి మన ప్రభుత్వము guarantee ఇవ్వడం లేదు. United Kingdom అనండి, కెనడా అనండి, ఆస్ట్రేలియా అనండి, అమెరికా అనండి, మరి ఇతర దేశాలు అనండి, వారు ఒక సంవత్సరం ముందే పంటలకు విలువ నిర్ణయిస్తారు, అది రైతులకు గిట్టుబాటుగా ఉన్న పక్షములోనే రైతులు దానిని పండిస్తారు, కాని భారత దేశములో ఉన్న రైతు ఎంత ప్రయత్నం చేసిన, ఎంతపంట పండించినా, వారికి సరియైన గిట్టుబాటుగా ఉండే ధరలు లేకుండా పోతున్నాయి. కాబట్టి ఆహార పంటలు ఎంత అవసరమో అంత పండించలేక పోతున్నారు, పంటలు తగ్గిపోతున్నవి. ఆహారకొరత తీరకుండాఉన్నది. రైతులు incentive ఉన్నట్లయితే ఇంకా ముందు పోవడానికి వీలుంటుంది, మన ప్రభుత్వము రైతులకు ఏదో సహాయం చేస్తున్నది గాని, అది సంతృప్తికరముగాలేదు. రైతులు ఎక్కువగా పండించేదాని కొరకు, వారికి ఇంకా ఎక్కువ సౌకర్యాలు కలుగ జేయవలసిన అవసరమున్నది. గ్రామీణ ప్రజలయొక్క పరిస్థితులను బాగుచేయడానికి పథకాలను ఎన్నో మనం అమలు చేస్తున్నాము. మనకు ప్రత్యేకంగా ఈ క్రిష్ణా, గోదావరి ఇంకా ఇతర నదులలో చాలా నీళ్లు దొరుకుతున్నాయి. వాటిని వాడుకొనే విషయములో విపరీతమైన పరిణామాలు రాకుండా చేసుకోవాలి. 15 కోట్ల ఎకరాల అడుగులను మనము వినియోగించుకోవాలి. కాని, 260 లక్షల ఎకరాల అడుగులు మనకు ఉన్నాకూడా, మనం ఏమీ వాడుకోవడం లేదు. మన పరిస్థితిని బట్టి, మనము 7 కోట్లు ఎకరాల అడుగులను వాడుకోవచ్చును. కాని, కృష్ణా, గోదావరి నదీజలాల విషయమై, ఏ కమీషన్ అయితే నిర్ణయించబడిందో, వాళ్ల ధోరణి ఎట్లా ఉంటుందోచూచి, వారి ధోరణి మనకు అనుకూలంగా ఉండే విధంగా చేయడానికి మన ప్రభుత్వము గట్టి ప్రయత్నం చేయవలసి యున్నది. ప్రత్యేకంగా సంజీవరెడ్డిగారి నాయకత్వమున ఇతర మంత్రులు, ప్రతి పక్ష నాయకులందరుకూడా ఇందుకు సహకరించి ఈ గుల్హాతీ కమీషన్ తీర్పు మనకు అనుకూలంగా లాభకరంగా ఉండే విధంగా మార్చుకొనేందుకు గట్టి ప్రయత్నంచేసి తీరవలెను. అప్పుడే మనయొక్క నీటి కొరత తీరుతుంది. అప్పుడే

ఆహార ధాన్యాలను ఎక్కువ పండించగలుగుతాము. అటు పోచంపాడు ప్రాజెక్టు అనండి, నాగార్జున సాగర్ అనండి, లేక వంశధార అనండి, ఇవన్నీకూడా సంతృప్తికరంగా చాలా త్వరగా పూర్తి కాకపోతె, మన దేశానికి ప్రత్యేకంగా తెలంగాణాలో పోచెంపాడు ప్రాజెక్టు రాకపోతే, ఇక్కడి పరిస్థితి నిర్జీవం అయిపోతుంది. కాబట్టి అటువంటి పరిస్థితులు రాకుండా మనమందరము కూడా మనం ప్రభుత్వముతో ఏకీభవించి గట్టి పోరాటం లేవదీసి, కేంద్రప్రభుత్వము, గుల్హాతీ కమీషన్ మనకు అనుకూలంగా ఉండేటట్లు చేయడానికి, అన్ని statistics, ఇతర విషయాలు వారికి చూపించి, నచ్చచెప్పి మనము సాధించుకోవాలి. నీటివసతే కాకుండా, ఎరువులు కూడా మనకు అవసరం. రైతులకు సరిపోయే టంత ఎరువులు లభించడం లేదు. అందుకనే మన ప్రభుత్వము కొత్తగూడెము లోను, విశాఖపట్టణంలోను, రెండు ఎరువుల ఫ్యాక్టరీలను ప్రయివేటు రంగములో ఏర్పాటుచేయించి, వాళ్లకు అన్ని విధములా సౌకర్యములు కలుగ జేస్తున్నారు.

Rural electrification కు అదనంగా 3 కోట్లు తెలంగాణా ప్రాంతానికి యిచ్చుటవల్ల చాల లాభం చేకూరుతుంది. Rural electrification—యిప్పుడున్న పద్ధతి అసంతృప్తిగా ఉన్నది. ఇది ఎక్కువగా వ్యవసాయ పనులకు వినియో గించుటకు యివ్వాలని electricity Department కు ఉత్తర్వులు పంపాలి. వ్యవసాయాభివృద్ధికి, గ్రామీణ ప్రాంతంలో పరిశ్రమాభివృద్ధికి ఎక్కువగా వినియోగించేట్లు ప్రయత్నం చేయాలి. దేశం అంతటా విద్యుచ్ఛక్తిని విస్తరింప జేసే దానికంటె intensive గా 100 గాని, 50 గాని గ్రామాలు తీసుకొని అక్కడ విద్యుచ్ఛక్తి యిచ్చి electricity వల్ల వ్యవసాయానికి ఎంత లాభమున్నదో రైతులకు నచ్చచెప్పాలి. వ్యవసాయాభివృద్ధికి, వ్యవసాయానికి సంబంధించిన పరిశ్రమల అభివృద్ధికి విద్యుచ్ఛక్తి చాల అవసరంగా యున్నది. తెలంగాణాలో చాలచోట్ల పెద్ద పెద్ద ప్రాజెక్టులకు అవకాశం లేకపోవచ్చును. అటువంటిచోట్ల బావులక్రింద వ్యవసాయం చేసే అవకాశాలున్నవి. అయితే ప్రభుత్వం బావుల కొరకు యిచ్చేడబ్బుకు సంబంధించి కొన్ని చిక్కులు వస్తున్నవి. పెద్ద పెద్ద ప్రాజెక్టులకు ఖర్చు చేసే డబ్బుకు returns 10 సం॥ల లోపల తిరిగి రావాలని అనుకొంటున్నాము. అదే సిద్ధాంతంపైన, నిష్పత్తిపైన రైతుకు వ్యవసాయాభి వృద్ధికి డబ్బు అడ్వాన్సు చేస్తే యదార్థంగా రైతుకు లాభం కలుగుతుంది. వ్యవసాయం వృద్ధిచెందితేనే దేశంలో దారిద్ర్యం అనేది లేకుండ పోతుంది. రైతు దెబ్బతింటె దేశం లేదు. రైతు బాగుపడితేనే దేశం ఉంటుంది. చాల మంది సభ్యులు వ్యవసాయ కుటుంబముల నుంచి వచ్చినవారున్నారు. వారంతా రైతుయొక్క క్షేమానికి శ్రద్ధ వహించి, వారియొక్క అభివృద్ధికి అందరు ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. రైతుకు కావలసిన వ్యవసాయ పరికరాలు, కీటక నివారణ ఔషధాలు, ఎరువులు, కో ఆపరేటివ్ సొసైటీల ద్వారా యింకా యితర సౌకర్యాలు అన్నీ కలుగజేసి ఉత్సాహంతో రైతు ముందుకు పోయేట్లు ప్రభుత్వం ప్రయత్నం చేయాలి. అదేమీ చేయకుండ ధరలు అదుపులో పెట్టాలని చెప్పినంత మాత్రాన రైతుకు ఉల్లాసం ఉండదు.

రైతుకు అండదండగా ఉండి అన్ని విధాల సౌకర్యాలు కలుగజేసి వారి పంటలకు తగిన ధరలు వారికి అందేట్లు ప్రయత్నం చేయాలి. భారతందేశంలో రైతులు పెద్ద సంఖ్యలో ఉన్నారు. వారు దెబ్బతింటే భారత దేశమే దెబ్బతింటుంది. వారు పండించే పంటలకు సరైన ధరలు వచ్చేట్లు చూడాలి.

ప్రజాస్వామ్య వికేంద్రీకరణ విషయంలో నేను చెప్పాను. మనమందరం కలిసి గట్టి పునాదులపైన పెద్ద భవనాన్ని నిర్మాణం చేసుకొంటేనే రైతుల యొక్క, ప్రజలయొక్క శ్రేయస్సు ఆధారపడి యుంటుంది. అనుభవం లేక తప్పులు చేస్తే, తప్పులు దిద్దుకోవచ్చును. మనవారే తప్పులు చేసిందని కప్పి పుచ్చుకొనుట ధర్మంకాదు. తప్పులు దిద్దుకొనుటకు ముందుకు రావాలి.

పల్లెలలో ప్రజలు పూరిగుడిసెలలో ఉంటారు. అవి తేలికగా అగ్ని ప్రమాదానికి గురిఅయి తగలపడి పోతుంటాయి. Fire Brigade ఉన్నా లాభం లేదు. Fire-proof ఇండ్లు కట్టించాలి. ఇల్లు తగులపడితే రైతు సర్వనాశనం అవుతాడు. Fire-proof ఇండ్లు చౌక ధరలకు కట్టించేందుకు ఇంజనీర్లు సలహా యివ్వాలి. లేనిచో గ్రామాలకు గ్రామాలు విధ్వంసం అయిపోతున్నాయి. కనుక అగ్నిప్రమాదాలనుంచి రక్షించటానికి వీలుగానూ, అంతేగాక చౌకధరలకు కట్టించేందుకున్నూ, టెక్నికల్ సిబ్బందిని సిద్ధముచేసి గ్రామ గ్రామానికి వెళ్ళి ప్రజలకు సూచనలు యిచ్చి ఆ విధంగా ప్రజలకు సహాయపడతారని ఆశిస్తున్నాను.

గవర్నరుగారి అడ్రెసులో యింకా ఆశాజనకమైన విషయాలున్నవి. పారిశ్రామికవృద్ధిని గురించి విద్యాభివృద్ధిని గురించి చెప్పారు. ఉర్దూ, హిందీ, తెలుగు భాషలయందు చూపిస్తున్న శ్రద్ధ చాల సంతోషించదగినది. ప్రభుత్వం మనందరి సహకారంతో ఎన్నిపనులైనా చేయగలుగుతుంది. ఇప్పుడు గవర్నరు గారి అడ్రెసుమీద ప్రవేశపెట్టిన అభినందన తీర్మానాన్ని బలపరుస్తూ అందరూ దీనిని ఏకగ్రీవంగా బలపరచాలని కోరుతూ నాకు యీ అవకాశం యిచ్చినందులకు స్పీకరుగారికి ధన్యవాదములు అర్పిస్తున్నాను.

Announcement

re: *Panel of Chairmen.*

Mr. Speaker:— I am nominating the following members to form the panel of Chairmen.

1. Sri K. Punnayya.
2. Mrs. Roda Mistry.
3. Sri P. Sivayya.
4. Sri Simhadri Jagannadham.

Motion on Address by the Governor.

* శ్రీ *వి. సుందరయ్య* :— అధ్యక్షా, గవర్నరుగారి ఉపన్యాసానికి అభినందనలు తెలియజేస్తూ యింతకు ముందు మాట్లాడిన యిద్దరి సభ్యులతో నేను ఏకీభవించజాలనందుకు విచారిస్తున్నాను. మన ప్రాచీన భారతదేశములోని ప్రజాతంత్రము బాగా వేర్లు పాతుకుపోయిందని గవర్నరుగారి ఉపన్యాసములో ఉన్నది. ఎన్నికల గురించి నా ఉపన్యాసములో చివరకు చెపుతాను. పోయిన

ఎన్నికలలో జరిగిన విధానాన్నిబట్టి, దానిలో ప్రభుత్వ జోక్యాన్నిబట్టి చూస్తే ప్రాచీన భారతదేశములో ఉండిన ప్రజాతంత్రానికి కూడ ప్రమాదం ఏర్పడినదని గుర్తించవలసిన సందర్భంలో, పునాదులు యింకా గట్టిపడినవని గవర్నరుగారు ఏ రీతిగా చెప్పినారో ఆశ్చర్యంగా ఉన్నది. ఏమైనప్పటికీ మరొక అయిదేండ్ల పాటు కాంగ్రెసు అధికారంలో ఉండబోతోంది. అందుచేత యీ ఎన్నికలనుంచి నేర్చుకునే పాఠాలు— యీ ఎన్నికలు శాంతంగా, సవ్యంగా జరిగాయని, భారతదేశంలో ప్రజాతంత్ర పునాదులు బలపడినాయనే ఆత్మ సంతృప్తితో యీ శాసనసభా వేదికమీద చెప్పుకుంటే చెప్పుకోవచ్చునుగాని వాస్తవ పరిస్థితులు కాంగ్రెసు ప్రభుత్వం, కాంగ్రెసు పార్టీకూడ గుర్తించి, అటువంటి పొరపాట్లు ఇకముందు జరగకుండ జాగ్రత్తగా మెలగితేనే ప్రజాతంత్రం భారత దేశంలో నిలబడుతుందిగాని, లేకపోతే ప్రమాదం ఏర్పడుతుందని చెప్పవలసియుంటుంది. ఎలెక్షన్స్ విషయం ఆఖరుకు తీసుకుంటాను. ముందే తీసుకుంటే తర్జనభర్జనలు రావచ్చును. ఈ తర్జనభర్జనలతో యీ రోజునే యీ సమస్య తేలితే నాకు అభ్యంతరం లేదు, గాని అయిదేండ్లపాటు కాంగ్రెసు ప్రభుత్వం ఉంటుంది. ఆంధ్ర ప్రదేశ్‌లో కూడ ఏ ఏ కార్యక్రమములు చేయవలసి యుంటుందనేది ముందు చెప్పి దానితరువాత, ఎన్నికలలోని అక్రమ చర్యలగురించి తీసుకుంటే మంచిదని ఆఖరుకు తీసుకొంటున్నాను. మొదటి సంవత్సరం 48 కోట్ల రూపాయలు ప్లానింగ్‌లో ఖర్చు పెట్టామని, చాల జాగ్రత్తగా దానిని అమలు జరుపుతున్నామని గవర్నర్‌గారు చెబుతూ, అందుకు తమ సంతృప్తిని వెల్లడించారు. గత రెండు పంచవర్ష ప్రణాళికలలో కేంద్రం పరిశ్రమలకు మొత్తం భారత దేశంలో 1126 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టగా, మన ఆంధ్ర ప్రదేశ్‌లో కేవలం 11 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టింది. జనాభా ధామాషా ప్రకారం చూస్తే కేంద్రం మన రాష్ట్రములో పరిశ్రమలకై 114 కోట్లు ఖర్చు పెట్టవలసి ఉండగా, కేవలం 11 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టింది. పాత బకాయి-ఇప్పుడు ఇవ్వవలసింది కలిపి మొత్తము 100 కోట్లు అయినా, కేంద్రం మనకు భారీ పరిశ్రమల కొరకు ఖర్చు పెట్టవలసి ఉన్నది. దానిని గురించి గవర్నర్ ఉపన్యాసంలో ఎక్కడా లేదు. కేంద్రం ఇచ్చిన దానితోనే మన ప్రభుత్వం సంతృప్తి పడే రీతిగా గవర్నర్ ఉపన్యాసం ఉన్నది. మన ప్రణాళిక 305 కోట్ల రూపాయలకు ఉన్నది; అందులో కేంద్ర ప్రభుత్వం నుండి 200 కోట్ల రూపాయలు వస్తాయి; మొదటి సంవత్సరం 45 కోట్ల రూపాయలు ఖర్చు చేశామని గవర్నర్ గారు ఎంతో సంతృప్తి వెల్లడించారు. ఈ రెండవ సంవత్సరంలో రాష్ట్రం కేంద్రం కలిపి 53 కోట్లు కేటాయించ బోతున్నట్లు పత్రికల ద్వారా తెలుస్తున్నది. అంటే, మొదటి రెండేళ్లలో 100 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టబోతున్నారన్నమాట. మిగిలిన మూడేళ్లలో 200 కోట్లు ఖర్చు పెట్టవలసి ఉంటుంది. మూడేళ్లలో 200 కోట్లు ఖర్చు పెట్టాలంటే-సంవత్సరానికి 70 కోట్లు ఖర్చు పెట్టవలసి ఉంటుంది. మొదటి సంవత్సరాలలో తక్కువ ఖర్చు పెట్టి-నిద్రపోయి-ఆఖరు సంవత్సరాలలో ఎక్కువ ఖర్చు పెట్టినందువల్ల లాభం లేదు. అసలే మనకు ప్లానులో తక్కువ కేటాయించటం జరిగింది. మనకు అన్యాయం జరిగిన ప్లానులో కూడ మొదటి రెండు సంవత్సరాలు తక్కువ

ఖర్చుపెట్టి, ఆఖరు మూడు సంవత్సరాలలో ఆ మొత్తం డబ్బు అంతా త్వరత్వరగా ఖర్చు పెడతామంటే ఆ పనుల నిర్వహణ సక్రమంగా లేక, చాల డబ్బు దుర్వినియోగమయ్యేదానికి అవకాశం ఉంటుంది. కాబట్టి మన రాష్ట్రంలో ప్లానింగ్ క్రింద ఖర్చు పెడుతున్న విధానం సంతృప్తికరంగా లేదని చెప్పవలసి వస్తున్నది. ప్రధాన కార్యదర్శి అధ్యక్షత క్రింద ఇవాల్యుయేషన్ కమిటీ వేశామన్నారు. ప్రభుత్వానికి ఎంతసేపటికీ పాత దృక్పథం తప్పితే కొత్త దృక్పథం లేదు. ప్లాన్ సక్రమంగా నడుపుతున్నదీ లేనిదీ తనిఖీ చేయవలసింది ప్రభుత్వ ఉద్యోగస్తులా ? ప్రభుత్వ ఉద్యోగస్థులు సక్రమంగా ప్లాన్ నడుపు తున్నదీ లేనిదీ తనిఖీ చేయవలసింది శాసనసభ. శాసన సభ తరఫున ప్రతినిధు లెవరూ అందులో లేకుండా, కేవలం ఉద్యోగస్థులతో ఇవాల్యుయేషన్ కమిటీ వేసి, అది ఒక ఘన కార్యంగా గవర్నర్ గారు చెప్పడంలో అర్థం మాకు కనుపించుట లేదు. శాసన సభ్యుల విధి, శాసన సభ కార్యక్రమాల విషయం చూసినపుడు యీ శాసన సభ ఏదో 100 రోజులు ఇక్కడ సమావేశము అవటము తోటి కాదు. పది మంది మెంబర్స్‌తో, ప్రతి డిపార్టుమెంట్‌కు ఒక ఎడ్వయిజరీ కమిటీ (ఆ డిపార్టుమెంట్‌కు సంబంధించిన సమస్యలన్నీ క్షుణ్ణంగా పరిశీలించి, చర్చించి, తగు సలహాలివ్వడానికి) ఏర్పాటు చేయవలసిందిగా యీ ప్రభుత్వానికి మేము గత నాలుగైదేళ్లుగా చెబుతున్నాము. కాని ప్రభుత్వం ఇంతవరకు దానిని గురించి ఎటువంటి నిర్ణయము చేయలేదు. మన రాష్ట్రములో పారిశ్రామిక రంగంలో గత ఐదేళ్లలో ఎటువంటి అభివృద్ధి జరగలేదు. ఇదివరకు శాంక్షన్ చేసిన పరిశ్రమలు కూడ ఎంతవరకు అమలుజరుగుతాయోననే అనుమానం ఉన్నది. "రెండు ఎరువుల ఫ్యాక్టరీలు; మందుల ఫ్యాక్టరీ; హెవీ ఎలక్ట్రికల్స్ శాంక్షన్ చేశాము" అని చెబుతూ, ఇంకా ఏవో చిన్నచిన్న పరిశ్రమలు శాంక్షన్ చేశామని చెప్పి తమసంతృప్తిని ప్రకటించారు. అవి ఎంతవరకు అమలు జరుపుతారో తెలియదు. వాగ్దానాలు మాత్రం చేస్తారు. అవి అమలు మాత్రం జరపరు. రెండు ఎరువుల ఫ్యాక్టరీలు ఎప్పుడు ఏర్పడుతాయి? అవి అసలు ఏర్పడుతాయా? వెనక్కు పోతాయా? ఈ ఐదేళ్ల లోపల యీ హెవీ ఎలక్ట్రికల్స్, డ్రగ్స్ ఫ్యాక్టరీ ఏర్పడుతాయా? లేదా? అవి పూర్తిగా అమలు జరుపుతారా? లేక పునాదులు వేసి, కొంతవరకు పెంచి ఆపు చేస్తారా? ఇప్పుడు అంగీకరించిన పరిశ్రమలను వెంటనే నెలకొల్పటమే గాకుండా, మన కవసరమైన చిన్న, పెద్ద పరిశ్రమలన్నింటిని కేంద్ర ప్రభుత్వంతో గట్టిగా దెబ్బ లాడి సాధించ వలసి ఉన్నది. కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రంలో ఇనుము ఉక్కు ఫ్యాక్టరీ స్థాపించాలని కోరుతూ గత పర్యాయము మన శాసనసభలో ఏకగ్రీవంగా తీర్మానము చేశాము. దానిని యీ ప్లానులోనే చేర్పించటానికి మనం ప్రయత్నం చేయవలసి ఉంటుంది. చిన్న ప్రాతిపదికపైన అయినా ఐరన్ అండ్ స్టీల్ ఫ్యాక్టరీని మన రాష్ట్రంలో సాధించటానికి ప్రయత్నం చేయాలి. ఐరన్ అండ్ స్టీల్ ఫ్యాక్టరీ కొరకు మద్రాసు రాష్ట్రం తీవ్రంగా కృషిచేస్తోంది. భారీ ఎత్తున లార్జ్ స్కేల్‌లో ఐరన్ అండ్ స్టీల్ ఫ్యాక్టరీ కాకపోయినప్పటికీ చిన్న ఫ్యాక్టరీని అయినా తర్వాత క్రమేపి అభివృద్ధి చేసుకొనేదానికి వీలుగా ఇక్కడ ఆరంభించ టానికి ప్రభుత్వం గట్టిగా కృషి చేయవలసి ఉన్నది.

మన రాష్ట్రమునకు విద్యుచ్ఛక్తి అత్యంత అవసరం. చుట్టు ప్రక్కల రాష్ట్రాలు కల్పిస్తున్న చిక్కుల వల్ల, కేంద్ర ప్రభుత్వము వారు చూపుతున్న నిర్లక్షం వల్ల, మనం ఆరంభించదలచుకొన్న పవర్ ప్రాజెక్టులను వేటినీ కూడ ఆరంభించలేకపోతున్నాము. శ్రీశైలానికి అదేగతి పట్టింది. అప్పర్ సీలేరుకు అదేగతి పట్టింది. థర్మల్ స్టేషన్సు వెనువెంటనే ఆరంభించి, విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేసుకొనుటకు మనకు కావలసినంత బొగ్గు ఉన్నది. కొత్తగూడెం-రామగుండం స్కీమ్సు ఎక్స్టెండ్ చేయటంతో బొగ్గు ఉత్పత్తి పెరుగుతుంది. కొత్తగూడెం లోనే ఒక లక్షా 25 వేల కిలోవాట్లతో ఆరంభించిన దానిని ఐదు లక్షల దాకా చేసే దానికి ప్రయత్నం చేస్తున్నట్లు పత్రికలలో చూస్తూన్నాము. మనకు ఉన్న బొగ్గును ఉపయోగించి మన ఆంధ్రదేశానికి కావలసిన విద్యుచ్ఛక్తి ఉత్పత్తికై ప్రయత్నింపవలసి ఉంటుంది. ఇతర రాష్ట్రాలతో ఎటువంటి పేచీలు లేకుండానే యీ ఐదేళ్లలో మనం థర్మల్ స్టేషన్స్ అన్నీ ఏర్పాటు చేసుకొని పదిలక్షల కిలో వాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేసుకొనే దానికి అవకాశం ఉన్నది. ఇప్పుడు బొగ్గు 26 లక్షల టన్నుల నుండి 50 లక్షల టన్నుల వరకు ఉత్పత్తి అభివృద్ధి చేస్తామన్నారు. 50 లక్షల టన్నులే కాదు. కోటి టన్నుల బొగ్గు ఉత్పత్తి చేస్తే వీటన్నింటిని చేయడానికి అవకాశం ఉంటుంది.

రోడ్ రవాణా, రైల్వేల సమస్య ఉన్నది. రోడ్ రవాణా గురించి ఎన్నికల సందర్భములో అనేక వదంతులు వ్యాపించాయి. బస్సు ట్రాన్సుపోర్ట్ ఓనర్సు చాల బలిష్టమైన పలుకుబడి కలిగిన వ్యక్తులు అవటం చేత బస్సు రవాణా జాతీయాన్ని వాయిదా వేయించాలని చూస్తున్నట్లు పత్రికలలో వార్తలు వచ్చాయి. రోడ్ ట్రాన్స్‌పోర్ట్‌ను నేషనలైజ్ చెసే కార్యక్రమాన్ని వాయిదా వేయటానికి వీల్లేదు. ఇది వరకు 1965 ఆఖరుకు నేషనలైజేషన్ కార్యక్రమం పూర్తి చేస్తామన్నారు. రాబోయే రెండేళ్లలోపలే ఆ కార్యక్రమం పూర్తి చేయాలనేది మా యొక్క డిమాండ్. ఆ విధంగా చేస్తే బస్సు ఓనర్సు పలుకుబడి ఉపయోగించి జాతీయకరణ కార్యక్రమం వాయిదా వేయిస్తారేమోననే అనుమానం ప్రజలలో లేకుండా పోతుంది. దానివల్ల ప్రభుత్వానికి కూడ అధికంగా ఆదాయము వచ్చే దానికి అవకాశం కలుగుతుంది. రోడ్ ట్రాన్స్ పోర్ట్ కార్పొరేషన్ నిర్వహణలో అనేక అవకతవకలు జరుగుతున్నవి. ప్రయాణీకుల యిబ్బందులు ఎక్కువవు తున్నవి. ఆ లోపాలను సరిచేసుకోవచ్చును. ఆ బస్సు ట్రాన్స్‌పోర్టును త్వరగా జాతీయం చేయటానికి ప్రభుత్వం పూనుకోవాలని కోరుతున్నాను. ఆంధ్ర ప్రదేశ్ నుండి పోతున్న రైల్వే మార్గాలన్నింటికీ ఒకే జోన్ ఏర్పాటుచేయాలని మేము పదేపదే కోరుతున్నాము. వాల్తేరు డివిజన్, గుంతకల్లు డివిజన్, బెజవాడ డివిజన్, సికింద్రాబాద్ డివిజన్ వీటన్నింటినీ కలిపి ఒక ప్రత్యేక జోన్ ఏర్పాటుచేయాలని కోరుతున్నాను. రైల్వేల ఎడ్మినిస్ట్రేషన్ దృష్ట్యా చూసినా, ప్రయాణీకుల సౌకర్యాల దృష్ట్యా చూసినా, రవాణా సౌకర్యాల దృష్ట్యా చూసినా ఇది చాల అవసరము. అందుకు యీ ప్రభుత్వం గట్టిగా కృషి చేసి సాధిస్తుందని ఆశిస్తున్నాను. కొత్త రైలుమార్గాలు వేయ వలసిందిగా కోరుతూ మన ప్రభుత్వం గత పది ఏళ్లుగా కేంద్రానికి పిటీషన్స్ పెట్టుకొంటున్నప్పటికీ, కేంద్రం మొండిచేయి చూపిస్తున్నది. కనీసం ఒకటి రెండు

ముఖ్యమైన రైలు మార్గాలనైనా—ఖాజీపేట నుండి నాగార్జునసాగర్ మీదుగా ఒంగోలుకు గాని, గూడూరుకు గాని ఒక రైలుమార్గము; హైదరాబాదు నుండి కరీంనగర్ మీదుగా రామగుండంకు మరొక రైలు మార్గము, యీ రెండు మార్గములనైనా—వెనువెంటనే వేయటానికి మన ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై వత్తిడితెచ్చి, గట్టిగా కృషిచేస్తారని ఆశిస్తున్నాను.

చేనేత పారిశ్రామికుల పని ఎప్పటిలాగానే ఉంది. వారికి సహకార సంఘాలు ఏర్పాటుచేసినా, వారి సమస్య పరిష్కారం కావటం లేదు. చేనేత నూలు ధరలు విపరీతంగా పెరిగిపోతున్నవి. వారికి నూలు ఇంకా చౌక ధరలకు ఇచ్చి, వారు తయారుచేసిన గుడ్డను ప్రభుత్వమే బాధ్యత తీసుకొని అమ్మే రీతిగా ప్రయత్నం చేయాలి, సహకార సంఘాలకు వదిలేస్తే, వారు అమ్మే స్థితిలో లేరు. చేనేత పారిశ్రామికులంతా నష్టపడు తున్నారు. ఇన్ని గజాలగుడ్డ తయారుచేస్తే, ఇంత ఆదాయం వచ్చేలా చూస్తామని వారికి ప్రభుత్వం గ్యారంటీ ఇవ్వవలసి ఉంటుంది. వారు తయారుచేసిన గుడ్డ అమ్మే బాధ్యత ప్రభుత్వము తీసుకొనవలసి ఉంటుంది. అప్పుడే వారి సమస్య పరిష్కారం అవుతుంది. ఆ విధంగా చేస్తారని ఆశిస్తున్నాను.

లెదరు బోర్డు పెట్టారు. లెదర్ బోర్డ్ పెట్టి, కొంతమందికి ట్రయినింగ్ ఇచ్చినంతమాత్రమున లాభం లేదు. ట్రయనింగ్ పొందిన వారికి శాశ్వతమైన వృత్తి కల్పించటానికి ప్రయత్నం చేయాలి. అంతేగాని వారికి ట్రయనింగ్ ఇచ్చి, తర్వాత మిగతి మీరు చూసుకోండి అంటే ప్రయోజనం లేదు. ఆ విషయంలో కూడ ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను.

ఇంకా యితర చిన్న పరిశ్రమలు వున్నాయి. 'సహకార సంఘాలు' అనే పేరుతో అవి నడుస్తున్నాయి. కాని, పబ్లిక్ అక్కౌంట్సు కమిటీ రిపోర్టు చూసినట్లయితే దీనిలో పెట్టిన డబ్బుమాత్రం మాయం అయిపోతున్నట్లు తెలుస్తుంది. మంగళగిరి పానకాలస్వామికి అందించే పానకంవలె అయిపోతున్నది. ఈనాడు ఏ చిన్న పరిశ్రమ కూడా తనకాళ్ళపై తాను నిలబడే స్థితిలో లేదు. ఏ కొద్దిమందితప్ప ఆయా పరిశ్రమలలోవుండేవారికి శాశ్వితమైన వృత్తి కల్పించే పరిస్థితికూడా లేదు. దీనిని గురించి చిన్న పరిశ్రమల శాఖామంత్రిగారు శ్రద్ధ తీసుకుంటారని, వీటిలోని లోటుపాట్లని పరిశీలించి సరిదిద్దడానికి ప్రయత్నిస్తారని ఆశిస్తున్నాను.

ఈ సమయంలో మరికొన్ని పరిశ్రమల గురించి కూడా ఆలోచించవలసి వుంది. అందులో మత్స్య పరిశ్రమకూడా ముఖ్యమైనది. 'ఇంత ఉప్పు సరఫరా చేస్తున్నాం' అని చెబితే సరిపోదు. మనకు 600 మైళ్ళ కోస్తాతీరం వుంది, అనేక నదులున్నాయి, చిన్న చిన్న చెరువులు అనేకం వున్నాయి, రిజర్వాయర్లున్నాయి. వీటన్నింటిని వుపయోగించుకుని మత్స్యపరిశ్రమను అభివృద్ధి చేసుకొనవలసిన అవసరం వుంది. మత్స్య పారిశ్రామికుల జీవనానికి కావలసిన సదుపాయాలు చేయవలసివుంది. ఈ నాడు నేను ప్రభుత్వపు పాలసీలగురించి చెప్పడంతప్ప వివరాలలోనికి పోవడంలేదు.

అలాగే గీత పారిశ్రామికులున్నారు. గీత పరిశ్రమకు సంబంధించి తాటి బెల్లం తయారు చేయిస్తున్నాం, చక్కెర తయారు చేయిస్తున్నాం అనే స్కీములు గూర్చి మాట్లాడుతూవుంటారు. ఇవి నిరుపయోగమైనవనే విషయం ఎప్పుడో తేలిపోయింది. అంతేగాదు. ఈ రోజున ఆంధ్ర ప్రాంతంలోవున్నది చాలక మద్య పాన నిషేధాన్ని తెలంగాణా ప్రాంతానికి కూడా ప్రవేశపెట్టడానికి ఆలోచిస్తు నట్లు తెలుస్తున్నది. ఆర్థికమంత్రిగారు తల ఊపుతున్నారు. ఇది చాలా ప్రమాద కరమైన విషయమని మనవిజేస్తున్నాను. వారు 'లేదు' అంటున్నారు. అదే వారి హామీ అయితే నేను సంతోషిస్తాను. ఇది చాలా ప్రమాదకరమైన విషయమని మాత్రం మరొకసారి మనవిజేస్తున్నాను. మద్యపాన నిషేధాన్ని రద్దు చేయాలి. లేకపోతే అవినీతిని ప్రోత్సహించడం తప్ప మరొకటి కాదని మనవిజేస్తున్నాను. తప్పతాగి అందరూ చెడిపోవాలని ఏ పార్టీకూడ చెప్పదు. కాని మద్యపాన నిషేధంవలన ప్రభుత్వం సాధించ వలయుననుకుంటున్న ప్రయోజనం సాధించలేకపోతున్నది. దీనివలన ఇంటింటా సారా బట్టీలు తయారైనై. విప్పసారా తయారుచేయడం ఎక్కువైపోయినది. దీనివలన అవినీతి పెరిగిపోతున్నది. ప్రజల ఆరోగ్యం చెడిపోతున్నది. ప్రభుత్వానికి రావలసిన ఆదాయం రాకుండాపోతున్నది. ఒకవైపున అవినీతి పెరిగిపోతూ, మరొకవైపున ప్రభుత్వానికి వచ్చే ఆదాయం కూడ రాకపోతున్నప్పుడు యింక దీనివలన ప్రయోజనమేమిటని అడుగుతున్నాను. మద్యపాన నిషేధాన్ని తీసివేస్తే గీత కార్మికులు తమకు యిష్టంవచ్చిన చెట్లు గీసుకుని సారాతయారుజేసి అమ్ము కొని జీవించడానికి అవకాశముంటుంది, అవినీతి తగ్గిపోతుంది, ప్రభుత్వానికి ఆదాయం కూడ వస్తుంది. ఇందులో ముఖ్యమైనది అవినీతి తగ్గిపోతుంది. ప్రభుత్వం యీ విషయాన్ని ఆలోచించాలని కోరుతున్నాను. పార్లమెంటు స్పీకర్ అయిన శ్రీ అనంతశయనం అయ్యంగారు ప్రతియింట్లోనూ వెలసిన యీ బట్టీలను పరిస్థితిని గమనించి ఎందుకువచ్చింది, దీనిని రద్దుచేస్తే పోతుంది'అన్నారు. ఇది అవినీతికి దారితీస్తున్నది గనుక దీనిని రద్దు చేయడం చాలా మంచిదని చెబుతున్నాను. ఎన్నికలలో దీనిని పెద్ద ఆయుధంగా వుపయోగించుకుని యింకా యీ నాటకం ఆడడం ఎంతమాత్రం మంచిదికాదని చెబుతూ దీనిని వెంటనే రద్దు చేయవలసిందిగా మరొకసారి కోరుతున్నాను.

ఇంక, ఇరిగేషన్, నీటిపారుదల, విద్యుచ్ఛక్తికి సంబంధించిన విషయా లున్నాయి. కృష్ణా గోదావరి నదీజలాల సమస్య యింకా తేలలేదు. ముఖ్య మంత్రులు సమావేశమై దీనిని పరిష్కారం చేస్తారని పత్రికలలో వచ్చింది. అందుకువారు ఆవిధంగా పరిష్కరిస్తే అందుకు నా అభ్యంతరం ఏమీ లేదు. కాంగ్రెసు ప్రభుత్వం యీ పనిని ముందే చేసి వుండవలసింది. ఆ విధంగా గాకుండా గుల్హాతీ కమిషన్‌ను నియమించి తేలిపోని రచ్చ సాగించడం తప్ప మరొకటి చేయడం జరగలేదు. ఈ సమస్య తప్పక పరిష్కారం కావాలి.

(Sri S. Jagannadham in the Chair)

అయితే 51వ సంవత్సరములో జరిగిన ఒడంబడిక పనికిరాదనే వాదన మాత్రం ఏమాత్రం సహించడానికి వీల్లేదు. ఆ ఒడంబడిక ప్రకారం మనకు రావలసిన జల విభాగంలో ఏమాత్రం తగ్గడానికి వీల్లేదు.

నాగార్జునసాగర్ (మొత్తం ప్రాజెక్టు) శ్రీశైలం, పోచంపాడు యీ మూడు ప్రాజెక్టులు దీనిపై ఆధారపడి వున్నాయి. ఈనాడు యీనీటి పంపకంలో తిరిగి ఆ ఒడంబడికను తిరగతోడడం వాటి అటంకానికి ప్రయత్నం అవుతుందని మనవిజేస్తున్నాను. కనుక ప్రభుత్వం మరొకమారు గట్టి కృషిచేయవలసి వుంది. నాగార్జున సాగర్ ను రెండు దశలుగా నిర్మించడానికి వీల్లేదు. ఒకేదశగా నిర్మించాలి, లేకపోతే డబ్బు వృధాఅవుతుంది. ప్రజలలో లేనిపోని అనుమానాలు కూడా కలుగుతాయి. ఒకే దశగా పూర్తిచేయడానికి ప్రయత్నించినట్లయితే పదేళ్ళు పట్టవచ్చునని మేము అనుకుంటున్నాము. ఒకే దశగా నిర్మించడంవలన మనకు వెనువెంటనే లాభం వుంటుంది. ఎక్కడికక్కడ కాల్వలు త్రవ్వకొనడానికి అవకాశం కలుగుతుంది. వెనువెంటనే రెండవ టన్నెల్ ఆరంభించడానికి, సిమెంటు లైనింగ్ చేయడానికి వీలు కలుగుతుంది. ఇటు పెన్నానుండి అటు ఎర్రకాల్వవరకు ప్రజలే పూనుకొని పనులు చేసుకొనడానికి అవకాశం కలుగుతుంది. అందువలన దానిని ఒకే దశగా పరిగణించి చేయవలసిందిగా కోరుతున్నాను. గత సమావేశములో ప్లానింగు శాఖపై చర్చలో తుంగభద్ర హైలెవెల్ ఛానెల్, వంశధార, పోచంపాడు యీ మూడింటి గూర్చి చెప్పడం జరిగింది. ప్లాన్ లోకొంత మొత్తాన్ని మిగిల్చి వీటిపై కేంద్రీకరించమని, పోచంపాడు ఒక మీడియం ప్రాజెక్టుగా ప్రారంభిద్దామని, తుంగభద్రయొక్క రెండు దశలను యీ అయిదేళ్లలోనే పూర్తిచేయవలయునని, అందుకు కావలసిన డబ్బును కేటాయించ మని కోరాము. దానిపై మళ్లీవత్తిడి చేయక తప్పదని మనవిజేస్తున్నాను.

రాయలసీమ ప్రాంతములో కరువుపరిస్థితి చాలా తీవ్ర రూపములో నున్న దను విషయము అందరికీ తెలిసినదే. ప్రభుత్వానికికూడా యీ విషయం తెలుసు. ఎన్నికల హడావుడిలో ప్రభుత్వం యీ విషయం మరచిపోయినప్పటికీ, ఎన్నికలు ముగిసిన తరువాతనైనా జ్ఞాపకం వస్తుదేమోనని ఆశించాము. కాని గవర్నరు గారు తమ ఉపన్యాసములో తక్కువ వర్షపాతము వలన కొన్ని జిల్లాలలో తక్కువ పంటపండిందని మాత్రం అన్నారు. కరువుపరిస్థితి ఎంతో తీవ్రంగా వున్న యీ సమయంలోనే వారీవిధంగా చెప్పారంటే వారే ప్రపంచములో వున్నారో, వారికి సలహా చెప్పిన ప్రభుత్వము ఏ ప్రపంచములో వున్నదో అర్ధంకావటంలేదు. ఆ ప్రాంతంనుంచి వచ్చిన మా కార్యకర్తలేగాక, కాంగ్రెసు శాసనసభ్యులుకూడా దీనిని గూర్చి అనేక విషయాలు చెప్పారు. ఇదివరకు తుంగభద్ర హైలెవెల్ కెనాల్ కు ఎంతమందివస్తే అంతమందికీ పనిచూపుతామన్నారు. కాని యిప్పుడు మావద్ద పనిలేదని వెనక్కిపంపుతున్నారు. కరువు పరిస్థితి రోజురోజుకు మరింత తీవ్రతరమవుతున్నది. ఈ పరిస్థితిలో 27 లక్షల రూపాయిలు కేటాయించామని, అంతటితో తమ బాధ్యత అయిపోయినట్లు చెప్పడం చాలా దురదృష్టకరమైన విషయమని మనవిజేస్తున్నాను. తుంగభద్ర హైలెవెల్ కెనాల్ రెండు దశలు 1965 లోపల పూర్తిచేయడానికి ప్రభుత్వం కృషిచేయవలసి వుంటుందని చెబుతున్నాను.

గోదావరిపై డామ్ నిర్మించడానికి 20,25 కోట్లకుమించదు. అది ఇప్పూరు వద్దా; ఇచ్చంపల్లివద్దా; అనేది వేరే విషయము. దీనివలన గోదావరి డెల్టా ప్రాంతములో రెండవ పంట పండించడానికి వీలు కలుగుతుంది. ఈ అయిదేళ్ల

లోపల దీనిని నిర్మించడానికి ప్రయత్నించవలసి వుంటుందని చెబుతున్నాను. తరువాత, ప్రభుత్వం యిప్పుడు అవలంబిస్తున్న విధానంకూడా మార్చుకోనవలసి వుంటుందని మనవిజేస్తున్నాను. నాగార్జునసాగర్, శ్రీశైలం, తుంగభద్ర హైలెవెల్ కెనాల్, పోచంపాడు వంటి ప్రాజెక్టులు ఆరంభిస్తున్నామని ప్రజలకు ఆశచూపి మీడియం, మైనర్ యిరిగేషన్-చెరువుల, కుంటల-మరమ్మతులు వాయిదావేస్తూపోయే విధానం మంచిది కాదని చెబుతున్నాను. ఈ ప్రాజెక్టులు పూర్తి కావడానికి పదిపదిహేనేళ్లు పడుతుంది. అంతవరకు యీ మైనర్ ఇరిగేషన్ కార్యక్రమాలు యిలాగే వుండి పోవలసిందేనా? మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు వస్తేనే మీడియం ఇరిగేషన్ కార్యక్రమం నిరుపయోగం అవుతుందనే ఒకటి తీసుకువస్తున్నారు. అది ఎంతమాత్రం సరియైన వాదన కాదని మనవిజేస్తున్నాను. ఎందుకంటే, ఈ రోజున మనకు ఉండేటటువంటి నీటి వనరులను చూచినట్లయితే, మైనర్, మీడియం, మేజరు ప్రాజెక్టులవల్ల వచ్చేవాటినంతా పూర్తిగా ఉపయోగించుకుంటే తప్ప ఆంధ్రదేశాన్ని సస్యశ్యామలం చేయడం సాధ్యం కాదు. ఒక దానికి ఒకటి పోటీ పెట్టకుండా, నాగార్జున సాగర్ పెద్ద ప్రాజెక్టు వస్తోంది కాబట్టి చిన్నచిన్న ప్రాజెక్టులు అవసరం లేదనే రీతిగా కాకుండా, వెనువెంటనే ఉపయోగపడే ప్రాజెక్టుల విషయంలో వెనుకంజవేయకుండా అన్నింటిని ప్రారంభించాలని కోరుతున్నాను. ఈ సందర్భంలో గవర్నరుగారు తమ ఉపన్యాసంలో పొరపాటు సలహావల్ల ఆత్మసంతృప్తిని వెల్లడించారు. కృష్ణాబారేజిని పూర్తి చేసారని, రోడ్డు రెగ్యులేటరును కట్టారనే సంగతి తెలుసు. ఆర్థికమంత్రిగారు తల ఊపుతున్నారు. సరాసరిగా కారుమీద ఫిరంగిపురం పోవచ్చును. అది బాగానే ఉంది, కాని దాని క్రింద 120 వేల ఎకరాలు సాగు చేయడానికి ఏర్పాట్లు ఉన్నాయి. ఇందుకు రెండు కోట్ల రూపాయలు పెట్టి కాలువలు త్రవ్వుతామని అయిదు సంవత్సరాలనుంచి చెబుతున్నారు. కాని మూడవ పంచవర్ష ప్రణాళికలో కూడా కాలువలకు రెండు కోట్ల రూపాయలు కేటాయించ లేదు. గుంటూరు జిల్లాలో పెదనందిపాడు కాలువకై - దానిన్నే దగ్గుపాడు కాలువ అంటారు— గత 30 సంవత్సరాలుగా ఆందోళన జరుగుతోంది. అది వ్యవసాయానికే కాకుండా త్రాగేనీటికి కూడా అవసరమైన కాలువ. రాయలసీమలో తుంగభద్ర హైలెవెలు ఛానెలుకు ఎలాంటి importance ఉన్నదో అలాంటి ప్రాముఖ్యతే దానికి ఇక్కడ ఉంది. దానిని చేయడం లేదు. కృష్ణా బారేజి స్కీము క్రింద పంపింగ్ స్కీమ్సు పెట్టి ఎన్నో ఎకరాలు సాగులోనికి తీసుకురావచ్చు. ఇవన్నీ వాయిదావేస్తూ ఆత్మ సంతృప్తి ఎందుకో అర్థం కావడం లేదు. ఆనకట్ట కట్టినంత మాత్రంచేతనే కృష్ణా బారేజి స్కీము పూర్తి కాదు. కె. సి. కెనాల్ పూర్తి అయినదని mention చేయలేదు అనుకోండి. అయినా అక్కడ కూడా రెండు కోట్ల రూపాయలు ఖర్చు చేస్తేనే కాని ఇంతకు ముందు ఖర్చు చేసిన నాలుగు కోట్ల రూపాయిలు సద్వినియోగం కావు. ఆనకట్టలు కట్టామని, రెగ్యులేటర్లు కట్టామని సంతోషించడం కాదు; సవ్యంగా వ్యవసాయానికి ఉపయోగపడే రీతిగా కావలసిన కాలువలు మొదలైనవి త్రవ్వడానికి కూడా డబ్బును కేటాయించవలసి ఉంటుంది. ఈ సందర్భంలోనే పోచంపాడు ప్రాజెక్టు గురించి అన్న మాటను గురించి చెప్పాలి. ప్రిలిమిన

రివర్ క్రాస్ ఆరంభించామని ఢిల్లీ వైపు అనుమతికోసం చూస్తున్నామని అన్నారు. గవర్నరుగారి ప్రసంగంలో ఈ విధంగా అన్నప్పటికి మాకు వచ్చిన ఇన్ఫర్మేషన్ ఏమిటంటే—అక్కడ ఇచ్చిన కంట్రాక్టులన్నీ కాన్సిలుచేసి పోచంపాడు పనిని పూర్తిగా ఆపుచేయడం జరిగిందని మాకు వచ్చిన వార్త. మనం అనుకున్న మీడియం పోచంపాడు ప్రాజెక్టు గోదావరి నార్త్ కెనాల్ స్కీము క్రింద 41 T. M. C. ఇది వరకే శాంక్షన్ అయినది. మనకు కావలిసింది 12 T. M. C. మాత్రమే, అందుచేత ఢిల్లీవైపు చూడకుండా ప్రారంభం చేయవచ్చును; కేంద్ర ప్రభుత్వం అడ్డం వచ్చినా ఇదివరకే శాంక్షన్ అయిన ప్రాజెక్టు అనే సమాధానం ఉన్నది. ఇటువంటి పరిస్థితులలో పిలిచిన టెండర్లను ఎందుకు ఆపుచేసారు? ఢిల్లీవైపు అనుమతికోసం ఎందుకు ఎదురు చూస్తున్నారో మాకు అర్థం కాకుండా ఉంది. కృష్ణా, గోదావరి నీటి తగాదాలో ముడిపెట్ట వలసిన సమస్య కాదిది. ఇది వరకే శాంక్షన్ అయిన ఈ ప్రాజెక్టును ఈ రీతిగా ఎందుకు వాయిదా వేస్తున్నారో ప్రభుత్వం చెప్పాలి. ఇరిగేషన్ ప్రాజెక్టులను కడుతున్నపుడు కంట్రాక్టర్లకు విపరీతమైన లాభాలు కలుగుతున్న సంగతి అందరికీ తెలుసు. చేసేపని సక్రమంగా చేయక దుర్వినియోగం చేస్తూ కొంత, ఇచ్చేరేటు విపరీతంగా ఉండడంవల్ల కొంత హెచ్చు లాభాలు పెద్ద కంట్రాక్టర్లకు రావడంవల్ల ప్రాజెక్టులు చవగ్గా తయారయే వీలు పోతున్నది. ఈ రోజులలో మంత్రి పదవికంటెకూడా కంట్రాక్టరుల పని బాగా ఉంటున్నది. ఇంజనీర్లుగా పనిచేసే వారు కూడా అంతకంటె కంట్రాక్టు పని చేసుకుంటే బాగుంటుందనే స్థితి ఉన్నది. కొంత మంది అట్లా వెడుతున్నారుకూడా, నాకు తెలుసు. ఇటువంటి విపరీతమైన లాభాలు తగ్గించే పద్ధతి చూసి, సవ్యంగా ప్రాజెక్టులను కట్టడానికి ప్రభుత్వం ఆలోచించ వలసి ఉంటుంది. వ్యవసాయాభివృద్ధికి ప్రభుత్వం అవలంబించే విధానం సరియైనది కాదని మరొకసారి చెప్ప వలసి ఉన్నది. చాలా డబ్బు దుర్వినియోగం చేసే విధానాలుగా ఉన్నాయని చెప్పక తప్పదు. వ్యవసాయాభివృద్ధి కావాలంటే మొదట గ్యారంటీ చేయవలసింది నీటి పారుదల సౌకర్యాలు; రెండవది, ఎరువులు; మూడవది, పంటలకువచ్చే తెగుళ్ళునాశనం చేయడానికి కావలసిన ఏర్పాట్లు—వీటితోబాటు పశుసంపద రక్షించడానికి, పశు వ్యాధులను అరికట్టడానికి పశువైద్యశాఖను అభివృద్ధి చేయవలసి ఉంటుంది. వాటికి ముందు ప్రాధాన్యతయిచ్చి తరువాత వ్యవసాయాభివృద్ధికి ఇతరపనులు చేయవలసి ఉంటుంది, గత ప్లానింగ్‌లో చర్చించినపుడు కూడా చెప్పాము - 10 కోట్లరూపాయల వరకు వ్యవసాయ రంగంలో దుర్వినియోగం జరుగుతున్నది. సరియైన పద్ధతిలో ప్రాధాన్యత ఇచ్చి ఖర్చుచేయాలని చెప్పాము. కాని ఏమి చర్యలు తీసుకున్నారో తెలియదు. ప్లాన్‌లో పెద్దమార్పులు ఏమీ చేయలేదనే మాకు తోస్తున్నది. అందుచేత వాటికి ప్రాధాన్యతయిచ్చి డబ్బు దానిపై ఖర్చుచేసి అభివృద్ధి చేయాలని కోరుతున్నాను. Seed farms, మేకలు, గొర్రెలు, కోళ్ళు, పందులు వాటిని పెంచడానికి farms కడుతున్నారు. Seed farms లో ప్రభుత్వం పెట్టిన విత్తనాలను వాడి బాగుపడిన రైతులేనే లేరని అనుకోవచ్చు, రైతులకు విజ్ఞానం యివ్వండి. వారే పొలాల్లో seed farms ఏర్పాటు చేసుకుంటారు. దానికి రెండు కోట్ల రూపాయలు తగుల వేయవలసిన అవసరంలేదు. కోళ్ళు,

పందులు ఆహారానికి అవసరమే. కాని వ్యవసాయాభివృద్ధి విషయం చూస్తే తప్పనిసరిగా ఏరైతు కారైతు చేసుకోగలడు. అవకాశం ఉంటే తరువాత చూసుకోవచ్చు. ప్రభుత్వ farms క్రింద వాటిని తీసుకోవడమే కాకుండా వాటికై బిల్డింగులు కడుతున్నారు. వ్యవసాయ కార్మికులు నివసించడానికి తాటియాకుల గుడిసె లేదు కాని, పశువులకంటె హీనంగా జీవిస్తున్న వారికి దిక్కూ మొక్కూ లేదుకాని, పందులకు కోళ్లకు చక్కగా మంగుళూరు పెంకులతో పాకలు వేసి కడుతున్నారు. ఈ priorities చాలా అన్యాయంగా ఉన్నాయని చెప్పవలసి ఉంటుంది, వీటికి ప్రాధాన్యత ఇవ్వాలి. పట్టణాలలోని వారికి పేద ప్రజలకు జబ్బుగా ఉన్నవారికి పాలు క్రమంగా సరఫరా చేయాలని మూడు కోట్ల రూపాయలతో హైదరాబాదు, విజయవాడ పాల సరఫరా స్కీము పెట్టారు. ఈ స్కీము వచ్చిన తరువాత వచ్చేపాలు ఇంతకుముందు వచ్చేపాలకంటె నీళ్లు అయిపోతున్నాయి, గవర్నమెంటు స్కీము వచ్చేసరికి డబ్బా పాలు మాదిరి తయారవుతున్నాయి. ఇదే dairying అయినట్లయితే దీనికి మూడు కోట్ల రూపాయలు ఖర్చు అనవసరం; దీనిని మరొక రకంగా ఖర్చు చేయడం మంచిది.

సహకారసంఘాల చట్టాన్ని సవరిస్తామని పది సంవత్సరాలుగా వాగ్దానం చేస్తూ వచ్చారు. తీరికలేదు; ఆర్డినెన్సు చేయవచ్చును కదా. ప్రతిచిన్న దానికి ఎవరిని అడుగకుండానే ఆర్డినెన్సులను చేస్తున్నపుడు దానిని గురించి ఏమీచేయకుండా ఎందుకు కూర్చోవాలి. ఈ రోజున గ్రామసీమలలో సహకార సంఘాలద్వారా ఎన్నో చేస్తామని చెబుతున్నాము, కనీసం రైతాంగానికి అప్పులు ఇవ్వాలన్నా సహకార సంఘాలు సక్రమంగా పనిచేయడం లేదు, ఆ చట్టాన్ని తగు రీతిగా సవరించి ప్రతి ఒక్కడూ సభ్యుడుగా చేరి ప్రజాతంత్రంగా పనిచేసేరీతిగా సహకార సంఘాలు ఉండాలి. డబ్బుఉన్న వారికి అప్పులు ఇవ్వడానికి సహకార సంఘాలు అక్కరలేదు, పేదవారికే కావాలి. అందుకే చట్టాన్నీ సవరించవలసి ఉంటుంది, దానిని గురించి వెనువెంటనే చర్యతీసుకోవాలి. పంటలవిషయమై insurance స్కీము గురించి అప్పుడప్పుడు పత్రికలలో వస్తూంటుంది, దాని గతిఏమైనది? ఎప్పుడు తెస్తారు? తెచ్చినప్పుడు capital insurance crop insurance సౌకర్యాలు రైతులకు కలుగ చేయాలని కోరుతున్నాను. అడవులను కాపాడాలి అని అంటున్నారు.

అందుకు ప్రభుత్వం అవలంబించే పద్ధతి ఏమిటి—పేదప్రజలకు భూములనుంచి తొలగించడం కాని పెద్ద భూస్వాములకు వందలకొలది ఎకరాలకు పట్టాలు ఇవ్వడం కూడా ప్రభుత్వం అవలంబించే అడవులను కాపాడే విధానమని సమాధానం చెప్పాలి! అంతేకాదు కట్టెలకోసం, బొగ్గులకోసం కంట్రాక్టుఇస్తే ఇచ్చిన ప్రాంతమే కాకుండా మిగతా ప్రాంతంలో కూడా కొట్టి అడవులను ధ్వంసంచేయడం జరుగుతుంది దానిని ఆపుచేయడానికి సాధ్యం కాకపోతూంటె పెద్దపెద్ద భూస్వాములకు వందలకొలది ఎకరాలు అడవులలో పట్టాలకు ఇచ్చి, కోయ ప్రజలు అడవి ప్రాంతాలలో 5, 10 ఎకరాలు సాగుచేసుకుంటూంటె ఆభూముల నుంచి వారిని తరిమివేయడం జరుగుతోంది. ఉదాహరణలు ఎన్నో ఉన్నాయి. ఈ విధానాన్ని మార్చి పెద్ద కంట్రాక్టర్లు, పట్టాదారులు అడవులను పాడుచేయకుండా కాపాడి, వారు అడవులను కొట్టిన ప్రాంతాలను చిన్నవారికి పట్టాలు ఇచ్చేరీతిగా గ్యారంటి చేయాలని కోరుతున్నాను.

తరువాత అడవి ప్రాంతాలలో నిర్బంధంగా నేటికి కూడా ప్రభుత్వ ఫారెస్టు ఉద్యోగస్తులు వెట్టి చేయిస్తున్నారు. భద్రాచలం నియోజకవర్గం నుండి యీ రోజున వచ్చిన వార్త నుబట్టి ఎండాకాలంలో వెట్టిచేయకపోతే కేసులు పెడతామని ప్రభుత్వోద్యోగులు బెదిరిస్తున్నారని తెలుస్తోంది. ఇప్పటికి కొన్ని వందల కేసులు నమోదు చేశారు. వెట్టిచేస్తే కేసులేదు, చేయకపోతే కేసు పెడతాం అంటున్నారు. కేసులు ఎందుకుపెడతారు ? అడవిలోకిపోయినందుకు కేసు, పుల్లలు, ఆకులు తెచ్చుకొన్నారు కనుక కేసు, చెట్టు కొట్టారు కనుక కేసు అని ప్రభుత్వోద్యోగులు బెదిరిస్తున్నారు. ప్రభుత్వం రోజుకు 1-8-0 కూలి గ్యారంటీ చేసి నప్పటికీ అర్ధరూపాయకంటే యివ్వడంలేదని యిదివరకే చెప్పాము. మెమోరాండములు యిచ్చాము. కాని వెట్టియథాతథంగా సాగుతూనేఉన్నది. దాని గురించి ప్రభుత్వం చర్యతీసుకోవాలని కోరుతున్నాను. వెనుకబడిన ట్రైబల్ పీపుల్ కి పాఠశాలలు పెట్టారు. పాఠశాలలు పెట్టినంతమాత్రాన చాలదు. అక్కడ హాస్టల్సు యిచ్చి ఉచితంగా తిండిపెట్టి చదువుచెప్పి బాధ్యత వహించాలి. అంతే గాని ట్రైబల్ వెల్ఫేరు కోసం రోడ్లు వేస్తున్నాం, ఫైనాన్సు కార్పొరేషన్ పెడుతున్నాం అంటే లాభంలేదు. రోడ్లువేయడం ట్రైబల్ వెల్ఫేరు కోసం మాత్రమే కాకపోవచ్చు. ట్రైబల్ పీపుల్ కి భూములు యివ్వడం, దానితోపాటు స్కూళ్లు పెట్టాలి. ఏడవ తరగతి వరకు చదువు చెప్పించడానికి స్కూళ్లు పెట్టడానికి పూనుకోవాలి. యీ అయిదేండ్లలోపల అదేరీతిగా ఆప్రాంతాలలో హాస్పిటల్సు, వైద్య సౌకర్యాలు మరీ తక్కువగా ఉన్నాయి. మిగిలిన మైదాన ప్రాంతములలో మాదిరిగా ప్రతి 50 వేల మంది జనాభాకు ఒక హాస్పిటలు పెడితే లాభం లేదు. 50 వేల మందికి మైదాన ప్రాంతములో ఒక ప్రైమరీ హెల్తు సెంటరు పెడితే ట్రైబలు ఏరియాలో కనీసం 5 వేల మందికి ఒక మెడికల్ అసిస్టెంటు, ఒక మిడ్ వైఫ్ ను కనీసం ఏర్పరచాలి. ఇది ఆరంభంగా చేసుకుని రాబోయే 5 ఏళ్ళలో ప్రతి రెండువేల మందికి ఒక మెడికల్ అసిస్టెంటు ఒక మిడ్ వైఫ్ ఏర్పాటు చేసినప్పుడు ట్రైబల్ పీపుల్ కి కాస్త వైద్య సదుపాయం చేసినట్లవుతుంది. ఇక పన్నుల విధానం పరిశీలిద్దాం. గవర్నరు గారికి అభివందనలను తెలియజేస్తూ తీర్మానం ప్రతిపాదించిన వారు చెబుతూ మనం అభివృద్ధి కావాలంటే పన్నులు వేయాలని గవర్నరు గారు సూచించడం జరిగింది కాబట్టి మీరంతా పన్నులు యిచ్చుకోడానికి తయారుగా ఉండాలని సలహాచెప్పారు. పన్నులు యివ్వడానికి అభ్యంతరంలేదు. అయితే ఎవరిమీద పన్నులు వేయాలి? బాగా ఉన్నవారిమీద పన్నులు వేయాలి గాని మోసినా మోయలేకపోయినా బరువు నెత్తిమీద వేద్దామంటే మేము ఎప్పుడూ ఒప్పుకోము. మేము ఇదివరకే చెప్పాము. నెలకు నూరు రూపాయలు ఆదాయం వచ్చేవారిమీద యిప్పుడున్న పన్నే అదనంగాఉంది. అంతకంటే పన్ను వేయడానికి వ్యతిరేకిస్తున్నాం వారి మీద పన్ను తగ్గించి ఎక్కువ ఆదాయాలు వచ్చేవారిమీద పన్నులు వేయండి. ఆదాయము పెరిగేకొద్దీ అదనంగా ఎక్కువరేటుతో పన్నులు వసూలు చేయండి. వేయి రూపాయలకుమించి ఆదాయం లేకుండా సీలింగు పెట్టి మిగిలినదానిని స్వాధీనం చేసుకొనడమో పన్నులు వేయడమో చేయండి ఈ నాడు నెలకు నూరు రూపాయలులేకుండా కుటుంబం జీవించడం సాధ్యంకాదని ప్రభుత్వం అంగీకరించి యీ రోజు అదనంగా పన్నులు

వేస్తాంఅంటే అర్థంలేదు. ఆరకంగా వేయకూడదని కోరుతున్నాం. ఇదివరకు అనేకరకాలభూమి పన్నులను simplify చేయడానికి అనంతరామన్ కమిటీనివేసి మూడు సంవత్సరాలైనది. దానిగురించి ప్రస్తావనలేదు. భూమి పన్నులు తగ్గించి 5 ఎకరాల మాగాణి అనగా నెలకు 100 రూపాయలు ఆదాయంవచ్చే దానిని బేసిక్‌గా తీసుకొని అంతకుమించి అదనంగా వచ్చే ఆదాయం 5 నుంచి 10 వరకు యింకాపైన ఆదాయంపైన పన్నులువేయవచ్చుగాని అందరిమీదపన్నువేస్తే బలపర చలేము. దానిని ఎదుర్కొనక తప్పదు. అది న్యాయంకాదు. మీరేమి ఎదుర్కొం టారు మీరు 60 మందేకదా, మేము కాంగ్రెసు పక్షమువాళ్ళము 200 మందిఉన్నాం అని వారనవచ్చు. కాని ఆరీతిగా కాకుండా మన ప్రజలు అభివృద్ధి కావాలంటే మోయగలిగిన వారిమీద అదనంగా వేయాలి. సామాన్య ప్రజలమీద వేయకూడదని విజ్ఞప్తి చేస్తున్నాను. సేల్సుటాక్సుమీద రెండు సూత్రాలున్నాయి. 50 వేలు సంవత్సరానికి అమ్మకంచేసే వారిని మినహాయించాలి. టోకు వ్యాపారస్తుల మీద simple point పన్ను వసూలు చేయడానికి అభ్యంతరంలేదు. చిన్న చిన్న వర్తకులను పీడించవద్దని యిదివరకే చెప్పినాను. మరల అయిదు సంవత్సరాలలో శాసనసభా వేదికనుంచి కాంగ్రెసు ప్రభుత్వానికి చెప్పక తప్పదు. దానితోపాటు సేల్సుటాక్సును తప్పించుకోడానికి ప్రయత్నంచేసే వారిని ఆపుచేయడానికి అధి కార రీతిగా పూర్తిగా సాధ్యంకాదు. వర్తక సంఘాలకు ప్రాధాన్యం యిచ్చి అధికారాలు యిచ్చి వాటి సహకారం పొందడానికి ప్రభుత్వం కృషిచేసినప్పుడు జయప్రదం అవుతుంది. అదేరీతిగా స్థానిక సంస్థలపేరుతో ప్రతిగుడిశ యింటికి ప్రతి సైకిలుకి, ప్రతిఒంటెద్దుబండికి రెండెడ్లబండికి పన్నువేసి పంచాయతీరాజ్యాన్ని స్థాపించ బోతే మాత్రం లాభంలేదు. దానికి కూడా ప్రభుత్వం బాగా డబ్బున్న వారిమీద పన్నువేసి పంచాయతీలకివ్వాలి. కాని సైకిలుమీద పన్నువేస్తాం, నడిచేవారిమీద పన్ను వేస్తాం అంటే న్యాయంకాదు. అలాంటి పన్నులవల్ల దేశంముందుకుపోదు. లేనిపోని అలజడికి దారితీస్తుంది. పన్నుల విధానం గురించి ఆలోచన చేయాలని కోరుతున్నాను. ఇక భూసంస్కరణలు అన్నీ కాగితంమీద ఉండిపోయాయి. నిరుప యోగమైన చట్టాలు చేశారు. భూమికి గరిష్టపరిమితి విషయంలో తిరిగి ఆలోచించాలి. ప్లానింగు కమిషను కుటుంబానికి 3,600 నికరాదాయము గల భూమికి పరిమితి కావాలంటే 1,40,00 రూపాయల ఫలసాయము 70 వేల రూపాయల నికరా దాయము పరిమితిగాపెట్టి చట్టంచేశారు, అది న్యాయంకాదు. తిరిగిఆలోచించాలి. ఒక కౌలుదారులకుఉన్న హక్కులను రద్దుచేస్తూ తెచ్చిన ఒకబిల్లు సెలెక్టు కమిటీకి పోయింది. ఆ బిల్లు పాసుకాలేదు. మరల ఈ పర్యాయం అటువంటిచట్టం చేయ కుండా ఉన్నహక్కులతోపాటు అదనపు హక్కులు కౌలుదారులకు వచ్చేరీతిగా తీసుకువస్తారని ఆశిస్తున్నాను. ఎస్టేటు అబాలిషన్ సందర్భంలో చాల చిక్కు లున్నాయి. చాల సవరణలు తీసుకురావాలన్నారు. వీటితోపాటు ప్రభుత్వం యీ మధ్య 8 సంవత్సరాలుగా పది సంవత్సరాలుగా మైనరు ఎస్టేట్సు క్రింద వెనువెంటనే లెక్కలువేసి ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం వసూలు చేయకుండా ఎస్టేటు సర్వే చేస్తున్నాం అనేపేరుతో యిదివరకు వసూలు చేసినది కాకుండా 8 సంవత్సరాలు బకాయిలు కట్టాలని బాధపెడుతున్నారు. కొన్నిస్థలాలలో మూడు సంవత్సరాల సర్చార్జి వసూలు చేయకుండా ఒకేసారి యివ్వాలంటున్నారు.

ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం కట్టడానికే బాధపడే చిన్న చిన్న రైతులు మెట్ట ప్రాంతాల రైతులు, బకాయీలు పేరబెట్టి పేరబెట్టి లెక్కలు తయారు కాలేదని వారికిచెప్పి యిప్పుడు ఒకేవాయిదాలో వసూలు చేయడం అన్యాయం. వెను వెంటనే జప్తు నోటీసులు పోతున్నాయి. రివిన్యూ మంత్రిగారు యిక్కడలేరు. ముఖ్యమంత్రి గారు యిక్కడ ఉన్నారు కాబట్టి వారి దృష్టికి తెస్తున్నాను. పేరబెట్టిన బకాయీలను చిన్నరైతుల వద్దనుండి ఒకేవాయిదాలో వసూలు చేయకుండా నిదానంగా వసూలు చేయాలి. లేకపోతే రైతాంగం దివాళా తీస్తారు. దానిని గురించి మాపార్టీ తరఫు మిగతా శాసన సభ్యులు మాటలాడు తారు. వ్యవసాయ కార్మికుల విషయం వచ్చేటప్పటికి ఒకరు తీర్మానాన్ని బల పరచుతూ చెప్పారు. Fire-proof యిండ్లు కట్టించాలని చెప్పారు. చాల సంతోషం. ప్రభుత్వం తప్పకుండా కట్టిస్తే అభ్యంతరంలేదు. అయ్యా fire-proof ఇండ్ల సంగతి దేవుడెరుగు. తలదాచుకోడానికి యిళ్లు కట్టించండి లేదా కనీసం స్థలం యివ్వండి fire-proof యిళ్ళు కట్టించినంత సంతోషిస్తాము. ప్రతి కుటుంబానికి రెండుసెంట్ల భూమి చూపించినట్లయితే శాశ్వతంగా జీవిత పర్యంతం కృతజ్ఞుడుగా ఉంటాను. రెండు సెంట్ల భూమి ఉచితంగా యిస్తే సంతో షిస్తాను. మాగాణీ ప్రాంతాలలో 3 సెంట్లు మెట్ట ప్రాంతాలలో 5 సెంట్లు యివ్వ వలెనని చట్టం ఉంది. కనీసం రెండు సెంట్ల భూమి యిచ్చినా సంతోషమే సంవత్స రానికి వందకోట్ల రూపాయలు కావాలని యిదివరకు హరిజన సంక్షేమ మంత్రిగా శ్రీ సంజీవయ్య గారు చెప్పారు. వారు ముఖ్యమంత్రి అయిన తరువాత సాధ్యం కాదన్నారనుకోండి. ప్రత్యేక చట్టం తీసుకువచ్చి పట్టణాలలోను గ్రామాలలోను యిండ్ల స్థలాలు యిచ్చినట్లయితే అదే పదివేలు. Fire-proof ఇండ్ల సంగతి తరు వాత ఆలోచిద్దాం. లేకపోతే ఏదోరకంగా మరలవేసుకుంటాం. Fire-proof ఇండ్ల సంగతి మరల 20 సంవత్సరాల తరువాతచెబితే చాల సంతోషిస్తాము.

వ్యవసాయ కూలీలకు కనీస వేతనాలు ఏర్పాటు చేసారు. దానిని అమలు జరిపేదానికి ఎలాంటి చట్టము చేయలేదు. ఏర్పాటుచేసిన వేతనాలు కూడ చాల తక్కువగా ఏర్పాటుచేసారు. దానిని పునరాలోచించాలని కోరు తున్నాను. 70 లక్షల ఎకరాలు అంటే 40 లక్షల ఎకరాలు బంజరు భూములు, 30 లక్షల ఎకరాలు pasture lands వుంటే 8 లక్షల ఎకరాలకు పట్టాలు ఇచ్చాము అని చెప్పారు. నూటికి 10 పాళ్లు గైరాను భూమిగా వుండాలని, లేకపోతే మరొక కారణముచేత వాయిదా వేయడమే జరుగుతోంది. 8 లక్షల ఎకరాలకు పట్టాలు యిచ్చాము అని గొప్పలు చెప్పుకుంటే లాభము లేదు. ఇప్పుడు సాగు చేసుకుంటున్నవారిని తొలగించకుండా జాగ్రత్త తీసుకోవాలి. అస్పృశ్యతా నివారణకు చట్టాలు వున్నాయి. ఈ చట్టాలు అమలులో వున్నవా అని మంత్రులను, కాంగ్రెసు సభ్యులను అడుగు తున్నాను. చట్టాలు చేసినంత మాత్రాన ఉపయోగము ఏమిటి అని అడుగు తున్నాను. వారికి ఉద్యోగ అవకాశాలు, వృత్తులు కల్పించి ఇతర పై కులాల వారితోపాటు జీవించేదానికి అవకాశాలు కల్పించాలి. ఈ లోపల సాంఘిక ముగా బహిష్కరించే వారిమీద గట్టి చర్యలు తీసుకోవాలి. అప్పుడప్పుడు పత్రికలలో చదువుతూ వుంటాము. పై తరగతులవారు వెళ్ళి హరిజనులను

చావగొట్టారని, నీటి బావి దగ్గర కొట్టారని ఇలా ఎన్నో రకములుగా వింటూ వుంటాము. పాత కాలములో మాదిరిగానే జరుగుతున్నవి.

ఇక N. G. O. సమస్య వుంది. Teachers సమస్య వుంది. వివిధ పారిశ్రామిక కార్మికుల సమస్య వుంది. వాటిని గురించి ప్రభుత్వము తగిన చర్య తీసుకొని సానుభూతితో పరిష్కరించాలని కోరుతున్నాను. కార్మికుల కనీస అవసరాలను Indian Labour conference అంగీకరించి వుంది. దానిని ఆ ధా ర ము చేసుకొని అయినా కనీస వేతనాలను నిర్ణయం చేయాలి అని కోరుతున్నాను. 10 సంవత్సరాల నుంచి పని చేస్తున్నప్పటికి work charged workers అని చెప్పి temporary గానే ఉంచు తున్నారు. వారిని ఎందుకు permanent చేయడములేదు ? రైల్వే డిపార్టు మెంటులో అంగీకరించారు 3 సంవత్సరాలు పనిలో వున్నట్లయితే permanent చేస్తామని అన్నారు. Work-charged అనే పేరుతోనో, N. M. R. అనే పేరుతోనో, G. M. R. అనే పేరుతోనో వేలకొలది ఉద్యోగస్థులను permanent చేయకుండా వారందరికి ఎటువంటి సౌకర్యములు లేకుండా సాగిస్తున్నారు. ఒక సంవత్సరం service పూర్తి చేసిన వారందరిని permanent చేయాలి. ఈ 5 సంవత్సరాల లోపల కేంద్ర ప్రభుత్వోద్యోగులకు ఇస్తున్న జీతాలనయినా కనీసము మన ఉద్యోగులకు కూడ ఇచ్చేదానికి కృషి చేయాలి. ఈ మధ్య dearness allowance ను pay తో merge చేసినపుడు కనీసము 5 రూపాయ లయినా పెరిగేటట్లు, లేకపోతే ఒక increment అయినా ఇవ్వమని, తరువాత పరిస్థితులను బట్టి చూసుకోవచ్చునని వారు కోరారు. అది న్యాయమైన కోరిక. దానిని అమలు జరుపుతారని ఆశిస్తున్నాను. ఇక teachers విషయము ప్రాథమిక ఉపాధ్యాయులలో అనేక గ్రేడులు పెట్టి, తక్కువ గ్రేడులో ఎక్కువ ఉద్యోగాలు పెట్టి, qualification ప్రకారం జీతాలు ఇవ్వమంటే అంగీకరించకుండా విద్యావిధానాన్ని బాగు చేస్తామని అనుకొంటే చాల పొరపాటు. ఉపాధ్యాయులకు వారి qualification ను బట్టి జీతాలు ఇవ్వాలి. Trade Unions విషయములో పక్షపాత వైఖరిని ఇది వరకు ప్రభుత్వము అవలంబిస్తున్నది. స్వతంత్రముగా నిలబడిన యూనియన్నును విచ్ఛిన్నము చేసే ధోరణిలోనే ప్రభుత్వము వ్యవహరిస్తూ వచ్చింది. ఈ విధముగా కాకుండా కార్మికుల విశ్వాసాన్ని పొందే యూనియన్నును అన్నింటిని గుర్తిస్తూ ఏ యూనియన్ద్వారా ఎగ్రిమెంటును ఒప్పుకొంటే దానిని అమలు జరిపేరీతిగా secret ballot పద్ధతిని వోటు తీసుకొని వ్యవహరించాలని మనవి చేస్తున్నాను. ఇక విద్యా విధానముగురించి గవర్నరుగారు తమ ప్రసంగ ములో సంతృప్తి వెల్లడించారు. కొన్ని కాలేజీలు హైస్కూల్సు, యూనివర్సి టీలు పెట్టామని చెప్పారు. తెలుగును గురించి చాల శ్రద్ధ తీసుకొంటున్నామని చెప్పారు. ఇంతవరకు టైపురైటర్సు లేవు. పరిపాలన తెలుగులో జరుపలేము. శాసన సభ వ్యవహారాలు తెలుగులో జరుపలేము అంటున్నారు. ప్రభుత్వము దగ్గర డబ్బులేదని అంటున్నారు. కేంద్ర ప్రభుత్వానికి హిందీమీదవున్నంత మోజు ప్రాంతీయభాషలమీద లేదు. హిందీకోసం కోట్లకొలది రూపాయలు ఖర్చుపెడు తున్నారు. పరిపాలనాభాషగాను, యూనివర్సిటీస్‌లో బోధనా భాషగాను

ప్రాంతీయ భాషను ప్రవేశ పెట్టడానికి ఏమాత్రం ఖర్చు పెట్టడములేదు. వివిధ రాష్ట్రాలలోవున్న భాషలకు ఉచిత స్థానాన్ని ఇచ్చినపుడే హిందీని ఇతర రాష్ట్రాల ప్రజలు ఆమోదిస్తారు. పరిపాలనా వ్యవహారాలకు, యూనివర్సిటీలలో బోధనా భాషగాను హిందీనే రుద్దాలంటే అనవసరముగా లేనిపోని సమస్యలను తెచ్చిన వారు అవుతారు. హిందీని నేర్చుకోవలసినదే. వివిధ రాష్ట్రాలలోని భాషలకు ఉచిత స్థానము ఇచ్చినపుడే అది సాధ్యమవుతుంది. దానికి కావలసిన శ్రద్ధ తీసుకోవాలి. కావలసిన డబ్బు కేటాయించాలి. కాని కాంగ్రెసు ప్రభుత్వము దానికి భిన్నముగా వ్యవహరిస్తోంది. ఉర్దూను regional language గా అంగీకరించాము. ప్రతి ఉద్యోగస్థుడు హిందీనిగాని, ఉర్దూనుగాని నేర్చుకోవాలని అన్నారు. ముస్లిములు నూటికి 10 గాని అంతకంటె ఎక్కువగా వున్నపుడు పరిపాలనా వ్యవహారాలు ఉర్దూలో జరిపించడానికి అభ్యంతరము లేదు. ఉర్దూలోనే ఉన్నత విద్యను నేర్పించడానికి కాలేజీలను ఏర్పాటు చేయడానికి మా పార్టీ బలపరుస్తుంది. అంతేకాని ప్రతి ఉద్యోగస్థుడు హిందిగాని, ఉర్దూగాని నేర్చుకోవాలనే నిర్బంధం ఎందుకో అర్థము కాకుండావుంది. అందరు ఢిల్లీకిగాని, ఉత్తర హిందూస్థానానికి గాని వెళ్ళి రోజు రోజు వ్యవహారాలు జరుపుతారా? All India Services కు నిర్బంధము చేయండి. Increment ను ఆపుచేస్తామనే ధోరణిలో కాకుండా 2, 3 increments ఇస్తామని అంటే అంతా నేర్చుకొంటారు. దానిని గురించి ఆలోచించాలి అని కోరుతున్నాను. పాఠశాలలో హిందీని నేర్పేదానికి సదుపాయాలు చేయండి. అభ్యంతరము లేదు. హిందీలో నూటికి 15 మార్కులు అయినా వస్తేగాని S. S. L. C. Pass చేయము అన్నారు. 15 మార్కులు అంటే హిందీ ఏమీ రాదనే అర్థము. రాని హిందీకోసము బిడ్డలను ఎందుకు పాడుచేస్తారు? ఈ విధముగా అడ్డంకులు పెట్టటము విద్యా విధానాన్ని ప్రోత్సాహపరిచినట్లు కాదు. దీనితోపాటు గుంటూరులో ఈ అయిదు సంవత్సరాలలోపల ఒక యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ప్రతి 20 వేల జనాభాకు ఒక High School, ప్రతి 2 వేల జనాభాకు integrated elementary course - 7 సంవత్సరాల course వుంది - ఏర్పాటు చేసినట్లయితే విద్య అభివృద్ధి చెందుతుంది. బడిదగ్గరలో లేకపోవడంచేత చదువు మానుకునే వారందరికి చదువుకునే వీలుంటుంది. ఈ సందర్భములో విద్యార్థులకు, విశ్వవిద్యాలయాలలోని ఆఫీసర్లకువున్న సంబంధం చెప్పవలసి వుంటుంది. తిరుపతి యూనివర్సిటీలో 40, 50 రోజులు సమ్మె జరిగింది. విద్యార్థుల సామాన్యమైన కోర్కెలు ఎందుకు అంగీకరించరు? రోజుకు 2 పరీక్షలు వ్రాయలేము. ఒక పరీక్ష పెట్టమని కోరారు. దానిమీద ఏ prestige వచ్చి 40 రోజుల దాకా సమ్మెను కొనసాగింపు చేశారు? చివరకు అంగీకరించారు. ఇప్పుడు మే నెల మొదటివారములో పరీక్షలు పెట్టబోతున్నారు. Results జూన్ 10 నాటికిగాని మే నెలాఖరుకు గాని publish చేస్తారా అని అడుగుతున్నాను. దాన్ని గురించి ఏమీ హామీ ఇవ్వలేదు. పరీక్షా ఫలితాలు జూన్ 10 నాటికి ప్రకటించకపోతే ఈ సంవత్సరమంతా విద్యార్థులు ఏకాలేజీలోను చేరడానికి వీలులేని పరిస్థితి ఏర్పడుతుంది. ఎలాగయినా లొంగవలసి వచ్చిందికదా అని రోజుకు ఒక పరీక్ష

పెడతామని చెప్పి మే నెలలో పెడుతున్నారు. మే నెలాఖరుకుగాని, 10 వ తేదీ నాటికి గాని results publish చేయకపోతే మరల విద్యార్థుల సమస్య వస్తుంది. ఇటువంటిచిన్న సమస్యలను గురించి ప్రభుత్వం ఆలోచించి సత్వరంచర్యలు తీసుకోవాలి. ముఖ్యమంత్రిగారు తరుచు తిరుపతి వెడుతూవుంటారు. తిరుపతి విశ్వవిద్యాలయంపై ప్రత్యేక అభిమానం చూపిస్తూవుంటారు. అంటే మిగిలిన విశ్వవిద్యాలయాలపై లేదని కాదు. కాని తిరుపతి విశ్వవిద్యాలయంలోని విద్యార్థుల గురించి జాగ్రత్తగా ఆలోచించాలని మనవి చేస్తున్నాను.

ఇక, ఆరోగ్యం గురించి కొన్ని విషయాలను మనవి చేస్తాను. ఏవో ఎనిమిది జనరల్ హాస్పిటల్స్ పెట్టారు. ప్రైమరీ హెల్త్ సెంటర్స్ పెడుతున్నారు. బాగానే వుంది. కాని అవి చాలవు. ప్రతి అయిదు వేల జనాభాకు ఒక రూరల్ డిస్పెన్సరి వుండేటట్లు చూడాలి. వాటికి అవసరమైన మెడికల్ అసిస్టెన్స్ తయారు చేయాలి. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడిసిన్ చెప్పినట్లుగా ఆరు సంవత్సరముల కోర్సు పూర్తి చేస్తే తప్ప డాక్టర్ గా పని చేయటానికి వీలులేదనే పనికిమాలిన సిద్ధాంతాన్ని ఎంత త్వరగా బుట్టదాఖలు చేస్తే అంత మంచిది. గ్రామ వైద్యులు వున్నారు. వారికి సర్టిఫికెట్స్ ఇస్తున్నారు. వారికి ఎక్కువ తర్ఫీదు లేక పోయినా వైద్యంచేయటానికి అవకాశం ఇస్తున్నారు. అవసరమైతే వారికి ఆరు మాసములో లేక ఒక సంవత్సర మో రిఫ్రెషర్ కోర్స్ పెట్టి మామూలుగా వచ్చే వ్యాధులకైనా ఆ డిస్పెన్సరీలలో మందులు ఇచ్చే అవకాశం కలుగచేయవచ్చు. మూడు సంవత్సరముల షార్ట్ కోర్స్ పెట్టి ఆధునిక వైద్యమును నేర్పితే బాగుంటుంది. మైసూరు ప్రభుత్వం ఇదివరకే ప్రారంభించింది. మన ప్రభుత్వంకూడా ధైర్యంగా ఆ ఆధునిక వైద్యమును నేర్పటానికి తరగతులు ఏర్పాటు చేసి అభివృద్ధి చేయాలి. మంత్రసానులు ప్రస్తుతం ప్రతి మూడువేల జనాభాకు, వచ్చే అయిదు సంవత్సరాలలో ప్రతి రెండు వేల జనాభాకు తప్పనిసరిగా వుండేటట్లు అన్ని గ్రామాలలో ఏర్పాటు చేయాలి.

పట్టణాలలో అండర్ గ్రౌండ్ డ్రయినేజ్ పనులు ప్రారంభిస్తున్నారు, కాని పూర్తి చేయటం లేదు. అయిదు సంవత్సరాలలో లక్ష జనాభాకు మించి వున్న పట్టణాలలో డ్రయినేజ్ చేయాలని, 1970 సంవత్సరంకల్లా 50 వేల జనాభా వున్న ప్రాంతాలలో చేయాలని 25 వేల జనాభాకు మించి వున్న పట్టణాలలో ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయి స్కీము పెట్టాలని కోరుతున్నాను. రాయలసీమలోని కొన్ని గ్రామాలలోనూ, కొన్ని మెట్ట ప్రాంతాలలోనూ త్రాగటానికి నీరు లేని పరిస్థితులు వున్నాయి. ఆ ప్రాంతాలలో ఏ స్కీము క్రింద కూడా మంచి నీరు లభ్యం కావటంలేదు. ఈ అయిదు సంవత్సరాలలో ప్రతి గ్రామానికి మంచి నీటి వసతులు కలుగచేయాలని కోరుతున్నాను.

ఇక, పారిశుధ్యం గురించి మనవి చేస్తాను. డెల్టా ప్రాంతములోని కొన్ని గ్రామములలో కాని లేక ఇతర ప్రాంతములలోని గ్రామములలో కాని పారిశుధ్యం అధ్వాన్నముగా వుంటున్నది. అక్కడ మరుగుదొడ్ల సమస్య వుంది. గ్రామాలలో సెప్టిక్ టాంక్స్ పెట్టమని నేను అడగను. అవి పనికి మాలినవని

నాకు తెలుసు. మహాత్మాగాంధిగారు చెప్పినట్లు గ్రామానికి నాలుగు మూలలా నాలుగు ఎకరాల భూమి కొని ట్రెంచ్ లెట్రిన్స్ గాని పెట్టిస్తే బాగుంటుంది. ఆవిధంగా చేస్తే గ్రామాలలో సౌకర్యంగా వుంటుంది కనుక దానికి తగిన చర్యలు వెంటనే తీసుకోవాలని కోరుతున్నాను.

ఇక, ముస్లిమ్ మైనారిటీల గురించి ఇది వరకే చెప్పాము. వారిలో ఈ రోజు భయోత్పాదం కలిగివుంది అని చెప్పకతప్పదు. ఆ భయం వారికి పోవాలంటే వారి మతానికి, వారి కల్చర్ కి, వారు నివశించే విధానానికి గ్యారెంటి ఇవ్వాలి. కేవలం ఉపన్యాసాల ద్వారా హామీలు ఇవ్వటం కాక ఆచరణలో చూపించాలి. ఏ రిఫార్మేషన్ కావాలన్నా అందరిలోనూ ప్రచారం చేయండి. సమాజాన్ని ముందుకు సమానంగా తీసుకుపోవటానికి అందరిలోనూ సమానంగా ప్రచారం చేయండి. మీ విధానం నచ్చుటంలేదు కనుక మీరు ఈ ప్రాంతంలో వుండకూడదనే ప్రచారం పనికిరాదు. మైనారిటీలుగా వున్న ముస్లిముల ఉద్యోగాలకు గ్యారెంటీ ఇవ్వాలి. మేము మైనారిటిగావున్నాము. కాబట్టి, మేము ముస్లిములుగావున్నాము కాబట్టి ఈ దేశములో మాకు భవిష్యత్తు లేదనే అభిప్రాయం వారిలోవుంది. దానిని పోగొట్టి వారికి రక్షణ కలిగించాలని మనవి చేస్తున్నాను. ఈ సందర్భంలో ఒక విషయం మనవిచేస్తాను. హైదరాబాదులో ఇత్తైహాదుల్ ముస్లిములను కాంగ్రెసు ఓడించింది; అని పత్రికలలో గొప్పగా వ్రాసుకున్నారు. ఇత్తైహాదుల్ ముస్లిములు ఓడిపోవటం నాకు సంతోషమే. కాని మనం ఆలోచించవలసింది వారిని ఏ విధంగా ఓడించారు అని వారిలో ప్రచారం చేసి మనవైపు తిప్పుకొనేటట్లు ప్రయత్నం చేశారా? అలా చేస్తే నిజంగా మనం తల వంచుకొని సిగ్గు పడవలసిన విషయం కాదని అంతా అంగీకరించవచ్చు. నేను ఇక ఎన్నికల విషయం గురించి మాట్లాడబోతున్నాను. కనుక ఆవేశపడకుండా వినవలసిందిగా ప్రార్థిస్తున్నాను. ఎన్నికలలో కాంగ్రెసు వారు అన్యాయాలు చేసి గెలిచారు కనుక వారిని ఖాలీ చేయమని మేము చెప్పటం లేదు. మేము చెప్పినా వారు చేయరు, అట్లా మేము అడగటంలో కూడా సబబులేదని మాకు తెలుసు. ఏదో విధంగా గెలిచారు. కాని మొన్న జరిగిన విధానమే ఇక ముందు కూడా జరగనిస్తే ప్రజలకు ఎన్నికలపై నమ్మకం పోతుంది. అలాచేయిస్తే అది ప్రజాస్వామ్యం అనిపించుకొంటుందా అని ఆలోచించుకోవాలి. ఈ రోజు భారత దేశంలో ప్రజాతంత్రానికి ప్రమాదం ఏర్పడే రీతిగా ఎన్నికలు జరుగుతున్నాయి, అదే విధంగా జరిగాయి. ఇకముందు అదే విధంగా జరిగితే మాత్రం భారత దేశంలో ప్రజాతంత్రం మనదు అని కాంగ్రెసు నాయకులు గుర్తించి దానిని గురించి సీరియస్ గా ఆలోచించి దానికి అవసరమైన పథకాలు వేయాలని చెబుతున్నాను. జరిగిన కొన్ని సంఘటనలు ఈ సభ దృష్టికి తీసుకు రాకతప్పదు. లక్షల కొలది డబ్బు ఖర్చు పెట్టారు. దానిలో విశేషం లేదు. వున్నవారు ఖర్చు పెట్టుకొన్నారు. ఇది డబ్బు వున్నవారి రాజ్యం కాబట్టి శాసన సభలో మెజారిటీ వుంటే కాని పరిపాలన చేయలేరు కాబట్టి పదో ఇరవయ్యో లక్షలు ఖర్చు పెట్టుకొని అధికారంలోకి వచ్చారు. అది వేరు. ఈ పరిస్థితులలో ఎవరు చేయగల్గింది ఏమీ లేదు.

ఏడు వేల రూపాయలని ఒక పనికి మాలిన లెక్క పంపించే విషయంలో ఎవరికీ దాని మీద విలువ లేదని అందరకూ తెలుసు. లక్షల కొలదీ డబ్బు ఖర్చు పెట్టారు. మద్యపాన నిషేదం వున్నా సారాయి విచ్చలవిడిగా పీపాలకు పీపాలు ఖాళీ అయ్యాయన్న సంగతి అందరికి తెలుసు. అవన్నీ మామూలు అయి పోయాయి. డబ్బు వుంది కాబట్టి ఓటర్లకు ఆశ చూపించటం, వత్తిడి చేయటం, దౌర్జన్యాలు జరపటం, పోలింగ్ దగ్గరకు ఏజెంట్లు రాకుండా చేయటం మొద లైనవన్నీ చేశారు. ప్రతి పక్షపార్టీల జండాలు పీకించటం, అసభ్యంగా తిట్టించటం మామూలే అయ్యాయి. వాటిని గురించి ఏ ఏ నియోజకవర్గంలో ఎట్లా జరిగింది ఉదాహరణలు ఇవ్వాలంటే ఈ సమయం చాలదు. ఆ రోజు అందరం కూర్చుని కోడ్ ఆఫ్ కాండక్ట్ ఆఫ్ ఎలక్షన్ చేసుకొన్నాము. కాని దానిలో ఒక్క అక్షరాన్ని కూడా పాటించలేదు. వాటిని అధికార పార్టీలో వున్న కాంగ్రెసువారు భగ్నం చేశారని నేను చెప్పకతప్పదు. అవన్నీ సహించాము. వాటిని ఎదుర్కొగలముకూడ. ఎదుర్కొన్నంత వరకే ప్రజాతంత్రం వుంటుందని అందరకూ తెలుసు. అంతేగాక పట్వారీలు, పటేలులు, పెత్తందార్లు తమ అధికారం ఉపయోగించి ప్రజల మీద వత్తిడి గురించి కూడ చెప్పదలచుకోలేదు. తమకు అనుకూలంగా పని చేయని టీచర్లను బదిలీ చేయటం గురించి కూడ చెప్ప దలుచుకోలేదు. అలా చెప్పాలంటే లెక్కలేనన్ని ఉదాహరణలు చెప్పవచ్చు.

ఇక, భూస్వాములు తుపాకులు చూపించి ప్రజలను బెదరించిన ఘట్టనలు కూడా ఉన్నాయి. ఈనాడుకూడా భూస్వాములు ఆవిధంగా చేస్తున్నారు ఇది న్యాయంకాదు, ప్రజాతంత్రం కాదు, ఇవన్నీచేసి ఎన్నికలలో గెలవడం. అది ఒక గెలుపుకాదు. ఈ వేళ ఆవిధంగా గెలవవచ్చు, అధికారం తమచేతిలో పెట్టుకోవచ్చు, అయితే ఈ రీతిగాచేస్తే భారత దేశంలో ప్రజాతంత్రం ఉండదనే సంగతి చెప్పుతున్నాను. ఇక ప్రభుత్వ యంత్రం చూడండి. యంత్రం అంటె ఇక్కడ పోలీసు ఉద్యోగస్థుల విషయం చెప్పుతున్నాను. మిగిలిన వాళ్లవిషయం అటువుంచండి. ఉపాధ్యాయులు మొదలైన వారికి ఎన్నికలు వచ్చినప్పుడు ఏవేవో ఆశలుచూపించ వచ్చును. నాకు వోటు ఇస్తే మీకొడుకులకు ఉద్యోగ మిస్తానని, ఇంకా ఏదోచేస్తానని చెప్పవచ్చు, అదంతా చేయించవచ్చు. లేకపోతే మంత్రులు వెళ్ళినప్పుడు అప్పటికప్పుడు ఆర్డర్లు వేయించినట్లుగా నటించవచ్చు, ఇవన్నీకూడా చేయవచ్చు కాని, అవి న్యాయమైన పద్ధతులు కావు. కొన్ని కొన్ని నియోజక వర్గాలలో ప్రభుత్వోద్యోగస్తులు జోక్యం చేసుకొన్నారు. ఈ రీతిగా జరిగితే ఎన్నికలవల్ల లాభములేదు. ఈ పద్ధతులన్నీ కూడా పనికిమాలిన పద్ధతులు. ఏమైనప్పటికీ, అయ్యా మీరు డబ్బుచూపిస్తామంటె, డబ్బుతో కుస్తీ పడతాము. దౌర్జన్యము చూపిస్తే, దౌర్జన్యముతో కుస్తీపడతాము మీ వుద్యోగస్తులు పక్షపాతముతో వ్యవహరిస్తే, దానికి కూడా మేము తట్టుకుంటాము, కాని గ్రామాలలో కాస్త ప్రచారము చేసుకొంటాము అంటే, దానికి కూడా పోలీసులు తలలు బద్దలుకొట్టి మామీద కేసులు పెడుతూవుంటె, ఇక ఎన్నికలంటె అర్థమేమిటి! ఈ ఘటనలన్నీ జరిగి నాయని చెప్పుతూవుంటె, సంజీవరెడ్డిగారు ఆవిధంగా ఏమిజరుగలేదని పార్టీలో మాట్లాడుతూ చెప్పినట్లు పత్రికలలో పడింది. విశాలాంధ్రలో కాదు,

కాంగ్రెసు పక్షము అభిమానంగా గలపత్రికలలో అనుకొంటాను. ఎటూ గవర్నరు ఉపన్యాసము గురించి మాట్లాడి నప్పుడు, "ఎన్నికలు న్యాయంగా జరగలేదని, అన్యాయం చేశామని ప్రతిపక్షం వారు చెప్పుతారు కనుక మనమూ చెప్పుతాము అన్యాయం చేయలేదని, వారు చెప్పేది పట్టించుకోనవసరం లేదులే, ఇది మామూలుగా జరిగే ప్రసంగమే" అని అనవచ్చును. వారి పార్టీలో ఆరకంగాచెప్పి ఉండవచ్చు, వారు 'ఈ రోజున శాసనసభలో అదేరకంగా చెప్పుతే చెప్పవచ్చు, కాని మేము serious గా చెప్పుతున్న విషయాలు గురించి మేము ఇదివరకే మెమొరాండాలు ఇచ్చాము. వాటిని serious గా ఆలోచించండని చెప్పుతున్నాను. ఇదే రీతిగా గనుక జరిగినట్లయితే, భవిష్యత్తులో మాత్రము మనకు చాలానష్టంకలుగజేస్తుంది. ఆవిధంగాభవిష్యత్తులో జరగకుండా చేయమని నా కోరిక. రెండవది, ఏదో ఎన్నికలలో చేస్తేచేశారు, కాని ఈ రోజు కూడా ఆ కక్ష సాధించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఎక్కడెక్కడయితే, కాంగ్రెసుకు వ్యతిరేకంగా, కమ్యూనిస్టులకు, కమ్యూనిస్టులు బలపరచిన వారికి వోటుచేశారో, అక్కడ వారిపైన కక్షసాధించడానికి ఈ నాటికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇది ఆపుచేయాలి లేకుంటే ఆ ప్రాంతాలలో ప్రజాతంత్రం కాదు, శాంతి భద్రతలు కూడా కాపాడడానికి సాధ్యంకాదు. కమ్యూనిస్టులను అరెస్టుచేయవచ్చు, జైళ్లలో పెట్టవచ్చు, కాని ఆ పద్ధతి మాత్రము సరియైన పద్ధతి కాదు. ఎన్నికలలో చేసినది తప్పని గుర్తించండి, కనీసం భవిష్యత్తులోనైన ఆవిధంగా చేయకుండా ఆలోచనలు, plans వేసుకోండని వారికిచెప్పుమన్నాను. ఈ రోజు కూడా ఆ కక్ష సాధించేదానికోసం పూనుకోవద్దని ఆ ఉదాహరణలు చెప్పుతున్నాను. ముఖ్యంగా తణుకు నియోజక వర్గంలో, చల్లపల్లి నియోజకవర్గంలో ఆ విధంగా జరిగింది. ఆలగడ్డ నియోజక వర్గములో చెరుకు factory ఉన్నది. అక్కడ సభ్యుడు, నాకు వ్యతిరేకంగా వోటుచేసినారు, మాకువ్యతిరేకంగా పనిచేసినారు కాబట్టి మీకు permits ఇవ్వమని చెప్పారు. బలిజపేటలో కూడా ఆ విధంగా జరిగింది. ఆ factory కి ప్రభుత్వము కూడ డబ్బుఇచ్చింది. ఒకవేళ ప్రభుత్వము డబ్బు లేదు అంతావారి స్వంతడబ్బే అనుకోండి, అయితే ఎన్నికలలో గెల్చినతరువాత, "మాకు వ్యతిరేకంగా వోటు చేశారు కాబట్టి, మా factory లో మీ చెరుకు ఆడమని" చెప్పడం ఈ విధంగా వారిపైన కక్షసాధించే విధానము దేశాన్ని ముందుకు తీసుకుపోయె విధానమేనా అని వారిని అడుగుతున్నాను. చల్లపల్లి నియోజకవర్గములో ఈ విధంగా జరుగుతూ ఉన్నది. తణుకు నియోజక వర్గములో జరుగుతూ ఉన్నది. ఇప్పుడు శ్రీ లచ్చన్నగారు చెప్పినట్లు బలిజపేట నియోజకవర్గములో జరుగుతున్నది. ఇది మాత్రము సరియైన పద్ధతి కాదని, చెప్పక తప్పదు. ఇతర నియోజక వర్గాలలో పోలీసులు ఏ విధంగా జోక్యం చేసుకొన్నారని చెప్పేముందు, ఈ హైదరాబాదు సంగతి. ఇందాకా చెప్పుతూ ఉంటిని, ఇక్కడ ఇత్తేహాదుల్ ముస్లిమీన్లను ఓడించారన్నారు. సంతోషమే, కాని ఆ ఎన్నికలలో ఏ విధంగా ప్రవర్తించారు? ముస్లింస్త్రీలు రిక్షాలలో బుర్కాలు వేసుకొని వోటు వేయడానికి పోతూ ఉంటె, ఆ బుర్కాలను లాగిపారేసి, ఆ స్త్రీల మీద ఉమ్మేసి, వారిని వోటింగుకు పోకుండా చేయడం జరిగింది. ఇది నేను చాలా బాధ్యతతో చెప్పుతున్నాను.

Sri Vasudev Krishnaji Naik:—It is a wrong allegation.

శ్రీ వి. సుందరయ్య:— ఏమీ జరగలేదని వారు చెప్పుతారని నాకు తెలుసు. నేను అనేక స్థళాల్లో enquiry చేసి చెప్పుతున్నాను. దీనిని అంగీకరించవలెనని నేను వారిని కోరడంలేదు. కాని ఆ విధంగా చేయడం మాత్రము సరిఅయినది కాదు. మనమంతా తలవంచుకోనవలసిన విషయమిది.

Sri N Sanjeeva Reddy:— No body has accepted it, therefore if he is alleging it, it is only an allegation by him and I do not think there is even ten percent truth in it.

శ్రీ వి. సుందరయ్య:— నూటికి పదిపాళ్ళయినా లేదన్నారు. పోనీ, నూటికి $9\frac{1}{2}$ పాళ్లు ఉన్నదని అంగీకరించినా, నాకు సంతోషమే. అందుచేత ఈ allegation కాదంటారని నాకు తెలుసును. కాని, వారు కాదన్నప్పటికి, ఇది జరిగినదనేది వాస్తవము. మనం ఈ రీతిగా ఇత్తేహాదుల్ ముస్లిమీన్లను ఓడించామంటె ఒక రకంగా సంతోషమే కావచ్చు కాని, ఈ పద్ధతితో చేస్తే ముస్లింలను మనవైపు తీసుకొంటామనేది మరింత కష్టమవుతుందే గాని, తేలిక కాదని, వారికి నేను చెప్పక తప్పదు. ఇక పోలీసులు ఎటువంటి పాత్ర వహించారు అనేది చూపిస్తాము. అన్నిచోట్ల పోలీసులు జోక్యం చేసుకొన్నారని మేము అనడంలేదు. వారు జోక్యంచేసుకొన్న చోట్లగురించే మేముచెప్పుతున్నాము. ఒక నియోజకవర్గంలో వారు జోక్యంచేసుకొన్నసరే, దాన్ని గురించి ప్రభుత్వము చాలా serious గా ఆలోచించవలసి యుంటుంది. మొన్న చెన్నూరు నియోజక వర్గములో ఏడునూతుల గ్రామంలో పోలింగు శాంతంగానె జరుగుతూ ఉండినది. అయినా అక్కడ ఒక కమ్యూనిస్టు కార్యకర్తను arrest చేసి పోలీసు వ్యాన్‌లో అతనిని దూరముగా తీసుకువెళ్ళి, చిదగగొట్టడం జరిగింది. అక్కడ పోలింగు శాంతంగా జరుగుచున్నచోట ఉన్నమామూలు పోలీసు వచ్చి, అక్కడబయట రిజర్వు పోలీసు వ్యాన్‌లో ఉన్న తుపాకులు కాల్చడం ఒకవేళ రిజర్వుపోలీసుమీద రాళ్లు విసరి వారినిచావగొట్టి ఉంటె, వారు ఆ విధంగాచేసి ఉంటె, ఆత్మరక్షణకోసం చేశారనా, అందులో అర్థం ఉండేది. కాని. వారు తుపాకులు కాల్చలేదు, పోలింగువద్ద ఉన్న ఒక మామూలు పోలీసు, అక్కడ పోలింగు శాంతంగా జరుగుతున్నప్పటికి, బయటికి వచ్చి అక్కడ ఉన్న రిజర్వు పోలీసు van లో ఉన్నటువంటి తుపాకులు తీసుకొని ప్రజలమీద కాల్చారు. దాని ఫలితంగా ఇద్దరు చనిపోయినారు. ఇద్దరికి గాయాలు తగిలి ఆస్పత్రులలో ఉన్నారు. పైగా, ఆత్మరక్షణ కోసం కాల్చారని మామీద కేసుపెడుతున్నారు. దానిమీద ఏమిజరుగుతుంది ఒక ఉద్యోగస్తుని అక్కడికి పంపుతారు విచారణచేయమని, అక్కడ అదివరకే పోలీసుదాడి జరిగి అక్కడ మగవాళ్లులేని పరిస్థితులు ఏర్పడినప్పుడు అక్కడమాకు సాక్ష్యం ఎవరు చెప్పుతారు ? ఆ నియోజకవర్గంలో గెల్చినటువంటి శాసన సభ్యుడయినా నోటీసు ఇచ్చి, ఈ విధంగా విచారణ కోరుతున్నామని చెప్పవచ్చు. సరియైన విచారణ చేయకుండా, నామినహా ఎవరినో వేయడము, కొద్దిమంది వెళ్ళి కాంగ్రెసుకు అనుకూలంగా ఉండే వాళ్లచేత ఏమిజరగలేదని, వీళ్లేదౌర్జన్యం చేశారని, దానిమీద ఆవిధంగావారు చేయడం జరిగిందని చెప్పితే అది న్యాయమా?

ఆ విధంగా కాకుండా, public గా ఒక Judicial enquiry చేయండి enquiry చేసిఅటువంటి సాక్ష్యాలు వస్తున్నదంటె, అప్పుడు వాళ్లమీద చర్య తీసుకోండి. ఆ గ్రామంలో కమ్యూనిస్టులకు అధికంగా వోటు పడుతున్నప్పుడు పోలింగు శాంతంగా జరుగుతున్నప్పుడు, ఆ విధంగా అనవసరంగా కాల్పులు చేయడం జరిగింది. దాన్ని గురించి serious గా ఆలోచించి తగినచర్య తీసుకొనవలెనని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

Mr. Speaker :—The hon'ble Minister for Finance has to present the budget at 11 O' clock. If you want to take some more time you can do so after the budget is presented. It is nearing 11 O' clock.

శ్రీ పి. సుందరయ్య :—అలా గేనండి. ఇంకొక 15 నిముషాలు కావలసి వుంటుంది.

Mr. Speaker :—In that case you can speak after the budget is presented.

CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE.

re :-Water supply to second crop under K. C. Canal.

Mr. Speaker :—Before the budget is presented by the hon'ble Minister for Finance, I wish to bring to the notice of the House that Sri Ayyapu Reddy has given notice calling for attention of the House regarding the non-availability of sufficient water in K. C. canal for the standing crops. If the hon'ble Minister for Irrigation is prepared he can make a statement ; otherwise if he wants time he can certainly have time.

* *Sri E. Ayyapu Reddy* (Midthur) :—Sir, I beg to bring to the notice of the hon'ble Minister for Irrigation and Power, the grave concern of the ryots under the K. C. canal with regard to the supply of water to the standing second crop. Expecting the usual supply as in the previous year the ryots in the K. C. canal area have raised the second crop over about 20,000 acres. As the first crop in this year was a failure the ryots are depending entirely on the second crop. The supply of water became very scarce from the 18th February till almost the 10th of this month. It is apprehended that this supply which is unassured and arbitrary would cease at any time. Scarcity of supply has already resulted in tampering with the sluices, cross-bunding and consequential rioting among the villagers Crops worth over Rs. 10 lakhs which can be harvested by a further few weeks supply of water stand precariously poised between failure and success. There is more than 4,000 cusecs of water in the river at Sunkesala though only 1,800 cusecs for the canal can well serve the needs of the standing crop. Under these circumstances, I request the hon'ble Minister to attend to this problem immediately. Also the bridges and causeways which are the life-line of communications for about 60 villages along the K. C. canal which ought to have been completed by this time have not even

seen a beginning. Unless the ensuing closure period is utilised there will be no chance of their being completed even by 1963. On account of the widening and deepening of the canal immediately after June most of the above 60 villages get completely isolated. In some of the villages, the ryots will not be in a position even to cultivate their lands except at a huge risk to the life of men and cattle. It is therefore prayed that the hon'ble Minister be pleased to make it clear as to whether the construction of the bridges and causeways would be taken up immediately or not. I also thank you, Mr. Speaker, sir, for permitting me by exercising your powers under 259 and 263 of the Andhra Pradesh Legislative Assembly Rules, to move this matter of urgency.

PRESENTATION OF THE BUDGET FOR 1962-63, (VOTE ON ACCOUNT).

Mr. Speaker :—I now call upon the hon'ble Minister for Finance to present the budget for 1962-63.

ఆర్థిక మంత్రి (శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి) :—అధ్యక్షా, 1962-63 సంవత్సరపు ఆంధ్ర ప్రదేశ్ బడ్జెట్టును సమర్పిస్తున్నాను. అయితే, ఇది తాత్కాలికపు బడ్జెట్ మాత్రమే. ప్రస్తుతానికి వేసుకొన్న బడ్జెట్ మాత్రమే. ఇప్పుడు ఉన్న సిబ్బంది వగైరాల నిర్వహణకు, ఇదివరకే అమలుజరుగుతున్న పథకాలను కొనసాగించడానికి కావలసిన ధనాన్ని, ఇప్పటి రెవిన్యూను, ఇతర ఆదాయాన్ని లెక్కలోకి తీసుకొని, ఈ బడ్జెట్టును తయారుచేయటం జరిగింది. కొత్త మంత్రి వర్గపు నూతన విధానాలనుగాని, నిర్ణయాలనుగాని ఈ బడ్జెట్ ద్యోతకం చేయదు. కొత్త మంత్రివర్గం ఏర్పడింది యిటీవలనేగాబట్టి, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గురించి వివరంగా పరిశీలించటానికి వ్యవధిలేకుండెను.

ఈ సంవత్సరం, అనగా ఆర్థిక సంవత్సరం త్వరలో ముగింపుకు వస్తోంది. సమగ్రమైన బడ్జెట్టును పరిశీలించటానికై గౌరవ సభ్యులు సమావేశమయ్యేంత వరకు, ప్రస్తుతసిబ్బంది వగైరాల నిర్వహణకుగాను తగినంత ధనాన్ని ప్రభుత్వానికి సమకూర్చటం అవసరం. అందుకని, ఈ సంవత్సరం జులై 31 వ తేదీవరకు ఖర్చుకు సమ్మతిని పొందాలని అనుకున్నాం.

1960-61 లెక్కలను ఆధారంచేసుకొని రాష్ట్రపు ఆర్థిక పరిస్థితిని గురించి క్లుప్తంగా చెప్పుతాను. 1961-62 సంవత్సరపు సవరించిన అంచనాలను కూడా లెక్కలోకి తీసుకొనటం జరుగుతుంది. ఆ తర్వాత 1962-63 వ సంవత్సరపు బడ్జెట్ అంచనాలను గురించి తెలియజేస్తాను.

1960-61 లెక్కలు

ఆ సంవత్సరపు రెవిన్యూ జమ మొత్తం రూ. 85.29 కోట్లు, మరి, రెవిన్యూ ఖాతాకింద జరిగిన ఖర్చు రూ. 84.98 కోట్లు. అంటే మిగులు రూ. 31 లక్షలు. ఇక ఆ సంవత్సరంలోని పెట్టుబడి వినియోగం రూ. 32.10 కోట్లు. కాగా, ప్రజలనుంచి పొందే ఋణం కింద, నిలవ నిధుల కింద, అప్పుల కింద, అడ్వాన్సుల కింద రూ. 31.77 కోట్ల మొత్తం నికరంగా జమ అయింది.

1961-62 సంవత్సరపు సవరించిన అంచనాలు

1961-62 బడ్జెట్ అంచనాలకు బట్టి, రెవిన్యూ రూ. 85.13 కోట్లు ఖర్చు రూ. 87.63 కోట్లు. అంటే తరగు రూ. 2.50 కోట్లు ఉండగలదని భావించ బడింది. కాని సవరించిన అంచనాల బట్టి, రెవిన్యూ కింద రూ. 87.54 కోట్లు జమ అవుతాయని, ఖర్చు రూ. 93.31 కోట్లు అని తేలింది. అంటె రెవిన్యూ తరుగు రూ. 5.77 కోట్ల దాకా పెరగవచ్చునన్నమాట. ఆ సంవత్సరంలో అనుకోకుండా కొన్ని కొత్త బాధ్యతలకు పూనుకోవలసి వచ్చింది. అదే కారణం—తరగులోని పెరుగుదలకు. ఉదాహరణకు, కరువు భత్యాన్ని జీతంలో కలిపేయటంవలన, గ్రామోద్యోగుల జీతాన్ని పెంచటంవలన, తమ అజ్మాయిషీ కిందనున్న విద్యాసంస్థల నిర్వహణకుగాను జిల్లా పరిషత్తులకు, పంచాయతీ సమితులకు ఇచ్చే గ్రాంట్లను అధికం చేయటంవలన, ఉస్మానియా విశ్వవిద్యాలయానికై రూ. 3 కోట్ల మూలనిధికిగాను రూ. 1.89 కోట్లు ఇవ్వటం వలన, రోడ్లు రవాణా వగైరాలకై స్థానిక సంస్థలకు ప్రత్యేక గ్రాంట్లను ఇవ్వటంవలన అనుకోకుండా ఖర్చు పెరిగింది. అందుమూలాన రెవిన్యూ తరుగు పెరిగింది.

ఇక ఆ సంవత్సరంలో పెట్టుబడి వినియోగం రూ. 31.49 కోట్లు ఉండ గలదని భావించ బడింది—మరి మొదటి అంచనాల ప్రకారం అయితే రూ. 34.56 కోట్లు. బహిరంగ ప్రజాఋణం ద్వారానూ, చిన్న పొదుపు ఉద్యమంద్వారానూ నికరంగా వరుసన రూ. 10.42 కోట్లు, రూ. 2.50 కోట్లు రాగలవని అనుకోవటం జరిగింది. కాని ఇప్పటి లెక్కల ప్రకారం ఆ మొత్తాలు ఇలా ఉన్నయ్— ప్రజాఋణం రూ. 9.43 కోట్లు. చిన్న పొదుపుఉద్యమంలో 1.50 కోట్లు. నిలవ నిధులకింద, అప్పుల కింద, అడ్వాన్సులు వగైరాల కింద జరిగే వ్యవహారాల ప్రకారం నికరంగా రూ. 17.68 కోట్లు రాగలదని అంచనా వేయబడింది. అంటె 1961-62 సంవత్సరం మార్చి నెల 31 వ తేదీకి రూ. 7.15 కోట్ల తరుగుతో ముగింపుకు వస్తుందన్నమాట.

1962-63 సంవత్సరపు బడ్జెట్ అంచనాలు

ఇక 1962-63 సంవత్సరపు బడ్జెట్ అంచనాలను చూద్దాం. ఈ సంవత్సరపు మొత్తం రెవిన్యూ జమ రూ 111.22 కోట్లు ఉండగలదని భావిస్తున్నాం. వివరాలు క్రింద ఉన్నాయి.

	1961-62 సవరించిన అంచనాలు రూ. కోట్లు	1962-63 బడ్జెట్ అంచనాలు రూ. కోట్లు
(అ) మామూలు రెవిన్యూ	79.15	93.87
(ఆ) మూడవ ఆర్థిక సంఘపు తీర్పుప్రకారం రెవిన్యూలో వచ్చే పెరుగుదల	...	6.41
(ఇ) ప్రణాళికా పథకాలకుగాను లభించగల కేంద్ర గ్రాంట్లు	8.39	10.94
మొత్తం	87.54	111.22

ఈ తారతమ్యాల కారణాలగురించి, బడ్జెట్టుపై ఆర్థికశాఖ కార్యదర్శి సమర్పించిన వివరణ నివేదికలో వివరంగా తెలియజేయటమైంది.

ప్రభుత్వపు వ్యాపార సంస్థలకు సంబంధించిన నిర్వహణ ఖర్చులను ప్రభుత్వపు లెక్కల్లో చూపించే విధానంలో కొన్ని మార్పులను చేయటం జరిగింది. ఇదే ముఖ్యకారణం—వచ్చే సంవత్సరపు మామూలు రెవిన్యూలోని పెరుగుదలకు. ఇంతవరకు నిర్వహణ ఖర్చులను (డిప్రిసియేషన్, వడ్డీలతోసహా) మొత్తం జమల్లో తగ్గింపులుగా చూపుతూ వచ్చాం. కాని కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ సలహామీద, కేంద్ర ప్రభుత్వ విధానం బట్టి, మొత్తం జమలను బడ్జెట్ రెవిన్యూ పద్దుకింద చూపాలని, నిర్వహణ ఖర్చులను ఖర్చువైపు చూపాలని, నిర్ణయించటం జరిగింది. అందుమూలంగా, రెవిన్యూ జమ ప్రభుత్వ వ్యాపార సంస్థల నిర్వహణ ఖర్చుల మొత్తానికి సమానంగా పెరిగింది. ఎందుకంటె ఈ ఖర్చుల అంకెలను ఖర్చువైపుకు మార్చటం జరిగింది. ఆయా పద్దులను నిర్ణయించే విషయంలో చేసిన ఈ మార్పుల మూలంగా, జమవైపున రూ. 12.03 కోట్ల పెరుగదల కనబడుతోంది. అదే పెరుగుదల ఖర్చువైపున కనబడుతుంది. ప్రభుత్వ ఎక్సైజ్ సుంకాలకింద (రూ. 0.88 కోట్లు), నిలవ నిధుల్లోంచి తీసుకునే మొత్తంకింద (రూ. 1.40 కోట్లు) మిగతా పద్దులకింద (రూ. 0.46 కోట్లు) వచ్చే అధిక ఆదాయాన్నికూడా 1962-63 బడ్జెట్ అంచనాల్లో లెక్కలోకి తీసుకున్నాం.

వచ్చే ఏడాది రెవిన్యూ పెరుగుదలకు సంబంధించిన మరొక ముఖ్యమైన అంశం మూడవ ఆర్థిక సంఘపు తీర్పు. రెండవ ఆర్థిక సంఘపు సిఫార్సుల ప్రకారం చేసుకున్న ప్రస్తుతపు ఏర్పాటునుబట్టి వివిధ కేంద్రపన్నుల్లో రాష్ట్రానికి వచ్చేవాటా, మొత్తం రూ. 16.36 కోట్లు—రాజ్యాంగపు 275 (1) వ సూత్రం ప్రకారం ఏడాది సహాయపు గ్రాంటుకింద వచ్చే రూ. 4 కోట్లు కాక. మూడవ ఆర్థిక సంఘంవారు కొన్ని నెలలక్రితం మన రాష్ట్రానికి వచ్చారు. మన ఇబ్బందులను అవగతంచేసుకున్నారు. మూడవ ప్రణాళికకు సమకూర్చుకోవలసిన

డబ్బు విషయంలో అదనపు వసతుల అవశ్యకత గూడా వారి దృష్టిలోకి వచ్చింది. కేంద్ర ప్రభుత్వపు పన్నుల్లో లభించే మామూలు వాటాకు అదనంగా, ఆంధ్ర ప్రదేశ్‌కు సహాయ గ్రాంటుకింద అధిక మొత్తాన్ని మంజూరు చేయవలసిందిగా సిఫార్సు చేశారు కూడా. అది ఆమోదము కూడ అయింది. ఇందుకుగాను, వారికెంతో కృతజ్ఞులం. గౌరవసభ్యులకు కూడా ఈ సందర్భంలో మా కృతజ్ఞతలు చెప్పుకోవాలి. అలాగే వివిధ సంస్థలకు వర్తమానాలకు కూడా. ఎందుకంటె వివిధ ప్రతినిధులు ఆర్థిక సంఘాన్ని కలుసుకుని, కేంద్ర ప్రభుత్వపు పన్నుల్లోంచి ఇంకెక్కువ వాటాను కేటాయించవలసిందని, అలాగే సహాయ గ్రాంట్ల కింద అధిక మొత్తాన్ని మంజూరు చేయాలని ఉద్ఘాటించారు.

కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన మూడవ ఆర్థిక సంఘపు సిఫార్సుల ప్రకారం ఆంధ్ర ప్రదేశ్‌కు వచ్చేనాలుగేళ్లూ ఏడాదికి రూ. 6.40 లక్షలు అదనంగా లభించ గలవు. వివరాలు :—

పద్దు	1961—62 బడ్జెట్ అంచనాల ప్రకారం రూ. కోట్లు	1962—63 బడ్జెట్ అంచనాల ప్రకారం రూ. కోట్లు
1. ఆదాయపు పన్నులో రాష్ట్రపు వాటా	6.56	6.92
2. కేంద్ర ప్రభుత్వపు ఎక్సైజు సుంకాల్లో రాష్ట్రపు వాటా		
(అ) మూల సుంకాలు	3.41	6.01
(ఆ) అదనపు సుంకాలు	2.90	2.90
3. ఎస్టేట్ డ్యూటీలో రాష్ట్రపు వాటా	0.19	0.33
4. రాజ్యాంగపు 275 (1) వ సూత్రం ప్రకారపు సహాయ గ్రాంటు	4.00	9.50 (4 and 5 together)
5. కంపెనీల పన్నుల విధానంలోని మార్పుల ప్రకారం ఆదాయపు పన్నులోని రాష్ట్రపువాటలో కలిగిన నష్టానికి పరిహారం	2.18	
6. రైల్వే రుసుములపై పన్ను స్థానే లోపాయకారీ గ్రాంటు	1.12	1.11
మొత్తం	20.36	26.77

రూ. 9.50 కోట్ల సహాయపు గ్రాంటులోంచి, రూ. 50 లక్షల మొత్తాన్ని రాష్ట్రంలోని రోడ్లు, రవాణాల అభివృద్ధికిగాను ప్రత్యేకించాలి. అలాగే క్షామ నివారణనిధికిగాను రూ. 75 లక్షలు ఇవ్వాలి.

ఈ సందర్భంలో ఒక విషయం చెప్పాలి. రాజ్యాంగపు 275 (1) వ సూత్రం కింద లభించే సహాయపు గ్రాంట్ల విషయంలో ఆంధ్ర ప్రదేశ్‌ది ద్వితీయ స్థానం. ఒరిస్సా తర్వాత ఆంధ్ర ప్రదేశే.

మూడవ ఆర్థిక సంఘంముందు రాష్ట్ర దృక్పథాన్ని రూపొందించి నివేదించటంలో మన ఉద్యోగులు చాల కష్టపడి పనిచేశారు. ఈ సందర్భంలో వారిని అభినందిస్తున్నాను.

కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించే పథకాలతోసహా ప్రణాళికా పథకాలకుగాను కేంద్ర ప్రభుత్వపు గ్రాంట్లు వచ్చే ఏడాది రూ. 10.94 కోట్లు ఉండగలవని అంచనా వేయబడింది.

ఖర్చువైపున బడ్జెట్‌లో మొత్తం సర్వీస్ ఖర్చు రూ. 113.35 కోట్లు అని చూపబడింది. అయితే సవరించిన అంచనా రూ. 93.31 కోట్లు. వివరాలు దిగువ విధంగా ఉన్నాయి :—

	1961–62 సవరించిన అంచనాలు	1962–63 బడ్జెట్ అంచనాలు
	రూ. కోట్లు	
1. మామూలు అంచనా	76.83	94.35
2. ప్రణాళికా ఖర్చు		
(అ) రాష్ట్ర ప్రణాళిక	15.03	16.00
(ఆ) కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించే పథకాలు	1.45	3.00
మొత్తం	93.31	113.35

ఈ అంకెల మార్పులను గురించి ఆర్థిక కార్యదర్శి తమ నివేదికలో వివరించారు.

మామూలు ఖర్చులోని పెరుగుదలకు సంబంధించిన ముఖ్య కారణాన్ని ఇంతకుమునుపే సూచించాను. ప్రభుత్వ వ్యాపార సంస్థల నిర్వహణ ఖర్చులను లెక్కల్లో చూపించే పద్ధతిలో మార్పు తెచ్చాం. అదే ప్రధాన కారణం. ఆ విధంగా రూ. 12.03 కోట్ల పెరుగుదల ఏర్పడింది. ఇక ప్రభుత్వోద్యోగుల జీతాలను సవరించటం, కరువు భత్యాన్ని జీతంలో కలపటం, గ్రామోద్యోగుల జీతాలను పెంచటం, (యీ మూడింటికిగాను పూర్తి సంవత్సరాని కవసరమైన

మొత్తాలను కేటాయించటం) జిల్లా పరిషత్తులకు, పంచాయతీ సమితులకు, విద్యా సంస్థల విషయమై గ్రాంట్లను అధికంచేయటం, వివిధశాఖల పని పాటలు పెరగటం గ్రేడ్ల ప్రకారం ఇచ్చే ఇంక్రిమెంట్లు—మిగతా పెరుగుదలకు ఇవి కారణాలు. పంచదార చెరకు ప్రాంతంలో రోడ్లనిర్మాణానికి, అదనంగా(రూ. 10లక్షలు), రోడ్ల నిర్వహణకు అదనంగా (రూ. 35 లక్షలు) బడ్జెట్‌లో కేటాయింపులు చేయబడినై.

రెవిన్యూ ఖాతా క్రింద జరిగే వ్యవహారాలవలన రూ. 2.13 కోట్ల తరుగు ఏర్పడవచ్చు. వివరాలు :—

			రూ. కోట్లు
రెవిన్యూ జమలు	...	...	111.22
ఖర్చు ...	...	...	113.35
		తరుగు	2.13

వచ్చే ఏడాది ప్రణాళికా పథకాలకు, ప్రణాళికకు చెందని పథకాలకు అయ్యే పెట్టుబడి వినియోగం రూ. 29.83 కోట్లు ఉంటుంది. వివిధ పద్దులకింద అప్పుల, అడ్వాన్సుల ఖాతాన పంపిణీలు రూ. 15.48 కోట్లదాకా ఉంటయ్.

స్థూలంగా వివరాలు ఇలా ఉంటాయ్:—

పెట్టుబడి ఖర్చు :	(రూ.కోట్లు)
1. నాగార్జునసాగర్ ప్రాజెక్టు	9.00
2. మిగతా నీటిపారు ప్రాజెక్టులు	5.98
3. పబ్లిక్ వర్కు్స (కట్టడాలు, రోడ్లు)	4.54
4. పారిశ్రామిక అభివృద్ధి	4.12
5. విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులు	3.97
6. జమీందారులకు నష్టపరిహారం	1.04
7. మిగతా అంశాలు	1.18
మొత్తం	29.83

అప్పులు, అడ్వాన్సులు :	
1. రైతులకు అప్పులు, అడ్వాన్సులు	5.88
2. విద్యుచ్ఛక్తి సంస్థకు అప్పు	3.09
3. మంచినీటి సప్లై, మురుగుపారుదల వగైరా పథకాలకై పురపాలక సంఘాలకు అప్పులు	1.52
4. సమాజ వికాస కార్యక్రమంకింద అప్పులు	1.21
5. అమాంబాపతు అంశాలు	3.78
మొత్తం	15.48

తిరిగి చెల్లింపుకు చేసే కేటాయింపుపోగా, వచ్చే ఏడాది ప్రజాఋణం రూ. 8.72 కోట్లను సమకూర్చగలదని భావిస్తున్నాం. చిన్న పొదుపు ఉద్యమంవల్ల లభించేదాంట్లో రాష్ట్రానికి వచ్చేవాటా రూ. 3 కోట్లు. నిలవనిధుల కింద, మిగతా అప్పుపద్దులకింద జరిగే వ్యవహారాల వలన రూ. 17.74 కోట్లు నికరంగా లభించవచ్చు. ఈ రెవిన్యూపద్దు, పెట్టుబడిపద్దు, అప్పుపద్దు--వీటన్నిటి వ్యవహారాల మొత్తం ఫలితంగా నికరమైన తరుగు రూ. 2.50 కోట్లు ఉంటుంది.

ప్రణాళికా వినియోగం

ఆంధ్ర ప్రదేశ్ మూడవ పంచవర్ష ప్రణాళిక మొత్తం వినియోగం రూ. 305 కోట్లు. ఇందులో రూ. 48.54 కోట్లు ప్రస్తుతపు ఆర్థిక సంవత్సరంలో ఖర్చు అవుతయ్. 1962-63 కార్యక్రమంకింద రూ. 49.97 కోట్లు ఖర్చు అవుతయ్. ఇందులో రూ. 16 కోట్లు రెవిన్యూ ఖాతాకింద, మిగతా రూ. 33.97 కోట్లు వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అప్పులు, అడ్వాన్సులతో సహా పెట్టుబడి ఖాతాకింద ఖర్చు అవుతయ్. ప్రణాళికా పథకాలకు సంబంధించిన పూర్తివివరాలు బడ్జెట్ పత్రాలతోపాటు అందజేసిన ప్రత్యేక సంపుటిలో పేర్కొనబడినై. ముఖ్యమైన పద్దులవారీగా వివరాలు:—

	(రూ.కోట్లు)
1. వ్యవసాయ కార్యక్రమాలు	12.37
2. నీటిపారుదల, విద్యుచ్ఛక్తి	21.45
3. పరిశ్రమలు, ఖనిజాలు	4.79
4. రోడ్లు, రోడ్డురవాణా	2.76
5. సాంఘిక వసతులు	8.09
6. అమాంబాపతు	0.51
మొత్తం	49.97

రూ. 49.97 కోట్ల మొత్తంలో, రూ. 19.33 కోట్లు తెలంగాణాలో ఖర్చు అవుతయ్. మిగతా రూ. 30.64 కోట్లు ఆంధ్ర ప్రాంతంలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలకై వినియోగింపబడుతై.

ప్రణాళికాసమితి 1962-63 సంవత్సరానికి రూ. 33 కోట్ల కేంద్ర ప్రభుత్వ సహాయం లభించగలదని సూచించింది. ఇప్పటి అంచనాలు, నిర్ణయాల ప్రకారం, రాష్ట్రప్రభుత్వం రూ. 13.49 కోట్లను సమకూర్చుకో గలుగుతుంది. ఇందులో రూ. 7.15 కోట్లు వెంటనే కావాలి—ఎందుకంటె సంవత్సర ప్రారంభంలోవున్న తరుగును వెంటనే రద్దుచేసుకోవాలి. అంటె 1962-63 ప్రణాళికా కార్యక్రమానికి డబ్బును సమకూర్చుకొనటానికి కనబడే నికరవసతులు రూ. 39.34 కోట్లదాకా వుండగలవు. కాని అనుకొన్నవ్యయం రూ. 49.97కోట్ల దాకా

వుంటుంది. అనగా మొత్తం తరుగు—ఉన్నవసతులకు, ప్రణాళికా వినియోగానికి మధ్యనున్నలోటు మొత్తం—రూ. 10.63 కోట్లు వుంటుంది. ఈ ఏడాది ఈ మొత్తాన్ని భర్తీ చేసుకొనటానికి మార్గాలను ఆలోచించాలి. కాబట్టి వచ్చే ఏడాది ప్రణాళికా పథకాలను రెండు అంచెలుగా అమలు జరుపాలని నిశ్చయించాం. మొదటిదశ రూ. 42 కోట్లకు పరిమితమై ఉంటుంది. రెండవదశకు మరొక ఎనిమిది కోట్లు అవసరమౌతయ్. వచ్చే శాసనసభ సమావేశంలో పన్నులకుగాను ప్రభుత్వ ప్రతిపాదనలు ఆమోదింపబడిన తర్వాత, రెండవదశ విషయం చూసుకోవచ్చు.

సాధనా సదుపాయాల పరిస్థితి

గడచిన కొలది సంవత్సరాలనుంచి రాష్ట్రపు ఆర్థిక పరిస్థితి ఏమంత తృప్తికరంగాలేదు. ఎందుకంటె రెండవ ప్రణాళిక అవసరాలు, ఉన్నత లక్ష్యాలు వీటిభారం గురుతరమైంది. ఈ ఇబ్బందులు ఉన్నప్పటికి, ప్రభుత్వం రెండవ ప్రణాళిక క్రింద సుమారు రూ. 189 కోట్లను ఖర్చుపెట్ట గలిగింది—మొదట్లో రూ. 175 కోట్లనే లక్ష్యంగా పెట్టుకున్నాం. ఈ సందర్భంలో కేంద్ర ప్రభుత్వానికి, రిజర్వు బ్యాంకుకు మనం మన అభినందనలను అర్పించాలి. మనకెప్పుడూ వారి సహకార సహాయాలు లభిస్తూనే ఉన్నయ్.

సాధనా సదుపాయాల పరిస్థితి ఇంకా చిక్కుగానే ఉంది. రిజర్వు బ్యాంకు ఓవర్ డ్రాఫ్ట్ మీద ఆధారపడే స్థితిలోనే మనం ఇంకా ఉన్నాం. కాగా కొత్త సంవత్సరం రూ. 7.15 కోట్ల తరుగునిల్వతో ప్రారంభం అవుతుందని అనుకుంటున్నాం. 1962-63 సంవత్సరపు బడ్జెట్ అంచనాలు కూడా మొత్తంమీద తరుగునే సూచిస్తున్నయ్.

మూడవ ప్రణాళికా కాలంలో కొత్త పన్నుల ద్వారా రూ. 45 కోట్లను సమకూర్చుకొనటానికి మనం పూనుకున్నాం. వివిధ కారణాలమూలంగా 1961-62లో ఎలాంటి కొత్త పన్నులను ప్రవేశ పెట్టటానికి వీలులేక పోయింది. ఆ విధంగా మనకు ఒక సంవత్సరకాలం గడచిపోయింది. కాబట్టి వచ్చే నాలుగేళ్లలో రూ. 45 కోట్లను సమకూర్చు కొనటానికిగాను మనం పన్నుల విధానాన్ని ధైర్యంగా రూపొందించుకోవలసిన ఆవశ్యకత ఉంది.

రాష్ట్రపు ఆర్థిక పరిస్థితిని స్థిరపరచటంలో ప్రభుత్వం గౌరవ సభ్యుల నుండి సంపూర్ణమైన సహాయ సహకారాలను పొందగలదనే నమ్మకం నాకు ఉంది.

ఇంతకు మునుపు చెప్పినట్లు, వచ్చే నాలుగు నెలల్లో, అనగా, 1962 ఏప్రిల్, జులై దాకా కాగలదనుకున్న ఖర్చుకు అవసరమైన మొత్తానికి శాసనసభ ఓటును (ఓట్ ఆన్ ఎక్కౌంట్) అభ్యర్థిస్తున్నాను.

నా ప్రసంగాన్ని శ్రద్ధగా విన్నందుకు నేను గౌరవసభ్యులను అభినందిస్తున్నాను.

జై హింద్!

CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE.

re : WATER SUPPLY TO SECOND CROP UNDER K. C. CANAL.

Sri A. C. Subba Reddy :— The total localised ayacut under the K. C. Canal is finally fixed at 2.78 lakhs acres of which 1,84,800 acres lie in Kurnool district. and 93,200 acres lie in Cuddapah district. This is inclusive of the old area under irrigation which will be stablised. The supply of water in the canal as a result of improvements effected is sufficient to irrigate this extent. The hon. member says that the first crop under the canal was a failure this year. The Chief Engineer, Irrigation states that he has not received any report about the failure of the first crop under the canal. There is however standing crop over an extent of about 20,000 acres under the canal during this season. The Chief Engineer, states that difficulties were experienced in supply of water only for about 2000 acres under the high level sluice. Instructions have already been issued by the Chief Engineer, Irrigation to the local officers to arrange for supplies and to see that the standing crop is not affected as far as possible by drawing the requisite supplies. The Chief Engineer Irrigation also reports that he has not received any report about the rioting due to the cross-bunding under channel. As regards construction of causeways and bridges, under the K. C. Canal. the Government has already given general approval to the proposal of the Chief Engineer for their construction at a cost of 45 lakhs debting the cost to the scheme. Some technical staff have also been sanctioned for construction of the bridges. The Chief Engineer, Irrigation has reported that Superintending Engineer, Anantapur Circle has proposed to take up the construction of the same, during the closure period of the K. C. Canal depending upon the budget provision that is made available.

శ్రీ వావిలాల *గోపాలకృష్ణయ్య* (సత్తెనపల్లి):— అధ్యక్షా, ఒక మనవి. మంత్రి గారి 'బడ్జెటు ప్రసంగము' అయిదవ పేజీలో—ప్రణాళికా పథకాలకు సంబంధించిన పూర్తి వివరాలు బడ్జెటు ప్రసంగముతో అందజేసిన ప్రత్యేక సంచికలో పర్పరుపబడినవి అని వుంది. కాని యింతవరకు ఆ కాగితాలు మాకు అందలేదు.

Mr. Speaker :—They are being supplied please.

MOTION ON ADDRESS BY THE GOVERNOR.

శ్రీ *వి. సుందరయ్య*:— అధ్యక్షా, ఎవరో కొంతమంది కార్యకర్తలపై కాంగ్రెసువారు దౌర్జన్యాలను జరిపినారనో, జండాలు పీకేశారనో, అలాంటి విషయాలను యిప్పుడు నేను ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ప్రముఖ వ్యక్తుల సమక్షములలో యిటువంటి పనులు జరుగుతూ వుంటే వారు అటువంటి పనులను ప్రోత్సహించడం మాత్రం చాలా అన్యాయమని చెప్పవలసివస్తున్నది. ఉదాహరణకు కొండా లక్ష్మణ్ గారినే తీసుకోండి. వారు ప్రస్తుతము యిక్కడ లేకపోయినప్పటికి ఎన్నికలలో వారు మంత్రి హోదాతోనే పోటీ చేయడం జరిగింది. 19 వ తేదీన వోటింగు జరిగింది. ముందు తేలిగ్గానే గెలుస్తామను

కున్నారు. తరువాత, గెలుస్తామో, లేదో అనే అనుమానం వచ్చింది. తనకు వ్యతిరేకంగా పని చేశారని సామలవారి లింగోట అనే గ్రామంలో రాత్రి రెండు గంటలకు తమ మనుష్యులతో వెళ్లి, అక్కడ కమ్యూనిస్టు పార్టీకి ప్రచారం చేసిన దేవరకొండ పాపయ్య అను వ్యక్తిని, ఆయన వద్దంగి కుటుంబములోని వారు, 'నువ్వు నాకు వ్యతిరేకంగా పని చేస్తావా ?' అని కాలితో తన్నడం జరిగింది. దానిని మా నాయకుడు రావి నారాయణరెడ్డిగారు పత్రికా విలేఖరుల ముందు పెట్టారు. దానికి 'నేను చెయ్యలేదు' అని వారు మళ్లీ పత్రికా ప్రకటన చేశారు. ఆ విధంగా చేసి, నేను చెయ్యలేదు అన్నంత మాత్రాన అది పోతుందా? దానిపై ప్రభుత్వమేమైనా పోలీసు విచారణ జరిపిందా? చర్య ఏమైనా తీసుకుందా ? పెద్ద హోదాలలో వున్నవాళ్లు యీ విధంగా సామాన్య ప్రజలపై దౌర్జన్య చర్యలు చేస్తుంటే యింక వారికి రక్షణ లేదా అని అడుగుతున్నాను. 'నేను చెయ్యలేదు' అని వారు అనగానే అది ప్రభుత్వం నమ్మడమేనా ? దానిపై యింక విచారణ జరుపవలసిన అగత్యం లేదా ? వాస్తవాన్ని తెలుసుకొనడానికి ప్రయత్నించరా? ఇప్పటికైనా చర్య తీసుకొనరా అని అడుగుతున్నాను.

Sri C. Madhava Reddy (Boath): —Is it in order to make allegations against Members who are not present here to reply to the allegations?

Mr. Speaker:—If the matter is not sub Judice, the Hon. Member can make a statement, but if it is sub judice, it is better to drop it.

శ్రీ వి. సుందరయ్య:— కేసు పెట్టలేదు. కేసు పెడితేగదా సబ్ జుడిస్ అవుతుంది.

Mr Speaker:—He is at liberty to bring to the notice of the House any irregularities committed.

శ్రీ వి. సుందరయ్య:— అధ్యక్షా, అంతేకాదు. నల్లగొండ జిల్లాలోని మిర్యాలగూడెంలోను, వరంగల్లు జిల్లా నరసన్నపేట, మానుకోట మొదలగు ప్రాంతాలలో సామాన్య ప్రజలకు రక్షణ లేకుండా పోయింది. అక్కడ కాంగ్రెసువారు జరిపిన దాడులను గూర్చి నేను చెప్పడం లేదు. అక్కడ పోలీసు వారు తమ కర్తవ్యాన్ని ఎంతవరకు నిర్వర్తించారని అడుగుతున్నాను. కాంగ్రెసువారు డబ్బు ఖర్చు పెట్టడాన్ని గూర్చి, సారా త్రాగించడాన్ని గూర్చి, పోలింగు ఏజెంటును తరిమి కొట్టిన దానిని గూర్చి నేను చెప్పదలచుకోలేదు. తమకు మరొక విషయంకూడ గుర్తు వుండే వుంటుంది. మంత్రులు ప్రచారానికి వెళ్లి 'గాడిదకు మేత వేసి ఆవును పాలు యివ్వమని అడిగితే ఏమిలాభం—మీకు పనులు కావాలంటే మాకు ఓటు వేయండి' అని అన్నారు. దానిని గూర్చి అడిగితే 'శాసన సభ బయట జరిగిన వాటినిగూర్చి యిక్కడ అడుగుతావేమి' అన్నారు. 'ప్రచారం కొరకు చెప్పాముగాని, శాసన సభా వేదికలో చెప్పలేదు' అన్నారు. ఎన్నికలలో దాదాపు ప్రతి మంత్రి మాకు ఓటు యిస్తే తప్ప మీ నియోజకవర్గములో పని చెయ్యము అని చెప్పారు. అటువంటి వాటిని గూర్చి యిప్పుడు నేను చెప్పదలచుకోలేదు. కాని, పోలీసు ఉద్యో

గులు తమ కర్తవ్యాన్ని ఎంతవరకు నిర్వర్తించారని మాత్రం అడుగుతున్నాను. పర్మిషన్ లేనిదే మీటింగులు ఏర్పాటు చేయగూడదన్నారు. మిర్యాలగూడెములో మూడు రోజులకు ముందుగానే పర్మిషన్ అడగడం జరిగింది. ఇచ్చారు కూడ. ఆ మీటింగ్‌లో గల్లంతు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని మాకు వార్త వచ్చినప్పుడు ఆ సమాచారాన్ని పోలీసులకు తెలియజేస్తే వారు గల్లంతు జరుగకుండా చేస్తామని హామీ యివ్వడం జరిగింది. ఆ మీటింగు జరుగుతున్నప్పుడు డిప్యూటీ. యస్. పి వున్నారు. సర్కిల్ యినస్పెక్టర్ వున్నారు. 60,70 మంది రిజర్వు కానిస్టేబుల్స్‌కూడ వున్నారు. గంటసేపు మీటింగుపై రాళ్లు రువ్వడం జరిగింది. కాని వారిని పట్టుకొనడానికి పోలీసు ఏమాత్రం ప్రయత్నం చేయలేదు. ఎంతసేపు మావాళ్లను ప్లాట్‌ఫారంమీదనుంచి దింపడానికి ప్రయత్నం చేయడం తప్ప రాళ్లు రువ్వుతున్నవారిని పట్టుకొనడంగాని, కాంగ్రెసు వాలంటీర్లను అరెస్టు చేయడంగాని ఏమీ చేయలేదు. గంటసేపు ఆ విధంగా మీటింగుపై రాళ్ల వర్షం కురిసింది. పోలీసు ఒక్కరిపై కూడ చర్య తీసుకోలేదు. మరునటి రోజు ఉదయం కార్యకర్తలు టీ తీసుకొనడానికి వెడితే రెండువందలమంది కాంగ్రెసు వాలంటీర్లు మనషులను పోగు చేసుకువచ్చి వారిపై దాడిచేసి అరగంటసేపు రాళ్లు రువ్వడం జరిగింది. సర్కిల్ ఇనస్పెక్టర్‌గాని, సబ్ ఇనస్పెక్టర్‌గాని ఒక్కరిపై చర్య తీసుకోలేదు. ఇంతవరకు ఒక్కరిపై కేసుపెట్టడం కూడ జరగలేదు. దీనిని ఐ. జి పి. గారికి రిప్రజెంట్ చేశాము. క్రిందకు వెళ్లి విచారించడానికి ఆర్డర్సు పంపించామన్నారు. చివరకు, 'ఆవేశంతో మాట్లాడారు తప్ప నిజంగాదు' అని రిపోర్టు వచ్చినట్లుగా చెప్పారు. అధ్యక్షా, నేను ఆవేళ ఆవేశపడలేదు.

మిస్టర్ స్పీకర్:– ఒక విషయం. ఎన్నికలలో చాలమంది అభ్యర్థులు ఎలక్షన్ రూల్సుకు వ్యతిరేకంగా ఎన్నో అక్రమమైన పనులు చేసి వుండవచ్చు. అభ్యర్థులు చేసినంత మాత్రాన కాంగ్రెసు ప్రభుత్వానికి గాని, లేక కాంగ్రెసు పార్టీకి గాని దానిని అపాదించడం అంత బాగుండదని, అదేవిధంగా మిగతా పార్టీలకు సంబంధించిన అభ్యర్థులు కూడ అక్రమమైన చర్యలు చేసివుండవచ్చును, ఆ విషయాలు కూడ గౌరవసభ్యులు దృష్టిలో పెట్టుకుని మాట్లాడితే బాగుంటుందని మనవిజేస్తున్నాను.

శ్రీ పి. సుందరయ్య:—నిజమే. కాని ఆ రోజున కాంగ్రెసుపార్టీ అధికారములో వున్నది. ప్రతిపక్షము వారు అధికారములో లేరు. పోలీసులు కాంగ్రెసు ప్రభుత్వము క్రిందనే పని చేస్తున్నారు. అందువలననే నేను ఆ విధంగా చెప్పవలసి వస్తున్నది.

శ్రీ కె. సీతయ్య గుప్త (బేగంబజార్):—అధ్యక్షా, మైకులోఏమైనా లోపమున్నదేమో తెలియడం లేదు, తమరు మాట్లాడుతున్నప్పుడు మాకు క్లియర్‌గా వినబడడం లేదు. మైకును సరిచేయించవలసిందిగా కోరుతున్నాను,

మిస్టర్ స్పీకర్:— అలాగే.

శ్రీ పి. సుందరయ్య (గన్నవరం):—అధ్యక్షా, కాంగ్రెసు అధికారంలో లేకపోతే, కాంగ్రెసు అధికారం క్రింద పోలీసులు లేకుండావుంటే, నేను చెప్పవలసిన అవసరంలేదు. అభ్యర్థులే చేసుకుంటే అభ్యర్థులతోనే వదలిపోతుంది. అధికారంలో

వున్న పార్టీ ఎన్నికలను సవ్యంగా నడిపించవలసిన బాధ్యత ఉన్నది. ఉద్యోగులు సవ్యంగా ప్రవర్తించేటట్లు చేయవలసిన బాధ్యత ఉన్నది. ఇప్పటి ప్రభుత్వం ఇవన్నీ సరిగ్గా చేస్తే సంతోషిస్తాను. చేస్తుందో, లేదో భవిషత్తు రుజువు చేయాలి. పోలీసులు నాటికి నేటికి కూడా ఏచర్య తీసుకోలేదు. నేను ఆవేశపడలేదు; ఖంగారు పడి నేను మీటింగ్‌లో నుంచి పారిపోలేదు. మేము రిపోర్టు చేస్తే క్రింది పోలీసు ఆఫీసర్లు excited mood లో చెప్పారని అన్నారు. గంటసేపు రాళ్లు రువ్వారు; మా కార్యకర్తలమీద అరగంట సేపు దాడిచేసారు; నా జీపును బద్దలు కొట్టారు. ఇదంతా జరిగినా excited mood అర్థం ఏమిటి? ఆ ఘటన జరిగింది. దానిపై ఆరోజునుంచి చెబుతున్నాము. అయితే పోలీసులు చర్య తీసుకోదలచినపుడు ఏ ఘటనలు లేకుండా చేయగలిగారు, అది కూడా చెబుతున్నాను. మరుసటిరోజున నల్గొండలో మీటింగ్ వుంటే అక్కడి పోలీసులు కావలసిన బందోబస్తుచేసారు. ఆరోజునకూడా మీటింగును భగ్నం చేయడానికి కాంగ్రెసువారు ప్రయత్నంచేసారు. కాని పోలీసులు తగినచర్యలు తీసుకొనడంవల్ల మీటింగు జయప్రదంగానే జరిగింది. తరువాత మిర్యాలగూడెంలో కమ్యూనిస్టు కార్యకర్తలు బహిరంగంగా తిరగడానికి వీలులేకుండా ఎపుడు దాడిచేస్తారో అన్నట్లు ఉన్నది. మమ్మల్ని కొడతామని అంటూంటె ఆత్మరక్షణ చేసుకుందామని అన్నా పోలీసులువచ్చి మమల్ని అరెస్టుచేసి కాంగ్రెసు వాలంటీర్లు కాంగ్రెసు బలంగా వుండేచోట్ల వదలిపెట్టి చావుదెబ్బలు తినేటట్లు చేస్తూంటే ఏమినిష్పక్షపాత పరిపాలన అనుకోవాలో తెలియకుండా ఉంది.

మిస్టర్ స్పీకర్:— కమ్యూనిస్టు అభ్యర్థులపట్లనే కాకుండా అందరిపట్ల ప్రభుత్వంవారు నిష్పక్షపాతంగా ప్రవర్తిస్తున్నారు. కాంగ్రెసు అభ్యర్థులపైన కూడా ఆవిధంగా జరిగింది.

శ్రీ పి. సుందరయ్య:— కాంగ్రెసు అభ్యర్థులమీద కూడా జరిగిఉండవచ్చు. కమ్యూనిస్టులను ఎక్కడా వదలిపెట్టలేదు, మామీద విపరీతంగా కేసులుపెట్టారు. కాంగ్రెసువారిపై అన్ని కేసులు పెట్టలేదు, పెట్టినా చిన్న సెక్షన్ల క్రింద పెట్టారు, వాటినికూడా తరువాత ఎత్తివేసు కున్నారు అని చెప్పవలసి వుంటుంది. మిర్యాలగూడెంలోని సర్కిల్ ఇన్‌స్పెక్టరు ప్రోత్సాహంతో కాంగ్రెసు ఈవిధంగా దాడులు సాగించింది అని definite charge, తమ్మడంలోని దేశ్‌ముఖ్ వల్లభరెడ్డి ఒక మంత్రి గారికి ముఖ్యబంధువు కాబట్టి తుపాకులుతీసుకుని ఊరేగినా బెదిరించినా సాగుతోంది. ఏల్పాడులోని మరొక దేశముఖ్ రామానుజరెడ్డి అనే ఆయన తుపాకులు తీసుకుని గాయాలు తగిలించినా తుపాకులను పెరుక్కోడంకాని ఏచర్య తీసుకోడం కాని లేదు. నేటికికూడా వల్లభరెడ్డిగారు అంటున్నారు. ఎన్నికల సందర్భంలో కాల్చేసారంటే సరిపోతుంది; ఇద్దరు ముగ్గురు కమ్యూనిస్టు కార్యకర్తలను కాల్చివేస్తే వదలి పోతుందిఅని అంటున్నారు. మా కార్యకర్తలువచ్చి అడుగుతున్నారు, క్రొత్త ప్రభుత్వం వచ్చింది. ఎంతవరకు చర్యతీసుకుని ఆత్మ రక్షణ చేసుకుని బ్రతకడానికైనా అవకాశం కలిగిస్తారు? లేకపోతే వల్లభరెడ్డి గారివంటి వారికి తుపాకులు ఇచ్చి వారిష్టం వచ్చినట్లుచేసే అవకాశం ఇస్తారో చూడాలి. తొందరలోవారి తుపాకులను ఎదుర్కొని తలదాచుకునే పరిస్థితి ఏమైనా కలిగిస్తారా అని అడుగుతున్నాను. ఇంతవరకు చర్యతీసుకొనకుండా వుంటే మానే; ఇక

ముందైనా భవిష్యత్తులో ఇటువంటివి జరుగకుండా చూస్తారా అని అడుగుతున్నాను. మిర్యాలగూడెం తాలూకాలో కొన్ని గ్రామాలలోనికి వెళ్లడానికి వీలులేని పరిస్థితి ఉన్నది. వరంగల్ జిల్లా నరసన్నపేట తాలూకాలో చూడండి, అనేక పర్యాయాలు గ్రామాల మీదకు దాడిచేయడమే కాదు. ఫిబ్రవరి 5 నుంచి అనేక దాడులు జరిగాయి. 7వ తారీకు రాత్రి దాతుగుంట గ్రామంమీద కాంగ్రెసు వాలంటిర్లు దాడిచేయడం మామూలే. పోలీసువారు కూడా వారితో కలిసి దాడిచేసి కమ్యూనిస్టు కార్యకర్తలను 20 మందిని అరెస్టుచేసి ఊరిలో ప్రజలమీద ఇండ్లమీద పడుతూంటే ఏమిచర్య తీసుకోనకుండా ఊరుకున్నారు. ఇన్నిజరిగిన తరువాత ఐ. జీ. పి. తో చెప్పి రిప్రజెంట్ చేస్తే తగినచర్య తీసుకుంటామని అన్నారు. నేనురెండు ఉదాహరణలు చెబుతున్నాను. ఏ ఘటనలు రాకుండా చర్యతీసుకున్న చోట్ల ఏపెద్ద సంఘటనలు జరుగకుండానే సాగిపోయింది. పోలీసుల ప్రోత్సాహం ఉన్నచోట్ల ఘటనలు విచ్చలవిడిగా జరిగాయి. అన్యాయాలు జరుగకుండా పోలీసులు ఆపదలచుకున్నచోట్ల ఆగాయి. మిర్యాలగూడెంలో ఈరకంగా జరిగితే, ప్రక్కనేవున్న నల్గొండలో ఏమి జరుగకుండా ఆపు చేయగలిగారు. నరసన్నపేటలో 15వ తారీఖువరకు సర్కిల్ ఇనస్పెక్టరు ఇమామ్ ఆలీ, సబ్ఇనస్పెక్టరు బుచ్చిరెడ్డిగారు పనికట్టుకుని చేస్తున్నారని ఆరోజు నుండి ఈరోజువరకు చెబుతున్నాము. ఐ. జీ. పి. చర్యతీసుకోవడం వల్ల ఏవో నాలుగు రోజులు జరుగలేదు. మరల మామూలుగానే అంతా జరుగుతోంది. మానుకోట-మంత్రిగారు అక్కడ నిలబడ్డారు, నిలబడిన తరువాత వారుచేసిన పని ఏమిటి? పూర్ణచంద్రరావు అనే ఆయనను సర్కిల్ ఇనస్పెక్టరుగా తీసుకువచ్చారు. ఎక్కడైనా కమ్యూనిస్టు పార్టీని అణచివేయడమే అతని పద్ధతి, ఉద్యోగ ధర్మాన్ని మరచిపోయి కమ్యూనిస్టు పార్టీని అణచి వేయడమే ఆయన విధానం. అనేక పర్యాయాలు చెప్పిన తరువాత ఆయనను అనేకస్థలాలు మార్చి మార్చి కాంగ్రెసుకు అవసరం వచ్చినపుడు అక్కడకు మార్చుకునే పద్ధతికి పూనుకున్నారు. చిలపాల గ్రామంలో చారి అనే ఆయన సబ్ఇనస్పెక్టరుగా ఉన్నాడు. ఈ పోలీసు ఉద్యోగి పని కట్టుకుని గ్రామాలపైన కమ్యూనిస్టులపైన దాడులుపై దాడులు సాగించాడు. మేము ఎదుర్కొన్నామనే సంగతి వదలివేయండి. పోలీసులు దగ్గరవుండి చేయించిన దాడుల లిస్టును నేను చదవకతప్పదు. మర్రిగూడ బ్లాకులోని ఊడ్పుగట్లపై వ్యవసాయ మంత్రి బావమరది సురేంద్రరెడ్డి మర్రిగూడ బ్లాకుసమితి అధ్యక్షులు దాడిచేసారు. కమ్యూనిస్టు స్వతంత్రపార్టీ కార్యకర్తలను కొట్టారు. పోలీసుల ముందరే ఈ తతంగం సాగింది. అయ్యగారిపల్లిలో కాంగ్రెసువారు దాడిచేసారు. సర్కిల్ ఇనస్పెక్టరు ఆధ్వర్యాన ఇది జరిగింది. కొర్విలో 4-2-62 తేదీ ఉదయం 8 గంటలకు స్వతంత్ర అభ్యర్థి కార్యకర్తలు కొణతం వెంటయ్య, బి. చెన్నయ్య, నూతక్కి రాజయ్య, మేక రామయ్యల మీద పోలీసులు దాడిచేసారు, కొణతం వెంటయ్య, నూతక్కి రాజయ్య, చెన్నయ్యలకు బలమైన గాయాలు తగిలాయి. దాడిజరిపిన నాటికి ముందురోజు, అంటే 3-2-62 అర్ధరాత్రి సర్కిల్ ఇనస్పెక్టరు పూర్ణ చంద్రరావు, కొర్వి గ్రామంలో కైలాసభవనంలో స్థానిక కాంగ్రెసు వాదులతో దావతుచేసుకుని వెళ్లారు. తరువాత ఉదయందాడి జరిగింది, వారిప్రోత్సాహంతో జరిగించని

మాఛార్జి. అదేరీతిగా రాజోలులో పోలింగ్ పూర్తి అయిన తేదీ, అంటే 22 న బలపాల సబ్ ఇనస్పెక్టరు నాయకత్వాన పోలీసువారు గ్రామస్థులపై స్వతంత్ర, కమ్యూనిస్టు కార్యకర్తలపై దాడులు చేసారు, దొరికిన వారినందరిని కొట్టారు. గ్రామంలోని వారినందరిని చెల్లా చెదరు చేసారు. పోలీసువారు కాంగ్రెసువారు కలిసిచేసిన దాడులు గురించే నేను చెబుతున్నాను. ఫిబ్రవరి 20, 21 తారీఖులలో కొర్విలో కమ్యూనిస్టు, సంతంత్ర అభ్యర్థులను విపరీతంగా పోలీసువారు, కాంగ్రెసు వారు కొట్టారు, గ్రామం చెల్లాచెదరు చేసారు. పూర్ణచంద్రరావు నాయకత్వం క్రింద పోలీసులువచ్చి 70 మందిని దొడ్డిలోనికితోలి విపరీతంగా బాదారు, ఎన్నికలు అయిపోయిన తరువాత ఘటనలు గురించి నేను చెబుతున్నాను, పోలీసులు పోలింగు రోజున రాయని పట్నం గ్రామస్థులను చితుకకొట్టి కాంగ్రెసు వారికి వోటువేయాలని హెచ్చరించారు, పోలింగ్ ముందు రాత్రి 21-2-62 న గూర్ఖా పోలీసులు కె. సముద్రం దారినపోతున్న రాజోలు కార్యకర్తలు కాసిన వెంక ట్రాములు, హెరుమాళ్ల నరసయ్యలను గదమినారు. కమ్యూనిస్టు కార్యకర్త అల్లూరి నారాయణ గారి ఇంట సోదావేసారు. పోలింగ్ తేదీన యాకూబు అనే కార్యకర్తను పోలీసువారు కొట్టారు. పోలింగ్ ముందు రాత్రి అమీన్ పూరివారిని అరెస్టుచేసారు. జయపురంలో వోటింగ్ సమయాన బలపాల ఎస్. ఐ. బెదిరించారు. కాంగ్రెసుకు వోటుచేయాలని బలవంతం చేయడమే కాక అంజయ్య అనే కార్యకర్తను పోలీసులద్వారా బైటకు పిలిపించి కొట్టారు. అయన ఉరుకుగా వెంటబడి తరిమినారు. తుపాకికూడా కాల్చారు. జయ్యారంలో పోలీసులు కమ్యూనిస్టు కార్యకర్తలను ఎంతగానో హింసించారు. కల్పితకేసులు పెట్టారు, లాఠీచార్జి చేశారు. పోలింగుముందు 22 ఫిబ్రవరిన కోరుకొండపల్లెలో పోలీసులను తీసుకవచ్చి కల్వల సత్యారెడ్డి, గోపాలరెడ్డి యింటిమీద దాడిచేశారు. అన్ని ఇళ్లు సోదాచేశారు. ఇది కాకుండా 12-3-62 తారీఖున కొరిమి గ్రామంలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసిన జనార్దనరెడ్డిగారిని వారి కార్యకర్తలుగా పని చేసిన శ్రీ నూతక్కి రాజయ్య, ముక్తేవి చంద్రయ్య వగైరాలను పట్టుకురమ్మని స్వతంత్ర అభ్యర్థిని కార్యకర్తలను విడివిడిగా తీసి కాళ్లుచేతులు కట్టివేసి కొట్టి హింసించారు. 13-?-62 తారీకున గ్రామంలో ఊరేగింపులో బూతులు తిట్టి జండాలు కాలబెట్టిన సందర్భములో దరఖాస్తు యిచ్చుటకు కోరాతం వేంకటయ్య వెళ్లగా మానుకోట పోలీసు అమీను కేసముద్రం అమీను కూర్చుని "మొగుడు చచ్చిన తరువాత ఇంకా ఎవరిపెండ్లాం" అని సామెత చెప్పి ఊరిలో కాంగ్రెసుకు బలం ఉంది కాబట్టి కాంగెసువారు గెలిచారు కాబట్టి కాంగ్రెసు వారు యిష్టం వచ్చినట్లు చేయవచ్చు, మమ్ములను ఏమిచేయమన్నారని సమాధానం చెప్పారు. వివిధ గ్రామాలలో జరిగిన సంఘటనలను గురించి కటింగ్సు, మేమొరాండములు చదవాలంటే గంటసేపు పడుతుంది. మానుకోట తాలూకాలో వివిధ గ్రామా లలో వారు చేసిన చర్యలన్నీ చదవడానికి అరగంటసేపు పడుతుంది. నా పాయింటు ఏమంటే కాంగ్రెసు వారి మిత్రులు బంధువర్గంవారు భూస్వాములు అన్యాయం చర్యలు చేయడమే కాకుండా పోలీసులుకూడా యీ రీతిగా చేస్తున్న ప్పుడు దానికి రక్షణ ఏమిటని అడుగుతున్నాను. అదే సమస్య భూస్వాములు దౌర్జన్యం చేస్తే ఎదుర్కొనడమో తన్నులు తింటే తినడమో జరుగుతుంది.

పోలీసువాళ్లు వచ్చి యీ పనులు చేస్తున్నప్పుడు ఏమి చేయవలసి ఉంటుంది? ప్రజాతంత్ర ఎన్నికలనే సందర్భములో యీ విషయాలు ప్రభుత్వ దృష్టికి తీసుక వస్తున్నాను. ఈ రోజున కాంగ్రెసు మంత్రివర్గం వచ్చింది. ఎన్నికల తర్వాత జరిగిన సంఘటనలు చాలా జరిగాయి. పోలీసు ఉద్యోగస్థులను మిరియాలగూడెం సర్కిల్ ఇన్‌స్పెక్టరును, మానుకోట సర్కిల్ ఇనస్పెక్టరును విచారణచేసి చర్య తీసుకోవాలి. ఇంకొక విషయం ఎన్నికల మధ్యలో తనకు అనుకూలంగా లేని D.S.P. A.S.P. లను సక్రమంగా పనిచేయలేదని డిపార్టుమెంటుద్వారా బదలీచేస్తే అది వేరే సంగతి కాని మంత్రులద్వారా మానుకోటలోని A.S.P.ని మార్చేసి తనకు అనుకూలంగా ఉన్న A.S.P.ని తెచ్చిన ఘటనలు జరిగిన తరువాతకూడా ప్రభుత్వం జోక్యం చేసుకోలేదంటే అర్థంలేదు. వీటిని గురించి ఆలోచించి బాధ్యులైన వారిమీద చర్యతీసుకోవలసి ఉన్నది. ఈ ప్రాంతంలో ఇంకా కమ్యూనిస్టులపై దాడులు జరుగుతున్నాయి. అవు చేయించాలి. ఆ పోలీసు ఉద్యోగులు స్థానికంగా ఉన్నంత వరకు ఏ కమ్యునిస్టు కార్యకర్తలు కాంగ్రెసుకు వ్యతిరేకంగా పనిచేసినారో వారిప్రాణము, మానము ఆస్తి సురక్షితంగా ఉంటాయనుకోడానికి వీలులేదు. ఈ పరిస్థితిని తొలగించాలని కోరుతున్నాను. మానుకోటలో గెలచిన శ్రీ నూకల రామచంద్రారెడ్డిగారు రివిన్యూ మంత్రిగాఉన్నారు. ఇవన్నీ జరిగినవి వారు ఆవు చేయలేకపోతే పోవచ్చు వారు గెలవడమే కాకుండా ఇంకా బాధ్యులయిన మంత్రిగా ఉన్నారు. ఈ రీతిగా మానుకోట తాలూకాలో వారి అనుయాయులు చేస్తున్న అన్యాయాలను అవుచేయాలి. ప్రజలకు మంచిచేయండి. విశ్వాసం పొందండి కాని గ్రామాలలో బలంఉంది, భూములున్నాయి, పోలీసులు ఉన్నారు మరింత పెద్దమంత్రి నయానుఅని ఇదేరీతిగా అణచివేస్తామనిచెప్పి పరిపాలన చేస్తేమాత్రం అదితాలూకాకుగాని,జిల్లాకుగాని,రాష్ట్రానికిగాని మంచి కలుగజేయదు. జరిగిందేదో జరిగిపోయింది. ఇకముందు చేయకుండా అవుచేయడంకోసం వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు కూడా" ఎన్నికలలో యీ మాటలు చెబుతారు''. అనవచ్చు, శాసనసభలో అమాట చెబితే అభ్యంతరంలేదు. ఇక్కడ ఒకరి నొకరిని Convince చేసుకోవడం సాధ్యంకాదు. అందుచేత విచారించి తగిన చర్యతీసుకొని శాంతి వాతావరణం కలుగజేయకపోతే ప్రజాతంత్రం function చేయడం చాలకష్టం అవుతుంది. మానుకోటలో యిప్పటికే కమ్యూనిస్టు కార్యకర్తలు స్వతంత్ర పార్టీ కర్తలు మొత్తం 150 మందిమీద 167 కేసులు పెట్టి త్రిప్పుతున్నారు. అందుచేత తప్పుడు కేసులన్నీ విరమింపజేయాలి, పక్షపాతంగా వ్యవహారించే పోలీసు ఉద్యోగుల మీద ఖచ్చితంగా చర్యతీసుకోవాలి. ఆ విధంగా శాంతి వాతావరణం నెలకొల్పినప్పుడే భవిష్యత్తులో కలిసిపని చేయడానికి గాని పొరపాట్లను విమర్శించి చూపించడానికిగాని వీలుంటుంది. లేదా మేము ఇట్లానే చేస్తాం, కమ్యూనిస్టులను అణచివేయడమే మాకర్తవ్యం అంటే అదిపొరపాటు. శ్రీ రామామూర్తిగారు కమ్యూనిస్టు సభ్యులు 51 మంది మాత్రమే వచ్చారన్నారు. అది తప్పులెక్క దానిని దిద్దవలసిన అవసరంలేదు. కమ్యూనిస్టుపార్టీ యిక్కడఉంది, బయటాఉంది, కాంగ్రెసువారు ఎంత ప్రయత్నం చేసినప్పటికీ కమ్యూనిస్టుపార్టీని తుడిచిపెట్టడం సాధ్యంకానేకాదు. అందుచేత ఇటువంటి అన్యాయాలు జరుగకుండా చూచేబాధ్యత ప్రభుత్వంలో ఉన్నవారి మీదఉంది?

అందుచేత అన్యాయాలు యిక ముందు జరుగకుండా అరికట్టడానికి చర్యతీసు కోవాలని కోరుతూ విరమించుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్:— గవర్నరు ప్రసంగంపైన మూడు రోజులు చర్చ జరప దలచుకున్నాం. అనగా 15 గంటలు, దానిలో 8 గంటలు కాంగ్రెసుపార్టీ వారికి మిగతా 7 గంటలు ప్రతిపక్షానికి యివ్వదలచుకున్నాం. Business Advisory Committee ఏర్పడలేదు. కాబట్టి 3½ గంటలు కమ్యూనిస్టుపార్టీ వారికి 3½ గంటలు స్వతంత్రపార్టీవారికి ఇండిపెండెంటు సభ్యులకు యివ్వదలచు కున్నాము. ఇప్పటికప్పుడే 1½ గంటలు అయినది. ఇప్పుడు శ్రీ లచ్చన్న గారు వారికి మాత్రం ప్రత్యేకంగా 45 నిముషాలు కావాలన్నారు. గౌరవ సభ్యులు చాలమంది మాటలాడదలచుకున్నారు, కనుక శ్రీ లచ్చన్నగారు దయచేసి అర్ధ గంటకు ముగిస్తే బాగుంటుంది.

* శ్రీ జి. లచ్చన్న:— (సోంపేట) అధ్యక్షా! టైము అలాట్‌మెంటు గురించి అధ్యక్షులవారు ప్రకటనచేసిన తరువాత దానిగురించి చెప్పడం అంత సబబుకాదేమో, కాని ఏ ఏ పార్టీకి యిచ్చిన టైము ఆయా పార్టీవారు సర్దు బాటు చేసుకోడానికి అవకాశం ఉంటుందేమోనని ఆశిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:— మీ పార్టీకి చెందిన 1½ గంట మీరే మాటలాడతామంటే నాకు అభ్యంతరం లేదు, కాని మీ పార్టీవారు కొంతమంది మాటలాడదలచు కున్నారు. కాబట్టి అర్ధగంటలో ముగిస్తే బాగుంటుంది.

శ్రీ జి. లచ్చన్న:— ఈ కార్యక్రమం మూడు రోజులలో పూర్తిచేయాలని నిర్ణయం జరిగింది కాబట్టి అవసరమైతే మరొకపూట 2-3 గంటలు పొడగిస్తాం. ఆవిధముగా సర్దుబాటు చేసుకోడానికి వీలుంటుంది. ప్రస్తుతం గవర్నరు సందేశం గురించి భట్టం శ్రీరామమూర్తిగారు అభినందన తీర్మానాన్ని ప్రవేశ పెడుతూ వారుచేసిన సంభాషణ వివరాలలోకి తరువాత వెళ్లుతాను, కాని ప్రతి పక్షంలోఉండి మాటలాడే ధోరణికి అధికార పక్షంలోచేరి మాటలాడే ధోరణికి తేడా ఏ విధముగా ఉంటుందో వారి సంభాషణ గుణపాఠంగా ఉంటుందని నేను భావిస్తున్నాను.

గవర్నరుగారి సందేశముద్వారా రాబోయే ప్రభుత్వ పరిపాలనా విధానము యొక్క స్వరూపము స్పష్టముగా కన్పిస్తుందేమోనని ఆశించాము. గత 2 సంవత్సరాల కాలములో సంజీవరెడ్డిగారు ఢిల్లీలోవున్న కారణముచేత గ్రహింపు చేసుకోడానికి కాలము చాల లేదనో, మరొక కారణము చేతనో ఈమధ్య రెండు సంవత్సరాలలో పెద్ద మార్పులు ఏమైన జరిగిపోయి వుంటాయని ఊహించారో ఏమో, బడ్జెటు ప్రతిపాదన తరువాత వివరముగా వుంటుందనో, గవర్నరుగారు సూత్రప్రాయముగా సందేశమివ్వడమనే సంప్రదాయంవుంది కాబట్టి సందేశమిచ్చి నట్లుగా కనుపిస్తోంది. ఈ సందేశములో ప్రభుత్వ విధానాన్ని గ్రహించుకొని మాట్లాడే అవకాశం ఏమాత్రము లేదని మనవి చేయవలసి వచ్చినందుకు విచారిస్తున్నాను. గోడమీద పిల్లివాటముగా, సందేశము ఇవ్వవలసివుంది కనుక ఇచ్చారనే రీతిగావుంది కాని దానిలో చర్చకు తగిన ప్రాతిపదిక ఏమీ లేదు అని

మనవి చేయాలి. ఎన్నికలు, గెలుపులు వివరాలగురించి చాల గంభీరముగా, ఎంతో ఆత్మతృప్తిగా, స్వపక్ష పొగడ్తగా శ్రీరామమూర్తిగారు మాట్లాడినారు. దాన్నిగురించి వివరాలలోకి వెళ్లేదానికి బదులు ఒక విషయం ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకురావాలని ఆలోచిస్తున్నాను. Fire accidents గురించి Famine Relief Code గురించి కాంగ్రెసువారు ప్రతిపక్షాలలో వున్నపుడు అవి మారాలని ఆకాశం పగిలేటట్లు కేకలు వేయడం జరిగింది. కాంగ్రెసు ప్రభుత్వాలు వచ్చి 15 సంవత్సరాలయినా Famine Relief Code గురించి మాట్లాడకుండా విడిచి పెట్టడము జరుగుతోంది. అదేవిధముగా fire accidents కు relief గురించి జాప్యంచేయడం సాగుతోంది. ప్రతి సంవత్సరం కాలిన ఇళ్లే కాలుతున్నాయి ఎలా తగలబడితే మనకేమి, కాలిన ఇల్లుకు రు. 30/- లు పడవేస్తే మన బాధ్యత తీరుతుంది అనే ధోరణిలో నడుస్తోంది. ప్రతి సంవత్సరం అగ్ని బాధితుల సహాయార్థము ఎన్ని లక్షలు ఖర్చుపెడుతున్నారు. ఒక fire accident వచ్చినపుడు తిరిగి అటువంటి ప్రమాదం రాకుండా కాపాడుకొనే విధానము అవలంభించాలనే దృష్టి లేకపోవడం శోచనీయము. ఇటీవల శ్రీకాకుళం జిల్లాలో ప్రత్యేకముగా ఫిబ్రవరి 15 వ తేదీనుంచి మార్చి 7 వ తేదీ వరకు 6 గ్రామాలు తగులబడి పోయినవి. జనవరి నుంచి చూస్తే సుమారు 12 గ్రామాలు తగులబడినవి. కోస్తా ప్రాంతాలలోవున్న మత్స్య పారిశ్రామికుల గుడిసెలమీద ఈ ఏడాది ప్రత్యేక దాడి జరిపినట్లుగా అగ్ని ప్రమాదాలు సంభవించాయి. జీవనోపాధికి ఆధారంలేక బాధపడుతూ, పునర్జీవనముకొరకు మెమోరాండములు పంపించినా ఇంతవరకు ఏమీ చేయలేదు. రెడ్ క్రాస్ సంస్థవారు పాతగుడ్డలో, కొత్తగుడ్డలో 5, 6 వందలవరకు ఒక గ్రామానికి పంపించారు. ప్రభుత్వము మాత్రము తన పాత ధోరణిని విడిచిపెట్టక ఒక మౌఢ్య పద్ధతిలో సాగుతోందని చెప్పవలసి వచ్చినందుకు విచారిస్తున్నాను. కొత్త పద్ధతులు అవలంభించాలి. పెంకుటిళ్లు ఇవ్వమని చెప్పడంలేదు. వారికి ఇచ్చే రు. 30/- లతో పాటు మరికొంత loan క్రింద ఇచ్చినట్లయితే ఆస్ బెస్టాస్ రూఫింగుతో అయినా కనీసం ఇళ్లువేసుకొంటారు. ఒక 10 సంవత్సరాలు టైముపెట్టి వారి ఇళ్లే హామీగా పెట్టుకొని నెలకు ఒక రూపాయిగాని, లేక రెండు రూపాయలుగాని అద్దె క్రింద తీసుకొంటూ వారికి ఇచ్చిన అప్పును తీర్చుకొనే ఏర్పాటు చేసే పథకములు వేయాలి. ప్రభుత్వము ఇచ్చిన relief అంతా లెక్కలోకి తీసుకొని పరిశీలిస్తే ఎన్నికోట్ల రూపాయల వరకు పెరిగిపోతుందో జాగ్రత్తగా ఆలోచించాలని, మనం దానిని గురించి ఒక కొత్త దృక్పథాన్ని అవలంభించాలని మనవి చేస్తున్నాను. శివ ప్రణాళికలో అయినా కొత్తపని చేశాము అని చెప్పుకోడానికి బూజుపట్టిన పాత famine code ను మార్పుచేయాలి. మనుష్యులు చస్తేనే famine అని గుర్తిస్తాము. తిండిలేకుండా మాడిపోతున్నా famine క్రింద లెక్క కట్టడానికి వీలులేదనే కోడ్ యొక్క సూత్రాలను మార్చవలసిన అవసరం వుంది. Famine అని ఒప్పుకోడానికి కావాలని చచ్చే పరిస్థితులు కల్పించే దౌర్భాగ్యము, విధానం, పద్ధతి దానిలో వుంది. వాటిని సవరించడానికి పూనుకోవాలి. గవర్నరుగారు తమ ప్రసంగములో పంటలు బాగా వున్నవని అన్నారు. పండినచోట పండినది. పండనిచోట పరిస్థితి ఏమి అనేది ఫార్తి

స్పీచ్‌లో ఎక్కడా లేదు. శ్రీకాకుళం జిల్లా టెక్కలి, నరసన్నపేట, ఇచ్ఛాపురం, కోస్తాగ్రామాలలోను వేసిన విత్తనము చిగురు లేకుండా మాడిపోయిన పరిస్థితి కలిగినది. Loans sanction చేస్తాము అని అన్నారు. అక్కడున్న ప్రజలు వ్యవసాయ వృత్తి చేసుకోడానికి విత్తనాలు, పశువులకు కావలసిన గడ్డి, పెట్టుబడులు వగైరా supply చేయాలని మనవి చేస్తున్నాను. నీటి వనరుల సరఫరా విధానములో పెద్ద ప్రాజెక్టులకు అవకాశము ఇస్తున్నపుడు వాటికి అవకాశం ఇవ్వకూడదని కాదు వాటికి ఇవ్వవచ్చు- దాన్ని అనుసరించి ఆప్రాతిపదికమీద minor irrigation కు కూడా ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలి. చిన్నచిన్న వాగులమీద కట్టలుకట్టి, వాటి మరమ్మత్తుల విషయములో శ్రద్ధ తీసుకోవలసిన అవసరం వున్నది. ప్లానింగు గురించి బ్రహ్మాండముగా చెప్పుకొంటున్నారు. Minor irrigationను, వాటి మరమ్మతులు పంచాయతీ సమితులకు, పరిషత్తులకు బదిలీచేసి నందువల్ల తీరని దెబ్బ, ప్రమాదము కలుగుతోంది అని ప్రభుత్వం ఎంత త్వరగా గుర్తిస్తే అంత త్వరగా ఆహార తృప్తికి దోహదమిచ్చిన వారమవుతామని మనవిచేస్తున్నాను. రెవెన్యూ వసూళ్లు అన్నీ రెవెన్యూ డిపార్టుమెంటు చేతులలో పెట్టి మరమ్మతులు సమితులకు, పరిషత్తులకు ఇచ్చి, వారు చేయవలసిన మరమ్మతులు బడ్జెటులో 10 లక్షలుంటే గవర్నమెంటు లక్షరూపాయలు ఇచ్చి వ్యవహారము సాగించమంటే అది ఎల్లా సాధ్యమవుతుంది? రెవెన్యూ వసూళ్ల బాధ్యత ఎవరిమీద అయితే వుంటుందో ఈమైనరు ఇరిగేషన్ మరమ్మత్తులు కూడ వారి చేతుల్లోనే వుంచాలి. అంతేగాని రెవెన్యూ వసూలు సమితులకు లేకుండా సర్వాధికారాలు ఇచ్చాము. అనే రీతిగా వ్యవహారము చేసే పద్ధతి మంచిదికాదు. ఇప్పుడు ఆర్థిక మంత్రిగారు తమ బడ్జెటు స్పీచ్‌లో చెపుతూ 1961-62లో పన్నులు వేయకుండానే నడిపాము అని అంటున్నారు. ఎన్నికలు అయిన మరుక్షణము నుంచి 3 సంవత్సరాలతో పాటుగా నిర్బంధముగా వసూలు జరుగుతోంది. మరమ్మతులు చేయకుండా శిస్తు జబర్దస్తీగా వసూలు చేసినచోట తీవ్రమైన పరిస్థితిని ఎదుర్కోవలసి వుంటుంది. అటువంటి పరిస్థితులు కల్గించకుండా ప్రభుత్వము శ్రద్ధ తీసుకోవాలని మనవిచేస్తున్నాను. ఇదివరకు వారు ఇక్కడ ముఖ్యమంత్రిగా వున్నపుడు minor irrigation గురించి శ్రద్ధ తీసుకోబడుతుందని ఈ శాసనసభలోనే ప్రకటించి వున్నారు. ఆప్రకటనను అమలులో పెట్టేదానికి తగిన శ్రద్ధ తీసుకొంటారని మనవిచేస్తున్నాను. గ్రామీణ నీటి సరఫరా గురించి వారి ప్రసంగములో ఎక్కడా లేదు. ఒకటి వుంది ఒకటి లేదనికాదు గవర్నరుగారి స్పీచ్ అని పుస్తకము చదువుకొనడము తప్ప అందులో ఒక విషయాన్ని అయినా గ్రహించుకొని సలహా ఇవ్వడానికి ఏమీలేదు. Rural water గురించి N. W. R. స్కీము అనేది ప్రభుత్వం susnend చేసినదా? ఏమి అయినది కూడ ఊహించడానికి కూడ వీలులేకుండా వుంది.

ఇచ్ఛాపురం ఫిర్కాలో N. W. R. స్కీము అమలు పెడతామని సిబ్బంది రావటం, సర్వేచేయటం, మెషీనులు రావటం, బోరింగ్ పైపులు అన్నీ పెట్టటం, వీటికి కొన్ని లక్షల రూపాయలు తగులబెట్టటం జరిగింది. ముఖ్యమంత్రిగారు విచారిస్తే సరిగా ఎంత డబ్బు తగులబెట్టిందీ తెలుస్తుంది. అన్నీ

అయిన తరువాత ఎక్కడ్నుంచి ఆర్డర్సు వచ్చాయో లేక వీరి బుద్ధి వికసించిందో మాకు తెలియదు కాని అక్కడ ఆ స్కీమును ఆపుతున్నాము, మరొక చోటికి ప్రయాణం కడుతున్నామని చెప్పటం జరిగింది. ఆ విధంగా తుంగభద్ర ప్రాజెక్టుకు పట్టినగతే దీనికీ పట్టింది. ఆంధ్రప్రదేశ్ ఏర్పడక ముందు ఈ స్కీమును ఇచ్ఛాపురం తాలూకాలో అమలు పెడతామని చెప్పారు. అటువంటి స్కీముకు అలాంటి గతి పట్టింది. అమలు అవుతుంది అనుకొంటుండగానే తూర్పుగోదావరి జిల్లాకు మారింది. అది అమలు జరుగుతుందనుకొంటూ వుండగానే అకస్మాత్తుగా మళ్లీ మారింది. అక్కడకు తెచ్చిన యంత్ర పరికరాలు ఆ ఇసుక దిబ్బల మీద పడి తుప్పు పట్టి సర్వ నాశనం అవుతున్నాయి.

రూరల్ వాటర్ సప్లయి విషయం ఆలోచిస్తే దానికి సంబంధించి బ్రహ్మాండమైన ప్రణాళికలు ఎన్నో వేస్తున్నారు. వాటిలో ఎన్నో అంకెలు, దాదాపు కోట్లమీదే కనిపిస్తున్నాయి. అందులో కొంత కొంత ఖర్చు అవుతున్న మాట నిజమే. కాని వాటివల్ల ఎంతమంది పేదలు బాగుపడ్డారో లెక్క చెప్పే దాత మాత్రం ఎవడూ లేడు. ప్రభుత్వం కూడా ఆ లెక్కలు చెప్పలేదని వేరే చెప్పవలసిన అవసరం లేదు. పంచాయతీ సమితులకు 12 లక్షల రూపాయలు ఇస్తే దానిలో 4 లక్షల రూపాయలు ఉద్యోగస్తుల జీతాలకే అవుతున్నది. ప్రణాళికల కొరకు చాలా స్వల్ప మొత్తం ఖర్చు అవుతున్నదని స్పష్టంగా తెలుస్తున్నది.

రూరల్ డిస్పెన్సరీల విషయంలో ఈ సంవత్సరం తెరచిన డిస్పెన్సరీ వచ్చే సంవత్సరానికి సూర్య చంద్రులు తాండవం చేస్తున్నా దిక్కూ మొక్కూ లేని విధంగా ప్రణాళికా విధానం నడుస్తున్నది. వీటి విషయంలో ప్రభుత్వం తగినశ్రద్ధ తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

ఆరోగ్యం విషయంలో ఏమీ శ్రద్ధ చూపించక వాళ్లదేవుడి దయమీద వదిలి పెట్టటం జరుగుతున్నది. పదిహేను సంవత్సరాలయింది స్వరాజ్యం సాధించి. మిసెస్ కెన్నడీతో సహితంగా పొగడ్తలు చేయించుకొంటున్నప్పటికీ గ్రామాలలో మంచినీటి సౌకర్యాలు కాని, ఆరోగ్య సౌకర్యాలు కూడా లేని దౌర్భాగ్య స్థితి భారతదేశానికి వుంది. ఇకముందు కూడా దీనిని ఇలాగే దాచిపెట్టుకొని కూర్చుంటే మాత్రం ఇది దాగేది కాదని మనవిచేస్తున్నాను.

రూరల్ హౌసింగ్ స్కీముక్రింద గ్రామాలలో ఎన్ని ఇండ్లు కడుతున్నారు. ఎంత ఖర్చు అవుతున్నదని అడుగుతున్నాను. బస్తీలలో ఎన్ని కోట్లు ఖర్చు చేస్తున్నారు, గ్రామాలలో ఎంత ఖర్చు చేస్తున్నారు అని అడుగుతున్నాను. కనీసం అయిదు సంవత్సరాల క్రితం లెఖ్ఖలు అయినా ప్రకటిస్తారా అని అడుగుతున్నాను. కేటాయించిన దానిలో కనీసం నాలుగోవంతు అయినా గ్రామాలలో పేద ప్రజలకు గృహవసతి ఏర్పాటు చేయాలనే ఆలోచన ఎందుకు రాకపోవాలో నాకు అర్థం కావటం లేదు. గ్రామాలలోని ప్రజానీకాన్ని ఉద్ధరించడానికి మేము ప్రణాళికలు తయారుచేశాము, కాని డబ్బు చాలటంలేదు కనుక వాటి కొరకు మరో 42 కోట్లు మీ నెత్తి మీద వేయటానికి సిద్ధంగా వున్నామని చెప్పటం ఎంతవరకు సవ్యమైనదో ఆలోచించ వలసిందిగా

కోరుతున్నాను. బస్తీలలో ప్రభుత్వం చేసే ఏ కార్యక్రమానికీ కూడా ప్రజలు ఎవరూ ఒక దమ్మిడీ కూడా చందా ఇవ్వనవసరం లేదు. ఏ సిమెంటు రోడ్డు వేయాలన్నా, ఏ స్కూలును పెట్టాలన్నా ఎవరూ శ్రమదానం కాని, బుద్ధి దానం గాని మరే దానం గాని చేయనక్కరలేదు. కాని గ్రామాలలో ఏ చిన్న పని కావాలన్నా నువ్వు ఎంత ఇస్తావ్ అని అడిగే దౌర్భాగ్య పరిస్థితి స్వరాజ్యం వచ్చిన పదిహేను సంవత్సరాల తరువాత కూడా వుందంటే చాలా విచారించ వలసిన విషయం. ఈ పదిహేను సంవత్సరాలలో రెండు పంచవర్ష ప్రణాళికలు పూర్తిచేసుకొని మూడవ పంచవర్ష ప్రణాళికను అమలు జరుపుకొంటున్న పరిస్థితిలో కూడా గ్రామాలలో మంచినీటికి గతి లేదు. మట్టి రోడ్డును కంకర రోడ్డుగా చేసే గతిలేదు. కంకరరోడ్డు వేసే లోపు మట్టికూడా కొట్టుకుపోయే దౌర్భాగ్య స్థితిలో మనం ఇంకా వున్నాము. ఈ రకమైన పద్ధతిలో మన పంచాయితీలు, పంచాయితీ సమితులు పని చేస్తున్నాయి. కేవలం ఏదో అధికారం ప్రజలదగ్గరే వుందంటూ తాటికాయ అంత అక్షరాలతో పత్రికలలో ప్రకటనలు చేయించుకోవటం వల్ల ప్రయోజనం లేదు. పేరుకు అధికారాలను ఇచ్చామని చెప్పుకొంటూ ఏ ప్రెసిడెంటును రద్దు చేయాలన్నా, ఏ మెంబర్‌ను రద్దు చేయాలన్నా జిల్లా పరిషత్తులకు మెంబర్లకు అధికారం లేకుండా సర్వాధికారాలను ప్రభుత్వం తన చేతుల్లో వుంచుకోవటం వల్ల అధికారంలో వున్న పక్షంకు బంటులుగా, బానిసలుగా, దాసానదాసులుగా చేసి వారి చుట్టూ తిరగవలసిన దౌర్భాగ్య పరిస్థితి నేడు పంచాయితి సమితులలో, పంచాయితీ బోర్డులలో లేదని సంజీవరెడ్డిగారు అనరు అని నా నమ్మకం. ముఖ్య మంత్రి కాబట్టి ఒకవేళ నేను ఒప్పుకోనని అనవచ్చును. కాని వారి అంతరాత్మకు నిజం తెలుసునని నా నమ్మకం. అందువల్ల కనీసం రూరల్ హౌసింగ్ సమస్యపైన ప్రభుత్వం ఈ సంవత్సరమైనా శ్రద్ధ వహించాలని కోరుతున్నాను.

ఇక మరొక ముఖ్య సమస్య మత్స్య పారిశ్రామికులది. చేనేత పారిశ్రామికులకు ఏ విధంగా ప్రత్యేకమైన సంస్థ వున్నదో అదే విధంగా వీరికి ఒక సంస్థ వుండి వీరి బాగోగులు విచారించాలని కోరుతున్నాను. ఆర్థిక స్థితిలో కాని, సాంఘిక పరిస్థితులలో కాని, విద్యాలయములలోకాని హరిజనులకు వీరికి తేడా ఏమీలేదు, ఒక్క అంటరానితనం తప్ప. వీరు కొండజాతి ప్రజల కంటె కూడ కడగట్టుగా వున్నారు. మత్స్య పారిశ్రామికులకు సంబంధించిన ఒక డిపార్టుమెంటు వుంది కాని దానివల్ల ఏమీ లాభం లేకుండా ఉన్నది. వారు డీప్ సీ ఫిషింగ్ పథకం అమలు చేశాము అని చెబుతున్నారు, విశాఖపట్టణంలో అమలు జరుగుతున్నదని చెబుతున్నారు. కాని అక్కడ వున్న కన్‌సరన్డ్ ఆఫీసర్ డీప్ సీ ఎంత లోతు వున్నదో ఎక్కడ వున్నదో కూడా చెప్పలేని స్థితిలోవున్నారు. అక్కడ కొన్ని యంత్రాలను తెచ్చిపెట్టారు. కాని అక్కడ ఏమి పని చేస్తున్నారో, ఎంత ఫలితం వచ్చిందో ఎంత పెట్టుబడి పెట్టారో ఎంత మంది మత్స్య పారిశ్రామికులు స్వయం పోషకంగా బ్రతుకుతున్నారో చెప్పగల్గిన పరిస్థితి నేడు వున్నదా? అని నేను అడుగుతున్నాను, ఆ లెక్కలు వున్నవా అని అడుగు తున్నాను. అవి ఎక్కడా లేవని నాకు తెలుసు. మత్స్య పారిశ్రామికుల

విషయంలో ప్రత్యేకమైన దృక్పథంతో వ్యవహరించవలసిన అగత్యం వుందని మనవిచేస్తున్నాను.

ట్రైబల్ వెల్‌ఫేర్‌కు సంబంధించి ఇదివరకటి ప్రకాశంగారి మంత్రి వర్గంలో ఫైనాన్స్ మినిష్టరుగా వున్న విశ్వనాధంగారి ప్రాతిపదిక ఒకటి వుండేది. అది చక్కగా వుంటుందేమోనని ఆనాడు తెలిసో తెలియకో నేను మంత్రిగా వున్నరోజుల్లో అది అమలులోనికి తెచ్చాము. ఇప్పుడు దానివల్ల ఎంత మంది ప్రజలు పూర్వం తెచ్చుకొన్న దానికంటె కనీసం అర్ధణా అయినా ఎక్కువ తెచ్చుకొంటున్నారనే లెక్కలు ప్రభుత్వం వద్దవున్నాయా అని అడుగుతున్నాను. అడవులలో కొండజాతి ప్రజల నుండి వచ్చిన వస్తువులలో మధ్యవర్తికి లాభాలు పోకుండా సరాసరి ఆ ప్రజలకే దక్కాలనే ఉద్దేశంతో ఒక కార్పొరేషన్ పెట్టాము. దానివల్ల ఆ ఆశ ఫలిస్తున్నదా అని అడుగుతున్నాను. ఆ ఫైనాన్స్ కార్పొరేషన్ మోనోపలి చేసుకొని ఆ డిపార్టుమెంటు యొక్క సిబ్బంది యొక్క మర్యాదలు, మన్ననలు కోసం ఖర్చు అవుతున్నదా లేక లాభాలు వారికి అంద జేయబడుతున్నవా అనేది పరిశీలించి సవరించుకోవటం అవసరమని మనవి చేస్తున్నాను. ప్రస్తుతం అది నిరంకుశత్వానికి, జానిసత్వానికి, లంచగొండితనానికి, జబర్దస్తికి కేంద్రం అయింది. దానిని పరిశీలించి సవరించుకోవలసిన అవసరం వుందని మనవిచేస్తున్నాను. గవర్నరుగారు ప్లానింగ్ సరిగా వున్నదా లేదా అని చూడటానికి స్టేట్ ఎవల్యూషన్ కమిటీని -ఉద్యోగులతో- వేశారని చెప్పారు. అవి చెప్పుకోటానికి బాగుండవచ్చు. ఏ ఉద్యోగిని వేసినా తాను చేసిన తప్పును ఎవరూ చెప్పుకోరు. మానవునియొక్క ప్రకృతే అది. అలా చెప్పుకొన్నవాడు మహాత్మాగాంధి అంతటివాడే అవుతాడు. తాను అమలు చేసిన పని తప్పు అయితే అది తప్పు అని ఎవరూ చెప్పరు. అలా అతను చెప్పుతాడని మనం అనుకోవటం పొరబాటు. అలా మంత్రులు కూడా చెప్పరు. తన డిపార్టు మెంటులో ఎన్ని తప్పులున్నా, తప్పులున్నాయని ఆ మంత్రికి తెలిసినప్పటికీ ప్రశ్న వచ్చేసరికి నా డిపార్ట్‌మెంట్ పర్‌ఫెక్ట్‌గా వుందని చెప్పటం మంత్రికి ఎలా తప్పనిసరి అవుతున్నదో అలాగే ఉద్యోగస్తులతో కమిటీలు వేస్తున్నాము, బందోబస్తు చేస్తున్నాము అని చెప్పటం చేసిన తప్పులు రెండోకంటివాడికి తెలియ కుండా జాగ్రత్తగా చేయండి అని చెప్పటానికే దారితీస్తుంది అలా వున్నంత కాలం దానిని బాగుచేయటం సాధ్యంకాదు. ఇదివరకు అన్నిపార్టీలతో కూడిన ఒక సలహా సంఘాన్ని ప్రతి మంత్రిత్వశాఖకు ఏర్పాటు చేసే విషయంలో ప్రతిపక్షం నుండి వత్తిడి వచ్చినప్పుడు దానిని అప్పుడు ముఖ్యమంత్రిగారు ఆలోచిస్తామని చెప్పినట్లు నాకు జ్ఞాపకం. శ్రీ సంజీవరెడ్డిగారు అది నిజమంటారని నా నమ్మకం.

అందువల్ల, దాన్ని గురించి, ఇప్పటికైన జ్ఞాపకం తెచ్చుకొని, నిజంగా సంజీవరెడ్డిగారు ఈ అధికార పక్షమునకు; కాంగ్రెసు పార్టీకి నాయకుడుగా ఎన్నుకోబడిన వెంటనే, గవర్నరుగారు ఆహ్వానించిన వెంటనే ఇదివరకు ఏవో పొరపాట్లు జరిగినాయని వారు indirect గా ఒప్పుకొన్నందుకు చాలా సంతోషము. ఇదివరకు ఏవో జరిగాయిగాని, ఇక రాబోయే వాటిలో

మాత్రము ఏవిధమైనటువంటి పక్షపాతము లేకుండా ఏ వ్యక్తి అయినా సరే ఇదిగో పార్టీ దృక్పథముతో నాకు అన్యాయము చేసినారని అనడానికి వీలులేకుండా నిష్కపటమైన, నిర్మలమైన నిజాయితీగల ప్రభుత్వమును నడిపిస్తామని ప్రకటన చేశారు. ప్రజలు చాలా సంతోషపడినారు. చాలా తృప్తి పడినారు. అది అమలు కావాలి. ఈ రోజు అది అమలు కావాలి. ఈ రోజు అది అమలు కావాలి అంటే కనీసం ప్రతి మంత్రిత్వ సంఘములోకూడా, అన్ని పార్టీలకు ప్రాతినిధ్యము ఇవ్వాలి. ఇప్పుడు మీరు అనేక సంస్థలు నడుపుతున్నారు. ప్రభుత్వము క్రిందనూ, Quasi Government క్రిందను, ఖాదీ బోర్డులు అయితే నేమి Marketing Societies, Industrial Corporations ఇంకా అనేకము ఏర్పాటు చేసుకొన్నారు. Nomination అధికారము ప్రభుత్వము చేతిలో పెట్టు కొన్నారు. ఎన్నికల సూత్రము మీద rules, regulations పెట్టి ఎన్నిక సక్రమంగా నడవలేదని ఒక మాట చెప్పి, రద్దుచేసి nominate చేసుకోవడం, ప్రభుత్వము ఇష్టం వచ్చిన వారిని అధికారంలో ఇవ్వడం అలవాటై పోయింది. ఆ అలవాటును తప్పించండని నేను మనవి చేస్తున్నాను. మీరు ఏ సంస్థకు nominate చేయవలసివచ్చినా, శాసన సభలో ఉన్న అన్ని పక్షములవారికి ప్రాతినిధ్యం వహించినటువంటి వారిని సలహా సంఘాలలోను, పరిపాలనా సంఘాలలోను ప్రభుత్వము ఏర్పాటు చేసినప్పుడే, వారు చెప్పిన మాటలో నిజాయితీ ఉన్నదని ప్రజలు అనాడు నమ్మడానికి వీలుంటుందిగాని, ఈ రోజు చెప్పినందువల్ల మాత్రం ఆ విధంగా చేస్తారో లేదో అనే ధోరణిలో ప్రజానీకం ఉంటారు. భవిష్యత్తులో ప్రభుత్వంయొక్క విధానంమీద, పరిపాలనా పద్ధతులమీద ప్రజానీకం నిరీక్షిస్తున్నదనేదిమాత్రం ముఖ్యమంత్రిగారి దృష్టికి తేదలచుకొన్నాను. ప్రతి సంఘంలోను, ప్రతి సంస్థలోను, అన్ని పక్షములవారికి ప్రాతినిధ్యం ఇచ్చి నడవవలెనేగాని, పార్టీలను చీలదీసే మార్గంలో మాత్రం మీరు చేయవద్దని మనవిచేస్తున్నాను. ఇది వరకు ఆ విధంగా చేశారో లేదో ఆదేదో జరిగిపోయిందిగాని ఇకముందు మాత్రం ఆ విధంగా చేయవద్దని నేను మనవి చేయదలచుకొన్నాను. కాని ఒరిస్సాలో ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు పార్టీకి ప్రభుత్వానికి తేడా లేదన్నట్లు కాంగ్రెసు పార్టీ అధికారంలో ఉన్నది కాబట్టి ఇక్కడకూడా ఆ విధానాన్నే అవలంబిస్తామంటే, తమకు అధికారం ఉన్నదిగనుక చేయవచ్చు. కాని ఎల్లకాలము ఇదే విధంగా ఉండదు. దానికి ఒకరోజు రాకపోదు. ఎప్పుడూ ఎవరూ శాశ్వతంగా ఉండరు అనే సంగతి ఇటీవల అయిదు సంవత్సరముల ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు ప్రభుత్వము యొక్క సంఘటనలు, చర్యలు రుజువుచేశాయి. అవి మన యెదుట ఉన్నాయి. కనుక దాన్ని గురించి మనము ఆత్రుతపడనక్కరలేదు. ముఖ్య మంత్రిగారు నిష్కపటంగా చేసిన ప్రకటన నిజంగా అమలు కావాలంటే, ప్రతి సంఘంలోనూ కూడా, అన్ని పార్టీల ప్రతినిధులను వేసి, ఆ విధంగా ప్రభుత్వము nominate చేసి, ప్రతి వ్యవస్థకుకూడా అన్ని పార్టీలకు ప్రాతినిధ్యము ఇచ్చేరీతిగా వ్యవహారం చేయాలని మనవి చేస్తున్నాను. ఇక పోతే ధరల పెరుగుదల గురించి, గవర్నరుగారి అడ్రసుకు అభివందన తీర్మానమును బలపరుస్తున్నటువంటి రంగా రెడ్డి గారైతే నేమి, తీర్మానమును ప్రవేశపెట్టినటువంటి శ్రీరామమూర్తిగారు

అయితేనేమి, ప్రభుత్వ పక్షమున ఉన్నందువల్ల, దానిలో లోపాలు గట్టిగా చెప్పలేక, అయినా వాటిని లోపల దాచుకొనలేక మర్మ గర్భితంగా ఏవో చెప్పారు. లోపాలు ఉన్నాయి కాబట్టే, వాటిని దాచుకోలేక ఒక్కొక్కప్పుడు అవి బయటికి వస్తూ ఉంటాయి. ఆ విధంగా వచ్చిన వాటిలో ఒక భాగము వచ్చింది. అందుకు నేను శ్రీరామమూర్తి గారిని అభినందిస్తున్నాను. ఇక పోతే public sector, private sector గురించి వారు మాట్లాడినారు. ఇప్పుడు majority public sector కు వచ్చింది. మరి socialism జయము పొందింది. ఎక్కువ వోట్లు మాకు వచ్చాయని అంటున్నారు. కాని దానిని అమలు పెట్ట గలిగితే సంతోషమే. కాని దొమ్మలు లేవని మాత్రం ఈ సభద్వారా మనవి చేయవలసి వచ్చినందుకు ఇక్కడ ఎవ్వరూ అన్యథా భావించరని నేను అను కొంటున్నాను. నిజంగా సహకార వ్యవసాయమే గెలిచింది; ప్రజలే గెలి పించారు. కాని అది అమలులో పెట్టగలిగితే, అది గెలుపో, గిలుపో తేలి పోతుంది. అయితే అది అమలు పెట్టరని నావరకు తెలుసు. మాటలు చెప్పి కాలక్షేపము చేయడంలో కాంగ్రెసు పక్షము అగ్రగామి కాబట్టి వారేమీ అది పెట్టనక్కరలేదు. కాని అటువంటిది చేయగలిగితే, దానియొక్క ఫలితాలు ఎట్లాఉంటాయో, ప్రజలయొక్క అభిప్రాయాలు ఎట్లాఉంటాయో, పరిణామాలు ఎట్లా ఉంటాయో చూడవచ్చు. అప్పుడు శ్రీరామమూర్తిగారుకూడ ప్రజా స్వామ్యవాది కాబట్టి అవసరమైతే తమ అభిప్రాయాన్ని మార్చుకొంటారు. ఇకపోతే ఈ ఎన్నికల గురించి బ్రహ్మాండంగా చెప్పుతున్నారు. రంగాగారు ఓడిపోయినారు. స్వతంత్ర పార్టీ పోయింది, ఇక వారికి స్థానం లేకుంటే చేసుకోవాలన్న తాపత్రయం కాంగ్రెసులో ఉన్నది. దాన్ని గురించి చెప్ప నక్కరలేదు. కాని దానికి స్థానంలేకుండా చేయడం వారి తరము కాదని మనవి చేస్తున్నాను. ఎప్పటికీ మాదే రాజ్యమని 300 సంవత్సరములు ఏలినవారు వెళ్ళిపోయినారు. పురాణకాలము పోయి, నాగరికత ప్రపంచం వచ్చింది. వంశ పారంపర్యంగాఉన్న రాజులు, మహారాజులు పోయి, వారి విధము మారిపోయి, ఈ రోజు వారు పౌరులుగా, ప్రజా ప్రతినిధులుగా వ్యవహ రించ వలసి వచ్చింది. ఏదో కాంగ్రెసుకు 10 సంవత్సరములు అయిపోయింది, పరవాలేదు అనుకొంటే నేను చెప్పలేను. కాని కాలము ఎప్పుడూ ఒక విధంగానే ఉండదు. దేనికీ ఒక రోజు వస్తుంది. దాన్ని గురించి ఆత్రుతపడ నక్కరలేదు, కంగారుపడనక్కరలేదు. మరి తమకు ఏదో majority వచ్చింది, పరవాలేదు, నల్లేరుమీద బండి నడిపిస్తామంటే, ఇదివరకుకూడ నల్లేరుమీద తోలి నారు. కాని ఫలితము అనుభవించినారు. అటువంటి పరిస్థితికి దారి తీయరని ఆశిస్తున్నాను. అటువంటి తొందరపాటు జరగదని నేను ఆశిస్తూ ఒక విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకురావలెనని కోరుతున్నాను. ఎన్నికలలో మొత్తము పోలుఅయినవి ఒక కోటి, 95 లక్షల చిల్లర. కాంగ్రెసులో అనేకమంది త్యాగాలు, సేవలు చేసినారు. ఈ రోజు వచ్చినవారిలో ఉన్నారనుకోండి. ఉన్నారని అనుకోవచ్చు. కాని మహాత్మునియొక్క నాయకత్వాన 60, 70 సంవత్సరాల చరిత్రతో ఉన్నటువంటి కాంగ్రెసు పేరు ఉపయోగించుకొని సంపాదించుకొన్నది 55 లక్షలు మాత్రమేనని జ్ఞాపకం పెట్టుకోవలెను.

ఒకొక్కప్పుడు, deposits పోయినవారు కూడా members అవుతూవుంటారు. ఒకొక్కప్పుడు ఒకరికి 61 వోట్లు వస్తే, 62 వోట్లు వచినవాడు గెలుస్తాడు. ఒకొక్కప్పుడు 62 వోట్లకు deposit కూడా పోతుంది. Deposit పోయినవారు కూడా ఒకొక్కప్పుడు members అవుతూఉంటారు. కాబట్టి ప్రజాస్వామ్యంలో ఈ నాడు minority rule ఇది. కాంగ్రెసుకు వచ్చిన 55 లక్షల నుండి వోటర్ల నుంచి ఎన్నికైనటువంటి లీడరుయొక్క అభిమానాలకు, విశ్వాసానికి ఎవరో, 10 మంది, 12 మంది పాత్రులవుతారు. ఇంకా ఎక్కువ అవుతారని అంటున్నారు. పోనీ 20 మంది అనుకోండి. ఏదో U. P. లో ఎవరికి కోపము వస్తే వారికి ఒక మంత్రి పదవి ఇచ్చే పద్ధతి ఇక్కడ జరగలేదేమో అనుకొంటాను. ఆ విధంగా జరగకుండా జాగ్రత్తగా ఆలోచనచేసి చేస్తారని అనుకొంటున్నాను. ఇక కాంగ్రెసులోని విషయాలను గురించి వెళ్లడం అనవసరం. స్వతంత్ర పార్టీకి ఇంకా మూడేళ్లు కాలేదు, అయినా 12 లక్షల 39 వేలు వోట్లు సంపాదించుకున్నారు. అంత మాత్రాన అది ఓడిపోయిందని చెప్పుకోవచ్చు. కాని యీ 55 లక్షల వోట్లు, కాంగ్రెసు సంపాదించుకొన్నటువంటిది. 70 సంవత్సరాల చరిత్రను, తన స్వంత పట్టా క్రింద పెట్టుకొని ప్రచారం చేసుకొని సంపాదించుకొన్నారు. అయినా అది పెద్ద majority అని బ్రహ్మాండంగా చెప్పుకోవలసిన అగత్యం లేదు. 47 per cent వోట్లు కాంగ్రెసుకు వస్తే 10 per cent స్వతంత్ర పార్టీకి వచ్చాయి. అయితే ఈ party గెలుపు గురించి అనేక మంది అనేక విధాలుగా చెప్పవచ్చు. నేను ఆ వివరాలలోకి వెళ్లను. నిష్పక్షపాతముగా వ్యవహారము నడుపమన్నారు. అది రుజువు చేయదలుచుకొంటె ఒక Judicial విచారణ సంఘాన్ని వేసి విచారణ చేయించండి. కేవలం మాటలు చెప్పితే ప్రయోజనం లేదు, ఒక Judicial Committee ని వేసి, సుందరయ్యగారు చేసిన charges తప్పు అని రుజువు చేయండి. ఆ విధంగా రుజువుచేసి, ఆ హోదాను, ఆ గొప్పతనాన్ని, ఆ ఉదారతను నిలబెట్టుకోండని వారికి చెప్పుతున్నాను. అటువంటి విచారణ జరిపించకుండా, మేము చెప్పుతున్నది నిజము, ఒప్పుకోండి అంటే ఒప్పుకోవడం కాదు. దానికి సమాధానం రాకపోదు. అది సరియైనటువంటి విధానం కాదు. ఇచ్ఛాపురములో జండాలు పీకడం, దౌర్జన్యాలు చేయడం జరిగింది. విచారణలు జరుగుతున్నాయని అంటున్నారు. సోంపేటలో 21 వ తేదీన election అయిపోతే, 23 వ తేదీన పెండాలు కాల్చారు. ఫిర్యాదుచేస్తే, విచారణ లేకుండా 18 మందిని arrest చేసి, వారి మీద కేసులు పెట్టారు. ఆ విచారణలు సాగుతున్నాయి. అక్కడ మెంబరు అయిన సరాగరాజుగారిని అడిగితే చెప్పుతారు. అక్కడ జండాలు పీకారో, లేదో. కాంగ్రెసు పార్టీ ప్రచారము చేసినవాళ్ళు పీకలేదని, ఆ విధంగా అబద్ధము వారు చెప్పరని నా నమ్మకము. కాని నేను మనవిచేసేది, ఈ విధంగా నిష్పక్షపాతంగా వ్యవహారం జరుగుతున్నదా, డబ్బు వ్యవహారం ఉన్నదా అనే విషయంలో, ఎవరి ఆత్మకు వాళ్ల సాక్ష్యమే ఉన్నది. అంతకంటె ప్రబలమైన సాక్ష్యము అనంతశయనంగారు స్పష్టంగా చెప్పారు. వారుచాల పురాతన కాంగ్రెసు పెద్దలు, ఇప్పటికీ కాంగ్రెసులోనే ఉంటాను, విడను అనిచెప్పినారు. వారు పార్లమెంటు స్పీకరుగా ఉన్నారు. ఎన్నికలలో

కాంగ్రెసు వారు ఏ విధంగా చేశారో వారు స్పష్టంగా చెప్పారు. ఒక పేరా చదివి వినిపిస్తాను.

> "Mr. M. Ananthasayanam Iyengar, Speaker of the Lok Sabha addressing the District Congress Committee here today said that the Congress Party in Chittoor District, as elsewhere, had been afflicted by selfseeking communalists who had divided the Congress orgnisation into communal groups. He was bewildered to see the spectacle of Congressmen in one area doing anti-Congress propaganda in another area on communal grounds. Even the selection of Congress nominees to contest the elections in this district was based not on the search for the best men but for men who would serve best the group rivalry to get at power."

కాంగ్రెసులో అగ్రశ్రేణికి చెందిన వారు చెప్పినటువంటి మాటలు ఇవి. ప్రతి పక్షాలవారు చెబితే కాంగ్రెసు మీద నిందారోపణ చేయుటకు చెప్పారనవచ్చు. కాని అటువంటి అగ్ర శ్రేణికి చెందిన కాంగ్రెసు నాయకులు కూడ చెప్పారు. సుందరయ్యగారు చెప్పినట్లు కల్లు, సారాయి, Socialticis pattern లో socialistic lines మీద ఏ విధంగా ఎలెక్షన్సులో వాడబడిందో చెప్పారు. కల్లు, సారా ఓట్లు 55 వేలలో ఎన్ని ఉన్నవో లెక్క చెప్పటానికి సాధ్యంకాదు. (Interruption) పబ్లిక్ సెక్టర్, ప్రయివేటు సెక్టర్ గురించి మనవిచేస్తాను. పబ్లిక్ సెక్టర్ అభివృద్ధి చేయాలనే పాలసీ పెట్టుకొనినా, అందులో దారి దొరకక ప్రయివేటు సెక్టర్లో ఎరువుల ఫ్యాక్టరీకి లైసెన్సు యిచ్చామని ప్రకటించడం జరిగింది. ఎప్పుడు అమలులోకి వస్తుందో, ఏమి జరుగుతుందో తెలియదు. హెవీ ఎలెక్ట్రికల్స్ పరిశ్రమగాని, మందులవుత్పత్తి పరిశ్రమకు సంబంధించి ప్రభుత్వం చేసిన నిర్ణయాలు, సంపాదించిన లైసెన్సులు, సాధ్యమైనంత త్వరలో అమలులోకి తెచ్చుటకు ప్రయత్నించాలని మనవి చేస్తున్నాను.

నదీజలాల గురించి గవర్నరుగారి సందేశం ఎంత సూత్రప్రాయంగా ఉన్నదో ఈ ప్రభుత్వం యొక్క మాటల ధోరణి కూడ అంత సూత్రపాయంగా ఉన్నది. సమావేశానికి మద్రాసు వారికి కూడ ఆహ్వానిస్తారట. ఇక కేరళ మాత్రం మిగిలిపోయింది. కేరళ వారినికూడ పిలిపించాలి ఆ రాష్ట్రం కూడ పడమటికనుమల క్రింద ఉన్నది. దానికి మాత్రం భాగంలేదని ఎందు కనుకోవాలి ? లేక పోయినా మనంయిస్తే ఎక్కువ సామ్యవాదం అనుకరిస్తున్న వారం అవుతాము. అందువలన వారికి కూడ సమావేశానికి పిలిస్తే బాగుంటుందేమో ! 1951 ఒడంబడికలోని ఒక్క అక్షరం కూడ దాటిపోము అని ఇంతకుముందు ప్రభుత్వం తనకు తానుగా తీర్మానం ఈ శాసన సభలో ప్రవేశపెట్టిన సంగతి ఈ ప్రభుత్వం ఉపేక్షించదని, తృణీకరించదని విశ్వసిస్తున్నాను. దానికి ఏమాత్రం భంగం కలిగినా ఈ శాసన సభా గౌరవానికి భంగం కలిగించిన వారవుతారని మనవిచేస్తూ అటువంటి అనవసర కొత్తభాగస్తులనందరినీ చేర్చుకొని అందరికి మంచిగా ఉండాలనుకొనుట న్యాయంకాదు. అందరికి మంచిగా ఉండవచ్చును. అయితే వ్యక్తిగతంగా మంచిని సంపాదించుకొని రాష్ట్రానికి, ప్రజలకు సంబంధించిన సమస్యలను దెబ్బతినిపించటం వ్యక్తిగత స్నేహమే మంచిలా పాటించటం ప్రభుత్వ విధానంలో ఉండటానికి వీలులేదు.

ఎన్నికలగురించి ఒక కమీషన్ వేయండి. "అధ్యక్షులు చెప్పినట్లు అన్నిపార్టీల అభ్యర్థులు అక్రమాలు చేసియుండలేదా"? అన్నారు. చేసియుంటారేమో, వారికి కొన్ని తెలిసియుంటే ఉంటాయేమో, వారు విచారణ జరిపించినా అభ్యంతరం లేదుగాని మంత్రులుగా ఉన్నవారు నిష్పాక్షికంగా నడవదలచుకుంటే మంత్రి పదవులు వదలకుండ ఎన్నికలరోజువరకు పర్యటనలు చేస్తూ ప్రజలకు "కాంగ్రెసు మళ్లీ అధికారంలోకి వస్తుంది, ఓట్లు యివ్వకపోతే మీకు ఏ పనులు జరగవు" అని చెప్పిన వారు తిరిగి మంత్రులుగా ఉండటానికి అర్హులా అని అడుగుతున్నాను. వారికి హక్కు ఉన్నదా, అర్హత ఉన్నదా? ప్రజాస్వామిక ధర్మంలోని ఏ సూత్రాల ననుసరించి వారు ఆ విధంగా చెప్పారు? అట్లాచెప్ప లేదని యిప్పుడు చెప్పగలరా? సంజీవరెడ్డిగారు, అల్లూరి సత్యనారాయణరాజు గారు వారుభయులు సోంపేటలో బహిరంగ సభలో చెబుతూ "యీ నియోజకవర్గం కాంగ్రెసుకు వ్యతిరేకంగా ఉన్నది, అందుచే యిక్కడ ఏపనులు జరగవు. ఇక ముందుకూడా అట్లాగే ఉంటే పనులు జరగవు" అని చెప్పటానికి ఏ సూత్రము ననుసరించి హక్కు ఉన్నదని అడుగుతున్నాను. అది విచారణ చేయవలసిన ధర్మం ఉన్నది. ఇటువంటి సమస్యమీద శాసన సభ్యులయొక్క గౌరవ ప్రతిష్టలు కాపాడటానికి పూనుకొనేటటువంటి వారు యీ నాడు ఈ శాసన సభకు అధ్యక్షులుగా ఉండటం అదృష్టం. వారు దీనిమీద తగువిచారణ జరుపుతారని ఆశిస్తున్నాను. సెలవుతీసుకొంటున్నాను.

శ్రీ ఎమ్. వి. రాఘవరావు: (ప్రత్తిపాడు) అధ్యక్షా గవర్నరుగారు తమ ప్రసంగాన్ని తెలుగుభాషలో చదవనారంభించినందుకు అభినందిస్తున్నాను. కాంగ్రెసు గవర్నమెంటువారు ప్రజాక్షేమంకోసం అధికార వికేంద్రీకరణం చేసి ప్రజలకు అందుబాటులో ఉండే పద్ధతిలో పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తుల ద్వారా గ్రామాల అభివృద్ధికి పనిచేస్తున్నామని అంటున్నారు. కాని సమితులు, పరిషత్తుల గురించి వ్రాయించిన చట్టముల దృష్ట్యా చూస్తే పెద్దపెద్ద పలుకుబడి ఉన్నవారికి, ఎక్కువ ధనవంతులకు మాత్రమే ఆ సంస్థలలో ప్రాతినిధ్యం, హక్కులు ఉన్నవిగాని, సామాన్య ప్రజలకు అమాయికులకు ఆ చట్టాల రీత్యా సమాన హక్కులు లేవని మనవిచేసుకొంటున్నాను. కనుక సమితి, పరిషత్తు చట్టాలను మరల ఒక పర్యాయం న్యాయదృష్టితో సవరణ చేయించాలని ప్రార్థిస్తున్నాను. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికొరకు ప్రభుత్వంవారు పాటు బడుతున్నారన్నారు. కాని జిల్లాలలో కొన్ని తాలూకాలలో ఎక్కువ పంటలు పండి సౌభాగ్యవంతంగా ఉండి, కొన్ని తాలూకాలలో పంటలు లేకపోయి నప్పటికీ, నీటివనరులు లేకపోయినప్పటికీ, వైద్యసౌకర్యాలు లేక పోయినప్పటికీ, ఆ జిల్లాఅంతా అగ్రస్థాయిలో ఉన్నదనే గవర్నమెంటు లెక్కలలోను, అధికారుల మనస్సుల్లోను ఉంటున్నది. కాని తాలూకావారీగా స్టేటిస్టిక్స్ తెప్పించి చూస్తే ఏతాలూకా వెనకబడియున్నదీ, ఏది వృద్ధిచెందు చున్నదీ తెలుస్తుంది. ఏతాలూకాలో ప్రజాక్షేమం కోసం డబ్బుఖర్చు పెట్టినదీ, ఎక్కడ నీటివనర్లు లేనిదీ, విద్య, వైద్య సౌకర్యాలు, హాస్పిటల్సు లేనిదీ ఎంక్వయిరీ కమిటీ వేయించి విచారణ చేయిస్తే అర్థంఅవుతుంది. ముఖ్యంగా పత్తిపాడు తాలూకా చాలవెనక పడియున్నది. తూర్పు గోదావరి జిల్లాలో యిదిమెట్ట తాలూకా. అక్కడ నీటివనరులు లేవు. విద్య, వైద్య సౌకర్యాలులేవు. కాని సమితుల

ద్వారా, పరిషత్తులద్వారా ఏర్పాట్లు చేస్తున్నాముకదా అని గవర్నమెంటు అనుకోవచ్చు. గాని పూర్తిఅయిన సౌకర్యాల కోసం, సమాన నిష్పత్తిలో అందరూ సమాన చనువుతో అడిగేహక్కులు అన్ని సమితులలోను లభించని కారణంచేత, నోరున్న వానిదే రాజ్యం అన్నట్లు, అమాయకత్వంతో ఉన్నగ్రామాలకు సంబంధించి సమితుల పనులు జరుగుట లేదు. జిల్లా పరిషత్తుల్లోకూడ అదేవిధంగా సాగిపోతోంది. ఏపార్టీ మెజారిటిలో ఉంటె ఆపార్టీయొక్క సభ్యుల మాటలు విని మైనారిటీపార్టీ సభ్యులుచెప్పినవి లెక్క చేయకుండ నిర్లక్ష్య భావముతో చూస్తున్నందున వెనుకబడిన గ్రామాలగురించి, వారి హక్కులగురించి న్యాయం జరుగుటలేదని మనవి చేస్తున్నాను. నేను ప్రత్తిపాడు నియోజకవర్గంనుండి ఎన్నుకోబడి వచ్చాను. నా నియోజకవర్గం నాలుగు పంచాయతీ సమితులతో కూడి ఉన్నది. నా నియోజకవర్గంలో 120 గ్రామాలున్నాయి. ఆ గ్రామాలన్నీ చాలా వెనుకబడిఉన్నవి. అవి చాలా అభివృద్ధిలోకి రావలసిన అవసరము ఉన్నది. అక్కడ పలుకుబడిగలిగిన పెద్దలు, కులమత తత్వంగల పెద్దలు అధికారంలో ఉన్నందువలన, అక్కడున్న సామాన్య ప్రజానీకానికి న్యాయం జరగటంలేదు. కనుక బి. డి. ఒ లకు ఎక్కువ అధికారాలు ఇవ్వటం న్యాయమని నా అభిప్రాయము. పంచాయతీసమితి ప్రెసిడెంట్స్ పాస్‌చేసిన రిజల్యూషన్స్‌ను బి. డి. ఒ లు రద్దు చేయాలని నా ఉద్దేశ్యంకాదు. సామాన్యప్రజల కష్టసుఖాలు గడచి సమితిముందు పెట్టటానికి బి. డి. ఒ లకు అధికారం ఉండాలి. జిల్లా పరిషత్ అధ్యక్షులకు బి. డి. ఒ ల కాన్‌ఫిడెన్షియల్ షీస్టుపై రిమార్క్ వ్రాసే అధికారంకూడ ఇచ్చారు. బి. డి. ఒ లు రూల్సు అతిక్రమించి అక్రమంగా వ్యవహరిస్తే జిల్లా కలెక్టర్‌ద్వారా వారిపై చర్య తీసుకొనే పద్ధతి ఉండవలెను గాని, సమితి అధ్యక్షులకుగాని జిల్లా పరిషత్ అధ్యక్షులకుగాని ఆ అధికారం ఉండకూడదు. కేవలం సమితి ప్రెసిడెంట్స్, పరిషత్ ప్రెసిడెంట్స్‌యొక్క బంధువులుగాని, స్నేహితులుగాని చెప్పినట్లుగా చేయలేదనే కారణంగా బి. డి. ఒ లపై చర్య తీసుకొనే అధికారం పరిషత్ అధ్యక్షులకుగాని, సమితి అధ్యక్షులకుగాని ఉండటం న్యాయం కాదని మనవిచేస్తున్నాను. నా నియోజకవర్గంలకు ప్రత్తిపాడు తాలూకా, పెద్దాపురం తాలూకా, తుని తాలుకా పిఠాపురం తాలూకా సంబంధించియున్నవి. ఆ నాలుగు తాలూకాలకు ఉపయోగపడే ఒక చిన్న నీటి వనరు పథకం అక్కడ ఉన్నది. అది ఏలేరు రిజర్వాయరు పథకము. దానిని మూడవ ప్రణాళికలో చేర్చిఉన్నారు. దానికి 2 కోట్ల 80 లక్షలు ఖర్చు కాగలదని ప్రభుత్వం అంచనా వేసినట్లు తెలుస్తున్నది ఆ పథకాన్ని త్వరగా అమలుజరిపితే, ఆ నాలుగు తాలుకాలలో ఉన్న మెట్టగ్రామాలకు పూర్తిగా నీటి వనరులు ఏర్పడతాయి. దానివల్ల రైతులకు ప్రయోజనం కలగటమేగాకుండా, వేలాది వ్యవసాయ కూలీలకు కూడ పనిపాటలు కల్పింపబడి, ప్రజలు ప్రభుత్వముయొక్క కృషిని గుర్తించే పరిస్థితి వస్తుందని నేను అనుకొంటున్నాను. ఏడెనిమిది వసంత్సరాలనుండి ఏలేరు రిజర్వాయర్ కొరకు చాలామంది పెద్దలు, నిపుణులు, రాజకీయరంగంలో పలుకుబడిగలిగిన పెద్దలు ప్రయత్నిస్తున్నారు. కాని అది ఇంతవరకు అమలు జరపబడలేదు. ఆ పథకం అట్లాగే ఉండిపోయింది. కాలం మాత్రం గడచిపోతున్నది. చాలా తక్కువ ఖర్చుతో ఎక్కువ ఫలితాన్ని, ప్రయోజనాన్ని ఇవ్వగలిగినటువంటి ఆ ఏలేరు రిజర్వాయరుపని వెంటనే ప్రారం

ఖించాలని కోరుతున్నాను. ప్రత్తిపాడు తాలుకాలోని పెద్దిపాలెంవద్ద బోగందాని చెరువు అని ఉన్నది. దానిక్రింద 2000 ఎకరాల భూమి ఉన్నది. ఆ చెరువుకు మూడుప్రక్కల కొండలు ఉన్నవి. నాలుగవప్రక్క పెద్దాపురం జమిందారులు ఇదివరకు గట్టుపోయించి దానిక్రింద భూములకు కాలువలు తూములు ఏర్పరచి నీటి సదుపాయం కల్పించారు. ఇప్పుడవి చెడిపోయి శిథిలావస్థలో ఉన్నవి. ఇప్పుడు వాటిని చాలా తక్కువ ఖర్చుతో మరమ్మతులు చేయిస్తే, సుమారు పదివేల ఎకరాల మెట్ట భూములకు నీటి సప్లయిచేసే అవకాశము ఉన్నది. కాబట్టి ప్రభుత్వం వెంటనే ఒక కమిటీవేసి ఆ స్కీము అమలుజరిపించాలని కోరుతున్నాను. దానివల్ల పదివేల ఎకరాలకు నీరు లభించటమే గాక, ప్రభుత్వానికి కూడా సాలీనా కొంత ఆదాయం భూమి శిస్తుద్వారా వచ్చే అవకాశం ఉన్నది. వ్యవసాయ కూలీలకుకూడ పనులు కల్పించినట్లు అవుతుంది. బోగందాని చెరువు మరమ్మతులకు రెండులక్షలు రూపాయలు ఖర్చవుతుందని చెప్పారు.

మిస్టర్ స్పీకర్ :— మూడు నిముషాల్లో ముగించండి.

శ్రీ ఎం. వి. రాఘవరావు :— ఏడెనిమిదివేల ఎకరాల భూమి సాగులోకి వచ్చే అంపాడ రిజర్వాయర్ అని మరొక ప్రాజెక్టు మా కాన్‌స్టిట్యుయన్సీలో ఉన్నది. దానిని గురించికూడ ప్రభుత్వం శ్రద్ధవహిస్తారని ఆశిస్తున్నాను. అధ్యక్షులవారు ఇతర నియోజకవర్గసభ్యులకు ఇచ్చిన టైము వేరు. మా నియోజక వర్గసభ్యునికి ఇచ్చినటైము వేరు. మాకు చాలా తక్కువటైమ్ ఇచ్చినందుకు చాలా విచారిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :—ప్రతిపక్షనాయకులకు సాంప్రదాయాన్ని అనుసరించి తగు సమయం ఇచ్చాను. మీకు ఇచ్చినటైములో మీ నియోజకవర్గం గురించి మాట్లాడండి.

శ్రీ యం. వి. రాఘవరావు:— మా ఏరియా చాలా వెనుకబడి ఉన్నది. ఇప్పుడు సంజీవరెడ్డి గారి నాయకత్వం వచ్చింది. నీలం సంజీవరెడ్డి గారికి మా ప్రాంతం ఎడల చాలా ప్రేమ ఉన్నది. మా ప్రత్తిపాడు తాలూకా అంటే వారికి ఎంతో దయ, ప్రేమ ఉన్నది. ప్రత్తిపాడు పెద్దాపురం తాలుకాలలో శ్రీ కళా వెంకటరావుగారి టైమ్‌నుండి కూడ వారికి ఎక్కువ సంబంధబాంధవ్యాలుఉన్నవి. కాబట్టి ఆ ప్రాంతంలో ఎక్కువ పనులు కల్పించటానికి వారు హెచ్చు శ్రద్ధ వహించవలసిందిగా వారిని నేను ప్రార్థిస్తున్నాను. ప్రత్తిపాడు నియోజక వర్గంలో ఉన్న 120 గ్రామాలలో నాలుగు గ్రామాలకు మాత్రమే కరెంట్ వచ్చింది. మిగతా గ్రామాలకు కరెంట్ లేదు. అక్కడ హాస్పటల్స్‌లేవు; స్కూల్స్‌లేవు. ప్రభుత్వము, మంత్రులు హెచ్చుశ్రద్ధ వహించి, మా ప్రాంత అభివృద్ధికై కృషిచేస్తారని ఆశిస్తున్నాను. ఇప్పుడు అక్కడి ప్రజలు మూఢ నమ్మకంతో, అమాయకత్వంగా లేరని మనవి చేస్తున్నాను. ప్రభుత్వం మన క్షేమం ఆలోచించి, మన ప్రాంతంలో పనుల నిమిత్తం హెచ్చు గ్రాంట్‌లు ఇచ్చి, సహాయం చేయపోతే అందరమూ ఉమ్మడిగా సత్యాగ్రహంచేస్తాము; నిరాహార దీక్ష పూనుతాము; ఆ విధంగా ప్రభుత్వంతో దెబ్బలాడి పనులు చేయించు కొంటాము—అని అక్కడి ప్రజలు ఉద్రేకంతో, ఉత్సాహంతో ఉన్నారు. ఇంక టైము లేనందునవలన ఇంతటితో సెలవు తీసుకొంటున్నాను.

*శ్రీ కె. రంగదాస్ (కొల్లాపూరు):—అధ్యక్షా, ఈ మధ్య జరిగిన ఎన్నికల సందర్భంలో జరిగిన కొన్ని విశేషాలను గౌ. సభ్యులకు మనవి చేయాలను కొంటున్నాను. మహబూబ్‌నగర్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలో కమ్యూనిస్టు అభ్యర్థి కాంగ్రెస్ అభ్యర్థిఅయిన నాతో పోటీ చేశారు. ఆ సందర్భంలో వారు చేసిన అఘాయిత్యాలు యీ సభవారికి తెలియజేయాలనుకొంటున్నాను. కాంగ్రెస్‌పక్షాన ఎన్నికల సభ జరిగినపుడు, కమ్యూనిస్టు నాయకులు లాఠీలతో వచ్చి, సభను చెదరగొట్టటం, గందరగోళం చేయటం జరిగింది. ఫిబ్రవరి 16 వ తేదీన పెదకొత్తపల్లి గ్రామంలో జరిగిన కాంగ్రెస్ సభను జిల్లా కమ్యూనిస్టు నాయకులు లాఠీలతోవచ్చి, చెదరగొట్టి, చాలామందిని చితకగొట్టారు. అంతకు ముందే ప్రభుత్వము యొక్క అనుమతి తీసుకొని, పోలీసు బందోబస్తుకొరకు కోరివుంటిమి. కాని పోలీసువారు కమ్యూనిస్టులకు భయపడి కాబోలు సబ్‌ఇన్‌స్పెక్టర్ గాని, హెడ్ కానిస్టేబుల్‌గాని ఎవరూ లేకుండా యిద్దరు పోలీసులను మాత్రము అక్కడవుంచేసి వెళ్ళిపోయినారు. పోలీసులు ప్రతిపక్షములకు అపకారం చేస్తున్నారని సోదర సభ్యులు చెప్పారు. బహుశా అది నిజముకాదని, పోలీసు వారు అధికార పక్షమునకే అన్యాయము చేస్తున్నారని చెబుతున్నాను. మా తాలూకాలో జరిగిన సంఘటనలే యీ విషయాన్ని ఋజువు చేస్తున్నాయి: సభను పాడు చేయడానికి దుమ్మెత్తి పొయ్యడం, లైట్లు ఆర్పివేయడం వంటి పనులు కూడా జరిగాయి. గొప్పునూరులో పోలింగు ఆపుచేయడానికి తీవ్రమైన కృషిచేశారు. ఒకరైతును రెక్కవిరిచి పోలింగు నుంచి లాక్కెళ్ళారు. ఆ సందర్భములో పోలీసు వారు ఎలాంటిచర్య కూడ తీసుకోలేను. అంతేగాక, అనేక గ్రామాలలో అనేకమైన హింసాయుతమైన చర్యలు వీరుచేశారు. ఓటర్లను బెదిరించారు. 'కాంగ్రెసును బలపరిస్తే మీ కొంపలు తగులబెడుతాం, మీ ప్రాణాలు తీస్తాం' అన్నారు. ఈ విషయాలు రిటర్నింగ్ ఆఫీసర్ గారికి, యస్. పి. పోలీసు వారికి, కలెక్టరు గారికి తెలియజేసి మమ్ములను కాపాడవలసినది అని కోరినప్పటికి, అది మా దురదృష్టమే ననుకుంటాను. పోలీసు వారు ఎటువంటి చర్య తీసుకోలేదు. అన్నిచోట్లకూడ పోలీసువారు యిదేవిధముగా, నిష్పక్షపాతంగా వుంటున్నారను కుంటాను. ప్రతిపక్ష సభ్యులు పోలీసువారు కాంగ్రెసువారు చెప్పినట్లు చేస్తున్నారు. యితరుల యెడల అన్యాయంగా ప్రవర్తిస్తున్నారు అని చెబితే నేను యీ విషయాలను చెప్పవలసివచ్చింది. ఎన్నికలు అయిపోయినవి. ఇకనైన పరిస్థితులు ప్రశాంతముగా వుంటాయని ఆశించాము. కాని పరిస్థితులు అదేవిధంగా వున్నాయని చెప్పడానికి విచారిస్తున్నాను. ఓట్లు యివ్వలేదనే కారణంతో కొన్ని పనులు చేస్తున్నారు. పెదకొత్తపల్లి ఏరియాలో జరిగిన సంఘటనలు అందుకు ఉదాహరణగా చెబుతాను. ఎన్నికలు ముగిసిన నాలుగయిదు రోజుల తరువాత కొన్ని దొంగతనాలు జరిగాయి. అప్పుడు పోలీసువారు కొంత మందిని పట్టుకున్నారు. కమ్యూనిస్టులు పోలీసువారికి వారిని విడిపించవలసినదిగా చీటీలు వ్రాసి, కోరినారు. ఆ విధంగా వారు ఎందుకు వ్రాయవలసివచ్చిందని అడుగుతున్నాను. తూముగుంట గ్రామంలో ఒక రైతు చేలోకి అర్థరాత్రి పశువులను విడిచి మొత్తం పంటనంతా మేపించడం జరిగింది. ఎన్నికల అనంతరం కూడ యీ విధంగా జరుగుతున్నాయి. కాపాడమని కోరుతున్నప్పటికి, పోలీసు వారు కమ్యూనిస్టులకు భయపడికాబోలు ఎలాంటి చర్య తీసుకోనడం లేదు. తగు

చర్యలు తీసుకొనవలసిందిగా ప్రభుత్వము పోలీసు వారికి ఆదేశాలనివ్వవలసిందిగా కోరుతున్నాను. ఎన్నికల ప్రచారంలో వాల్ పోస్టర్లను చించి, కార్యకర్తలను కొట్టడం కూడ జరిగింది. పానగల్లులో ఎలక్షను ఏజెంటు అయిన శ్రీనివాసరావు గారే యీ దురంతాలను చేయించారని కూడ నేను చెబుతున్నాను. ఈ విధంగా అనేక గ్రామాలలో హింసాకాండ జరిగింది. ముందు ఇంకా గ్రామ పంచాయతీ. మునిసిపల్ కమిటీమొదలగు వాటి ఎన్నికలు కూడ జరగవలసి వుంది. ప్రభుత్వం శాంతిభద్రతలను కాపాడుకొనుటకు తీవ్రమైన చర్యలు తీసుకొనవలసిన అవసర మున్నదని మనవి చేస్తున్నాను. అంతేగాక, చెక్కెం గ్రామములో కమ్యూనిస్టులు అర్థరాత్రి లాఠీలు తీసుకువెళ్ళి, కాంగ్రెసు కార్యకర్తలను, గ్రంథాలయములోనున్న వారిని, చిదగగొట్ట ప్రయత్నించినారు. వారు గ్రామప్రజల సహాయముతో ప్రాణాలతో బయటపడగలిగారు. ఇటువంటి ప్రాంతాలలోని యీ విధముగా జరిగితే, నల్లగొండ, వరంగల్లు వంటి కమ్యూనిస్టులకు కేంద్రాలగు ప్రాంతాలలో వారేవిధంగా ప్రవర్తించి వుంటారో తమరే ఆలోచించవచ్చు. ప్రభుత్వము మీద నీలాపనిందలు వేయడానికే వారీవిధముగా చెబుతున్నారని నేను అనుకుంటున్నాను. ఈ అరాచక పరిస్థితులను ప్రభుత్వము అమలులోనికి తీసుకువచ్చి, పరిపాలనను సమర్థవంతముగా నడిపించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ, యీ అవకాశమిచ్చినందుకు తమకు నా ధన్యవాదములు తెలుపుతూ యింతటితో విరమిస్తున్నాను.

شری سلطان صلاح الدین اویسی (پتھر گٹی) :—جناب اسپیکر صاحب گورنر صاحب کے خطبه میں سب سے پہلے جو چیز ھے وہ الکشن کے متعلق ھے۔ بعض پیشرو معزز ارکان نے فرمایاکه الکشن پرامن گزرا لیکن حقائق یه ھیں که تمام ممبران نے اس بات کا اعتراف کیا ھے اور خود برسراقتدار پارٹی کے منتخب ارکان نے بھی اس بات کا اعتراف کیا ھے که الکشن کے دوران میں جو دھاندلی ھوئی - جس قسم سے ووٹروں کو روکا گیا۔ خاص طور پر پردہ نشین خواتین کےساتھ جو کھیل کھیلا گیا اور اون کے ساتھ جوحرکتیں کی گئیں وہ انتہائی اخلاق سوز تھیں - تمام اخبارات نے اس کے متعلق پروٹسٹ کیا اور تمام سیاسی اور غیر سیاسی جماعتوں نے اس کے خلاف احتجاج بلند کیا - یہی نہیں بلکه ایسی بھی حرکتیں کی گئیں که جوکو یہاں میں بیان کرنا مناسب نہیں سمجھونگا - پولس کا رویه خاص طور پر ایسا تھا گویا معلوم ھوتا تھا که ایک منظم سازش کی گئی تھی۔ پولس کو ان باتوں کی اطلاع دی گئی لیکن پولس کی جانب سے غفلت برتی گئی - حتی که جب کنٹرول روم کو ٹیلیفون کیا جاتا تھا وھاں کوئی پوچھنے والا نہیں تھا - یہی نہیں بلکه پولنگ ایجنٹ کو الکشن کے دوران میں نکال دیا گیا اور اونکو باھر کردیا گیا - من مانی چلائی گئی۔ پردہ نشین خواتین کے برقعے اتارے گئے اور ان کے ساتھ جوحرکتیں کی گئیں اونکو تمام ممبروں نے متفقه طور پر تسلیم کیا ھے -

دوسری چیز جو ھمارے سامنے آتی ھے وہ شہر کی بڑھتی ھوئی بیروزگاری ھے۔ اگر اس کے متعلق آپ غور کریں تو محسوس ھوگا که آج (۱۲) برس کے بعد بھی

یہاں بیروز گاری نہ صرف موجود ہے بلکہ شدت اختیار کرگئی ہے۔ اس شہر میں آج تین لاکھ افراد بیروزگار ہیں بیروز گاروں کی بڑھتی ہوئی تعداد کا اندازہ اس سے ہوسکےگا کہ آج شہر میں (۲۰) ہزار افراد رکشا چلا رہے ہیں ۔ اور پھر ان پر نئے نئے ٹیکسس بھی عائد کئے جا رہے ہیں اس سے آپ کو اندازہ ہوسکےگا کہ شہر کا کیا عالم ہوگیا۔ بیروز گاری بڑھتے بڑھتے بھیانک شکل اختیار کرتی جا رہی ہے ۔

ایک اور چیز جو مین آپ کے سامنے رکھونگا وہ یہ ہے کہ بیروز گاری دور کرنے کے تعلق سے جو اسکیمیں بنائی جاتی ہیں ان پر عمل نہیں کیا جاتا ۔ ایک وقت یہ اعلان کیا گیا کہ (۱۰) لاکھ کے منصوبے سے بیروز گاری دور کیجائیگی ۔ لیکن کچھ بھی نہیں کیا گیا ۔ پھر اوسکے بعد اعلان کیا گیا کہ ایک کروڑ کے صرفے سے منصوبہ بندی کی جائیگی اس کا بھی نتیجہ ہمارے سامنے ہے ۔ آج تک کوئی اسکیم شہر میں بیروزگاری دور کرنے کے لئے نہیں بنائی گئی۔

